సూర్య
నేటి దినపత్రిక
17వ వసంతంలోకి
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
బుధవారం | 02 అక్టోబర్ 2024 | పేజీలు 16

## ప్రభుత్వ ఆసుపత్రిలో 24గంటలు వైద్య సేవలు అందుబాటులోకి తెస్తాం : ఎమ్మెల్యే శ్రావణిశ్రీ

- వైద్య సేవల పట్ల నిర్లక్ష్యం వీడండి..రాత్రిపూట వైద్య సేవలు అందించండి : ఎమ్మెల్యే



**శింగనమల,మేజర్ న్యూస్ :** శింగనమల మండల కేంద్రంలోని ఆరోగ్య కేంద్రంను నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆస్పత్రిలోని రోగులతో ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

**రోగుల సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి..**

ముఖ్యంగా రాత్రిపూట చిన్న ఆరోగ్య సమస్య తలెత్తిన రాత్రి డ్యూటీ డాక్టర్ లేకపోవడంతో అనంతపురం కు వెళ్లాలని తెలిపారు. వెంటనే ఎమ్మెల్యే శ్రావణిశ్రీ స్పందిస్తూ, రాత్రిపూట డాక్టర్ ఉండేటట్లు చర్యలు తీసుకోవాలని అధికారులు ను ఆదేశించారు. ఆస్పత్రిలోని ఎక్స్-రే యంత్రాలు మరమ్మతులు చేపట్టి త్వరగా రోగులకు అందుబాటులో తేవాలని జిల్లా అధికారులకు సూచించారు.

మిగతా 2లో

## వైసిపి ప్రభుత్వంలో అభివృద్ధి శూన్యం

- తరలిపోయిన కంపెనీలు చంద్రబాబుపై నమ్మకంతోనే తిరిగి రాష్ట్రానికి వస్తున్నాయి
- వంద రోజుల్లోనే పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టాం
- పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో మంత్రి సవితమ్మ..

**రొద్దం, మేజర్ న్యూస్ :** శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం రొద్దం మండలం తురుకులాపట్నం గ్రామంలో మంత్రి సవితమ్మ పెన్షన్ పంపిణీ చేయడం జరిగింది. అనంతరం తురుకులాపట్నం గ్రామం నుండి పెద్దిపల్లి గ్రామం వరకు సీసీ రోడ్ నిర్మాణానికై రూ. 50లక్షల నిధులతో భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి సవితమ్మ మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో దోచుకోవడం దాచుకోవడం తప్ప అభివృద్ధి చేసింది శూన్యంమని, గత ఐదు సంవత్సరాలు పరిస్థితులు చూసిన ఆంధ్ర రాష్ట్ర ప్రజలు జగన్ పాలన పట్ల విసుగు చెంది ఆంధ్ర రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడవాలి అంటే సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న అభివృద్ధి ప్రదాత నారా చంద్రబాబు నాయుడుకి కూటమి పార్టీలకు పూర్తి అధికారం అందించారని తెలిపారు. ఎన్డీఏ ప్రభుత్వం

మిగతా 2లో






- జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్
- యల్లనూరు మండలం బొప్పేపల్లిలో పొలం పిలుస్తోంది కార్యక్రమం

## వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చాలి

**గార్లదిన్నె మజర్ న్యూస్ :** వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చాలని, రైతులకు మేలు చేసేందుకోసం వ్యవసాయ అనుబంధ రంగాల అధికారులు సమష్టిగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ పేర్కొన్నారు. మంగళవారం యల్లనూరు మండలం బొప్పేపల్లి గ్రామంలోని రైతు భరోసా కేంద్రం వద్ద వ్యవసాయ అనుబంధ రంగాల ఆధ్వర్యంలో నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... రైతులకు వ్యవసాయంలో మంచి దిగుబడులు సాధించేందుకోసం పొలం పిలుస్తోంది కార్యక్రమం ద్వారా విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు కల్పించాలన్నారు. వ్యవసాయ, ఉద్యాన పంటలు, సేంద్రియ వ్యవసాయం గురించి రైతులకు తెలియజేయాలన్నారు. క్షేత్రస్థాయిలో రైతులతో ఇంటరాక్ట్ కావడం ద్వారా వారి సమస్యలు తెలుస్తాయని, క్షేత్రస్థాయిలో జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, జిల్లా వ్యవసాయ అధికారి, ఆర్డీఓలు, తహసిల్దార్లు అందరూ పాల్గొనాలని ఆదేశాలు ఇవ్వడం జరిగిందని, నాణ్యమైన కార్యక్రమాలు నిర్వహించి రైతులతో ఇంటరాక్ట్ కావడం చేయాలన్నారు. ఉపాధి హామీ పథకం కింద రైతులకు మేలు చేసేందుకు వినూత్నంగా ఆలోచించి బౌండరీ ప్లాంటేషన్ చేపడుతున్నామని, టేకు మొక్కలను రైతులకు ఉచితంగా ఇస్తున్నామని, పొలం చుట్టూ మొక్కలను నాటడం ద్వారా ప్రజల కు ఆదాయంతో పాటు భూగర్భ జలం కూడా పంపుదల ఉంటుందని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఉపాధి హామీ పథకం కింద సగం మంది కూలీలు పనులకు వెళ్లడం లేదని, కూలీలు పనులకు వెళ్లేలా పెద్ద ఎత్తున అవగాహన కల్పించాల న్నారు. ఈనెల 3వ తేదీన గురువారం

మిగతా 2లో

## మళ్లీ మొదలైన చోరీలు..!!

- ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో సెల్‌ఫోన్ చోరీ
- నియంత్రించడంలో సెక్యూరిటీ విఫలం

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో మంగళవారం తెల్లవారుజామున మళ్లీ సెల్ ఫోన్ చోరీకి గురైంది. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో చోరీలు జరగడం నిత్య కార్యంగా జరుగుతున్న నేపథ్యంలో పెనుగొండ మండలం హర్యాన చెరువు గ్రామానికి చెందిన గంగ అనే మహిళకు సంబంధించిన వివో వై12ఎస్ అనే నూతన సెల్ ఫోన్ ను గుర్తు తెలియని దుండగులు ఎత్తుకెళ్లినట్లు బాధితురాలు ఆవేదన వ్యక్తం చేసింది. పీడియాట్రిక్ వార్డులో చిన్నారి ఉండడంతో అక్కడే నిద్రిస్తుండగా గుర్తు తెలియని దుండగులు సెల్ ఫోన్ ఎత్తుకెళ్లినట్లు బాధితురాలు తెలిపింది. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో చోరీలు రోజువారి భాగంగా మారాయని నియంత్రించే వారే లేకపోవడంతో ఇలాంటి దౌర్భాగ్య పరిస్థితి నెలకొందని ఆమె తీవ్ర ఆవేదన వ్యక్తం చేసింది.




## గతంలో ప్రజాస్వామ్యం ఏమైంది..?

- అప్పట్లో మహిళలపై దాడులు, అక్రమ కేసులు - మరోసారి పెద్దారెడ్డిని ప్రశ్నించిన టీడీపీ మహిళా కౌన్సిలర్

**తాడిపత్రి మేజర్ న్యూస్ :** మహిళలపై చేసిన దాడులు, అక్రమ కేసులు బనయించినప్పుడు గతంలో ప్రజాస్వామ్యం ఏమైంది అంటూ మహిళా టిడిపి కౌన్సిలర్లు వైకాపా మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డిని ప్రశ్నించారు. తాడిపత్రి పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో విలేకరులకు సమావేశంలో టిడిపి మహిళా కౌన్సిలర్లు మాట్లాడుతూ..... గత 5 సంవత్సరాల వైసిపి పాలనలో మీరు ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు మహిళలని చూడకుండా మా పై జరిపిన దాడులు, పెట్టిన అక్రమ కేసులు, చేసినరాచకాలు అప్పుడు గుర్తుకు రాలేదా ప్రజాస్వామ్యం, మానవ హక్కుల గురించి అంటూ ప్రశ్నించారు. నీ అనుచరులతో కలిసి మా నాయకుడు జేసీ ప్రభాకర్ రెడ్డి ఇంటిలో లేనప్పుడు మారణా అయుధాలతో వచ్చి వంట మనిషిపై దాడి చేసింది నువ్వు కాదా అన్నారు. ఎస్.టి.పి. 1వద్ద జరిగే పనులను పరిశీలించడానికి వెళ్తే మీ కుమారుడు మీ అనుచరులు మాపై దాడి చేసింది మీరు కాదా.అలాగే మహిళలని



చూడకుండా 307 సెక్షన్ కింద కేసులు నమోదు చేయించింది ఎవరు మీరు కాదా. అప్పుడు గుర్తుకు రాలేదా ప్రజాస్వామ్యం, మానవ హక్కులు అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో నామినేషన్ వేయడానికి వెళ్తే మహిళలని చూడకుండా దౌర్జన్యంగా నామినేషన్ పత్రాలు చింపింది ఎవరు అన్నారు. అక్రమ సంపాదన అక్రమంగా ఇసుక రవాణా, మట్కా, క్రికెట్ బెట్టింగ్ వంటివి నడిపించి అక్రమంగా సంపాదించి నువ్వు కాదా అని ప్రశ్నించారు.అలాగే ఆసుపత్రి పాలెం లో ఇద్దరు మహిళలపై పెట్రోల్ పోసి నిప్పు పెట్టి సజీవ దహనం చేస్తే అప్పుడు గుర్తుకు రాలేదా ప్రజాస్వామ్యం అన్నారు. మహిళలని చూడకుండా అతి దారుణంగా డీఎస్పీ చైతన్యతో కలిసి స్టేషన్ కు పిలిపించి, జైల్లో పెట్టించింది నువ్వు కాదా అప్పుడు ఏమైంది మీ ప్రజాస్వామ్యం అన్నారు. రాష్ట్రంలో జరిగిన మునిసిపల్ ఎన్నికల్లో 175 స్థానాల్లో కేవలం ఒక తాడిపత్రి మున్సిపాలిటీ స్థానాన్ని తెలుగుదేశం పార్టీ కైవసం చేసుకుంది

మిగతా 2లో

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : గోరంట్ల మండలం జి.గోగంగంపల్లిలో ఆదివారం తెల్లవారు జామున పిడుగు పాటు గురై మృతి చెందిన దశరథ్ నాయక్, దేవి బాయిల కుటుంబాన్ని హిందూ పురం పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ హేమలత పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. నిరుపేద గిరిజన కుటుంబానికి చెందిన దశరథ్ నాయక్ కుటుంబం వ్యవ సాయం, పాల విక్రమ్ ద్వారా జీవనం సాగించే వారిని వారికి ఒక కుమారుడు ఒక కుమార్తె ఉన్నారని, అనుకోని ఉపద్రవంలా వచ్చిన పిడుగుపాటుకు ఇంటి పెద్దలిద్దరూ మృతి చెందడం జరిగిందన్నారు. వారి కుమారుడు తీవ్ర గాయాలు పాలు కాగా, రెండు పాడియావులు మృతి చెందాయని, బాధిత కుటుంబానికి తన వంతుగా 5000 రూపాయలు, పరి టాల రవి మెమోరియల్ ట్రస్ట్ తరపున కుళ్లాయప్ప నాయక్ 5000 రూపాయలు ఆర్థిక సాయం అందించడం జరిగిందని హేమలత తెలిపారు. ఆదిత కుటుంబానికి ప్రభుత్వ సహాయం అందించ డానికి కృషి చేస్తామ న్నారు. ఈ కార్యక్రమం లో రామాంజనేయులు నాయక్, కుళ్లాయప్ప నాయక్, పాల్గొన్నారు.

## గుమ్మేపల్లిలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ



శింగనమల,మేజర్ న్యూస్ :శింగనమల మండలంలోని గుమ్మేపల్లి గ్రామంలో ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ఆదేశాల మేరకు గుమ్మేపల్లి సర్పంచ్ దేగల లలితమ్మ టిడిపి జిల్లా అధికార ప్రతినిధి దేగల కృష్ణమూర్తి ఆధ్వర్యంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.పింఛన్ల లబ్ధిదారుల ఇంటికి వెళ్లి వృద్ధులకు,వితంతులకు 4 వేల రూపాయలు, వికలాంగులకు 6 వేల పెన్షన్ సొమ్మును లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా దేగల లలితమ్మ, కృష్ణమూర్తి మాట్లాడుతూ సీఎం నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ మేరకు ప్రతినెల 1 తేదిన ఉదయమే వృద్ధులు, వికలాంగులు ఇంటి దగ్గరికి వెళ్లి 100 శాతం పింఛన్లు పంపిణీ పూర్తి చేయడం గొప్ప విషయమని తెలియజేశారు. పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది నాగరాజు,టిడిపి నాయకులు దేగల శ్రీనివాసులు, శివయ్య, ఓబుళపతి, వడ్డే రామాంజనేయులు, మల్లికార్జున ,లక్ష్మయ్య,ఎర్రిస్వామి, రామమూర్తి, వెంకటేష్,ఓబిలేసు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం




కూడేరు, మేజర్ న్యూస్ : వ్యవసాయ అనుబంధ శాఖల ద్వారా విస్తరణ సేవలను ప్రతి రైతు గడపకు చేరే విధంగా రైతు సాగు ఖర్చును గణనీయంగా తగ్గించి, మేలైన యాజమాన్య పద్ధతులు పాటిస్తూ, మరియు ప్రకృతి వ్యవసాయాన్ని పాటిస్తూ, ఫలసాయాన్నీ పెంచడమే కాకుండా పండించిన పంటలను లాభసాటిగా అమ్ముకునే విధమైన ప్రధాన ఉద్దేశంతో రూపొందించబడిన పొలం పిలుస్తోంది కార్యక్రమం సోమవారం కూడేరు మండలం లోని గొట్కూర్ మరియు బ్రాహ్మనహళ్లి గ్రామాలలో మండల వ్యవసాయ అధికారి విజయకుమార్ ఆద్వర్యంలో ప్రారంభించడం జరిగినది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మరియు అనుబంధ శాఖల అధికారులు తమ శాఖల ద్వారా అమలవుతున్న వివిధ పథకాలను గ్రామ రైతులకు తెలియచేశారు. వ్యవసాయ శాఖద్వార మట్టి పరీక్షల ఫలితాల కార్డులు, ప్రత్యామ్నాయ విత్తనాలను రైతులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి విజయకుమార్, పట్టు శాఖ టీఏ శ్రీనివాసులు, వి హెచ్ ఏ పుల్లప్ప, వివిహెచ్ ఏ దామోదర్, అభ్యుదయ రైతులు జయరాం నాయుడు, మహమ్మద్, కాశీవిశ్వనాథ రెడ్డి, ప్రతాప్ నాయుడు, ఆంజనేయులు ఇతర గ్రామ రైతులు పాల్గొన్నారు.

## రక్తదాతలు.. ప్రాణదాతలు : సీఐ యుగంధర్

పామిడి, మేజర్ న్యూస్ : రక్తదాతలు ప్రాణదాతలని పామిడి సీఐ యుగంధర్ పేర్కొన్నారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం జనవిజ్ఞాన వేదిక, ఎన్ఎస్ఎస్ యూనిట్ సంయుక్తంగా జాతీయ స్వచ్ఛంద రక్తదాన దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యార్థి దశ నుంచే సేవా గుణం అలవరచుకోవాలన్నారు. ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికీ అడగకనే రక్తదానం చేసి వారి ప్రాణాలను కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఇది సేవగా కాకుండా బాధ్యతగా భావించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ కృష్ణకుమార్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ వెంకటనారాయణరెడ్డి, జేవీవీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ హరిప్రసాద్యదవ్, మండల అధ్యక్షుడు ఓబిరెడ్డి, అభయ బ్లడ్ డోనర్స్ అధ్యక్షుడు షామీర్ తదితరులు పాల్గొన్నారు.




### ప్రభుత్వ ఆసుపత్రిలో 24గంటలు వైద్య సేవలు
## అందుబాటులోకి తెస్తాం : ఎమ్మెల్యే శ్రావణిశ్రీ

మొదటి పేజీ తరువాయి

గత 5 ఏళ్ల లో ఎమ్మెల్యే ఆస్పత్రిని సందర్శించిన దాఖలాలు లేవని, నిర్లక్ష్యం చేశారని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే నీటి ఆర్.ఓ., జెనరేటర్ లను ఎమ్మెల్యే శ్రావణిశ్రీ స్వంత నిధులతో మరమ్మతులు చేపించి, అందుబాటులోకి తెచ్చారు. ఔట్ సోర్స్ ఉద్యోగుల జీతాలు గురించి సంబంధించిన అధికారులు తో మాట్లాడ తానన్నారు. గత వైసీపీ ప్రభుత్వం 5 ఏళ్ళు ఆస్పత్రిని పట్టించుకోలేదని ఎమ్మెల్యే శ్రావణి శ్రీ పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో వైద్య సిబ్బంది, మండల అధికారులు,టిడిపి నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## వైసిపి ప్రభుత్వంలో అభివృద్ధి శూన్యం

మొదటి పేజీ తరువాయి

మాటలకే పరిమితం కాకుండా ఇచ్చిన ప్రతీ హామీ నెరవేర్చేదిశగా అడుగులు వేస్తూ ప్రజా సంక్షేమాన్ని పరుగులు పెట్టిస్తున్నామ న్నారు. అందులో భాగంగా మెగా డీఎస్సీతో 16,437 ఉపాధ్యాయ పోస్టుల భర్తీని చేపట్టి నిరుద్యోగ యువతకు అండగా నిలబడుతూ, పేదల కోసం రాష్ట్ర వ్యాప్తంగా కేవలం 5 రూపాయలతోనే ఆకలి తీర్చే 100 పైగా అన్న క్యాంటీన్లను ఏర్పాటు చేశారు. వైసిపి ప్రభుత్వం ప్రజలకు నిద్ర లేకుండా చేసిన "ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను" రద్దు చేసి ప్రజల ఆస్తులకు భద్రత కల్పించమన్నారు. వృద్ధులకు అవ్వ తాతలకు పింఛన్లు ఒకేసారి రూ.1000లు పెంచి రూ.4 వేలు ఇవ్వడం, అంతే కాకుండా ప్రతి నెలా ఒకటో తారీఖునే ఉద్యోగులకు జీతాలు ఇస్తున్నారు. గడిచిన వంద రోజులలో వరద బాధితులకు తక్షణమే ఆదుకునే ఏకైక ప్రభుత్వం ఎన్డీఏ ప్రభుత్వం అని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా స్థానిక సంస్థలకు 1,452 కోట్లు ఇచ్చి పంచాయతీ ల గ్రామాభివృద్ధి కి పరిశు భ్రతకు చేయూత నిచ్చామన్నారు. రొద్దం మండలంలో 73 పనులకు గాను 5 కోట్ల నిధులు తీసుకువచ్చాము. అదే విదంగా తురుకులాప ట్నం గ్రామానికి 20లక్షలు పెద్దిపల్లి 50లక్షలు, కందుకూర్లపల్లి 1 కోటి 20లక్షలు, కంబాలపల్లి పంచాయతీ 75లక్షల రూపాయలు కొగిర మరియు పెడకోడిపల్లి చెరువుల మర మత్తులకు 60లక్షల రూపాయలు ఇచ్చామని గతంలో తెలుగుదేశం ప్రభుత్వంలో మంజూరు అయ్యి నిలిచిపోయిన రొద్దం ఎంజేపి స్కూల్ నిర్మాణానికి రూ.25కోట్ల నిధులు తీసుకొచ్చామని మంత్రి సవితమ్మ తెలియచేశారు. పెనుకొండలో త్వరలోనే గార్మెంట్ పరిశ్రమ నెలకొల్పుతామని పెనుకొండలోని ప్రతి చెరువుకు సాగునీరు అందిస్తామని మంత్రి సవితమ్మ తెలియచేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చాలి

మొదటి పేజీ తరువాయి

ఆల్ ఇండియా రేడియో ద్వారా ఉదయం 7:45 గంటల నుంచి 8:15 గంటల వరకు ఫోన్ ఇన్ కార్యక్రమంలో అధికారులు పాల్గొనడం జరుగుతుందని, వచ్చే గురువారం రోజు ఉద్యాన పంటల గురించి, పథకాల గురించి అవగాహన కల్పించడం జరుగుతుందని, రైతులు ఫోన్ ద్వారా తమ సమస్యలు తెలియజేసి పరిష్కారం తెలుసుకోవాలన్నారు. వ్యవసాయంలో ఎలాంటి సాయం కావాలి అనే అంశాలపై రైతులు ముందుగానే అవగాహన కలిగి ఉండాలన్నారు. "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమంలో సమస్యలు తెలియజేసేందుకోసం మండలాల నుంచి జిల్లా కేంద్రానికి ప్రజలు వస్తున్నారని, మండల స్థాయిలో సమస్యలు పరిష్కారం కావాల్సినవి అక్కడే పరిష్కరించాలన్నారు. 100 ముఖ్యమైన సేవలకు సంబంధించిన వివరాలను తహసిల్దార్, ఎంపీడీవో కార్యాలయాలలో ప్రదర్శించాలని, మండల స్థాయిలో సమస్యలను పరిష్కరించకపోతే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా పలువురు రైతులు తమ సమస్యలను తెలియజేయగా, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం రైతులకు సాయిల్ హెల్త్ కార్డులను జిల్లా కలెక్టర్ పంపిణీ చేశారు.తదనంతరం రైతు మల్లికార్జున నాయుడు పొలంలో దానిమ్మ పంటకు డ్రోన్ ద్వారా మందులను చల్లడాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ, మండల ప్రత్యేక అధికారి మరియు ఏపిఎమ్ఐపి పిడి రఘునాథ రెడ్డి, ఏడిఏ చంగల్ రాయుడు, కెవికె ప్రోగ్రాం కోఆర్డినేటర్ డి.మల్లేశ్వరి, ఏవో రామకృష్ణ, ఏపీడి వెంకటరత్నం, ఎంపీడీవో వీర్రాజు, డిప్యూటీ తహసిల్దార్ భాష, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గతంలో ప్రజాస్వామ్యం ఏమైంది..?

మొదటి పేజీ తరువాయి

అన్నారు.దీనికి కారణం తాడిపత్రిలో ప్రభాకర్ రెడ్డి చలువతో ప్రజాస్వామ్యం బ్రతుకుందని ఉద్దేశంతోనే గెలిపించడం జరిగిందన్నారు. ఇన్ని అరాచకాలకు పాల్పడిన నిన్ను తాడిపత్రి కి ఎలా రానిస్తాం పెద్ద రెడ్డి అన్నారు. తాడిపత్రికి నిన్ను రానీయకుంటే నిరసన చేస్తావా... నిన్ను రానీయకుండా మేము మహిళలను అంతా కలిసి ఎస్పీ ఆఫీసు వద్ద నిరసన చేయడానికి సిద్ధం పెద్దారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మునిసిపల్ డీఈకు వినతి

కదిరిటౌన్, మేజర్ న్యూస్: గత నెలలో భారీ వర్షాల కారణంగా విజయవాడలో వరదలు వచ్చి కొన్ని ప్రాంతాలు అతలాకుతలం అయి న విషయం తెలిసిందే. ముంపుకు గురైన ప్రాంతాలలో పారిశుద్ధ్య పనుల కోసం కదిరి నుంచి వెళ్లిన మున్సిపల్ కార్మికులకు డిఎంఎ, సర్క్యులర్ ప్రకారం రెండు జతల బట్టలు, కూలీ డబ్బులు ఇవ్వాలని కోరుతూ మంగళవారం మునిసిపల్ డీఈకి ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సిఐటియు)ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సి పల్ వర్కర్స్ యూనియన్ నాయకులు బాలకృష్ణ, తిరుపాలు, జనార్ధన్, చిన్నకృష్ణ, రాజు, రామాజులు సిఐటియు నాయకులు జగన్మోహన్, రామ్మోహన్, ముస్తాక్, రఫీ తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థి దశ నుంచే సేవా భావం అలవరుచుకోవాలి

**-రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్కౌట్ విద్యార్థుల శ్రమదానం**



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** విద్యార్థి దశ నుంచే పిల్లలు సేవా భావం కలిగి ఉండడం నేర్చుకోవాలని వైద్యాధికారి డాక్టర్ పావని తెలిపారు. మంగళవారం రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్కౌట్ విద్యార్థులు శ్రమదానంలో భాగంగా పరిశుభ్రత చర్యలు నిర్వహించారు. రాకెట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ చంద్రశేఖర్, ఆంగ్ల ఉపాధ్యాయులు చలపతి ఆధ్వర్యంలో స్కౌట్ విభాగం విద్యార్థులు కలుపు మొక్కలు, గడ్డి తొలగించి శ్రమదానం చేశారు. విద్యార్థులు శ్రమదానం చేసి ఆరోగ్య కేంద్రాన్ని పరిశుభ్రంగా ఉంచడం సంతోషకరమైన విషయమని డాక్టర్ పావని వారిని అభినందించారు. స్కౌట్ విద్యార్థులు మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వర్తించి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని వైద్య ఆరోగ్య సిబ్బంది ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ నాగ రంగయ్య, ఆరోగ్య విద్యా బోధకులు ఎస్. ఎండి షఫీ, సూపర్వైజర్ శేఖర్, వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## చెకుముకి జిల్లా పోటీలకు ఎన్నికైన కనేకల్ విద్యార్థులు



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కనేకల్ మండల కేంద్రంలోని జడ్పిహెచ్ఎస్ బాయ్స్ స్కూల్ నందు జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మండల స్థాయి చెకుముకి పరీక్షను మంగళవారం నిర్వహించారు. కనేకల్ మండలానికి చెందిన విద్యార్థులు జిల్లా స్థాయి చెకుముకి పోటీలకు ఎంపికైన్నారు. ఇందులో గవర్నమెంట్ మేనేజ్మెంట్ తరపున జడ్పీహెచ్ఎస్ గర్ల్స్ పాఠశాలకు సంబంధించిన కే అర్చన, ఎస్ బుష్రా, ఎస్ సుష్మ విద్యార్థినులు మరియు ప్రైవేట్ మేనేజ్మెంట్ తరపున అయోధ్య ఇంగ్లీష్ మీడియం పాఠశాలకు సంబంధించిన బి రోహిత్, ఎం గణేష్, కే ఉదయ్, సింహ విద్యార్థులు మండల విజేతలుగా నిలిచి డిస్టిక్ లెవెల్ కు సెలెక్ట్ అయ్యారు. ఈ కార్యక్రమంలో జడ్పిహెచ్ఎస్ బాయ్స్ హెచ్ ఎం ఫజ్లు నిషా, జడ్.పి.హెచ్.ఎస్ గర్ల్స్ హెచ్ఎం ఎం మల్లికార్జునరావు, ఇంగ్లీష్ అసిస్టెంట్ దావూద్, ఏపీ ఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్ సైన్స్ టీచర్ లక్ష్మీనారాయణ, సి ఆర్ ఎం టి మరియు జీవీ వి మండల కన్వీనర్ డి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## జెడ్పీ ఉన్నత పాఠశాలలో గాంధీ విగ్రహానికి రంగులు




**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** బెలుగుప్ప స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో పూర్వ విద్యార్థులు (1988-89) ఏర్పాటు చేసినటువంటి గాంధీ విగ్రహానికి మంగళవారం కొత్తగా రంగులు వేసి నూతనంగా ఆవిష్కరించడం జరిగినది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం వెంకట ప్రసాద్ ప్రత్యేక చొరవ తీసుకొని ఉన్నత పాఠశాల ఆర్ట్ టీచర్ రాముడు మరియు అల్లా ప్రకాష్ వారి సేవలను ఉపయోగించుకొని గాంధీ విగ్రహానికి కొత్తగా పెయింటింగ్స్ వేసి గాంధీ జయంతి జరుపుకొనుటకు ప్రత్యేకంగా ఏర్పాటు చేయడం జరిగినది.

## రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు తెనగల్లు విద్యార్థుల ఎంపిక



**కుందుర్పి, మేజర్ న్యూస్ :** రాష్ట్ర స్థాయి బాల్ బాడ్మింటన్ పోటీలకు మండలంలోని తెనగల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు విలేకరులకు తెలిపారు. మండల పరిధిలోని తెనగల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎనిమిదో తరగతి విద్యార్థి శివాజీ అండర్-14కు, పదో తరగతి విద్యార్థి హరిప్రసాద్ అండర్ -17 కు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వరలక్ష్మి, వ్యాయామ ఉపాధ్యాయులు మహేష్ తెలిపారు. అనంతపురంలో జరిగిన జిల్లాస్థాయి అండర్ 14, అండర్ 17 బాలుర బాల్ బాడ్మింటన్ క్రీడాపోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు రాష్ట్రస్థాయికి ఎంపిక కావటం పట్ల పాఠశాల సిబ్బంది, విద్యార్థిని తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. గోదావరి జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో విద్యార్థులు పాల్గొంటున్నట్లు వారు తెలిపారు.

## ఎంపీని కలిసిన పెనుకొండ ఎస్డిపిఓ, ఎస్ఐ





**పెనుకొండ, మేజర్ న్యూస్ :** పెనుకొండ పట్టణం హిందూపురం పార్లమెంటు సభ్యుల కార్యాలయం నందు హిందూపురం పార్లమెంట్ సభ్యులు బి.కె పార్థసారథిని పెనుకొండ సబ్ డివిజన్ పోలీసు అధికారి (ఎస్డిపిఓ/డిఎస్పీ) వెంకటేశ్వర్లు, పెనుకొండ సబ్ ఇన్ స్పెక్టర్ వెంకటేశ్వర్లు మర్యాదపూర్వకంగా కలిశారు.

## సచివాలయ సంక్షేమ అధికారిణి మోసాల చిట్టా..

**-ట్రావెల్ వెహికల్ కొనేవారే వీరి టార్గెట్...**
**-మూడు నెలల్లో రూ.90 లక్షలు వసూలు...**
**-తిరిగి చెల్లించకుండా ఇబ్బందులకు గురి చేస్తున్న వైనం...**
**-అనంతపురంలోని పలు స్టేషన్లలో ఫిర్యాదు చేసిన బాధితులు...**

**అనంతపురం మేజర్ న్యూస్ :** అనంతపురం మండలం నారాయణపురం పంచాయతీ సచివాలయం 5 వెల్ఫేర్ అధికారిణి తన భర్తతో కలిసి చేస్తున్న అక్రమాలు ఒక్కొక్కటి వెలుగులోకి వస్తున్నాయి. బాగా చదువుకొని ఉద్యోగాలు రాక స్వయం ఉపాధి కోసం ట్రావెల్ రంగాన్ని ఎంచుకున్న వారే వీరి టార్గెట్. అలాంటి అమాయక నిరుద్యోగులు కనిపిస్తే చాలు వారిని మాయ మాటలు చెప్పి బుట్టలో వేసుకోవడంలో వీరు సిద్ధహస్తులు. ఈ విధంగా మూడు నెలల్లో దాదాపు రూ.90 లక్షల వరకు వసూలు చేసినట్లు పలువురు బాధితులు వాపోతున్నారు. వీరినిర్వాకంపై తమకు న్యాయం చేయాలని పలువురు బాధితులు అనంతపురం నగరంలోని వివిధ పోలీస్ స్టేషన్లో పరిధిలో ఫిర్యాదులు కూడా చేశారు. ఎఫ్ ఐ ఆర్ కూడా నమోదు అయినట్లు సమాచారం. అయితే ముందుండి నడిపించే ఆ వెల్ఫేర్ అధికారిణి భర్త ఇప్పుడు అజ్ఞాతంలోకి వెళ్లిపోయాడు. ఇంటి వద్దకు వెళ్లి తమ డబ్బులు ఏమయ్యాయి అని అడిగితే మహిళ కావడంతో ఆమె డయల్ 100 కు కాల్ చేసి ఎదురు ఫిర్యాదు చేస్తుండడంతో బాధితులు దిక్కుతోచని స్థితిలో పడ్డారు. ప్రభుత్వ ఉద్యోగిగా ఉన్న ఈమె ఇలా లక్షలాది రూపాయలను అక్రమ మార్గంలో వసూలు చేయడమే కాకుండా రేషన్ కార్డ్, పింఛన్ ఇప్పిస్తానని పలువురి వద్ద వేలాది రూపాయలు వసూలు చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటికే ఈమె పై పలువురు జిల్లా కలెక్టర్ స్పందనలో సైతం ఫిర్యాదు చేశారు. శాఖపరమైన విచారణ జరగాల్సి ఉండడంతో సంబంధిత డిడి అందుబాటులో లేకపోవటాన్ని ఈమె తన అనుకూలంగా అస్త్రంగా మార్చుకొని బాధితులను వివిధ రూపాలలో భయభ్రాంతులకు గురిచేస్తోంది. మీకు డబ్బులు ఇచ్చే పరిస్థితి లేదని, కావాలంటే ఎంతో ఇచ్చేస్తాం అక్కడితో వదిలేస్తే సరిపోతుంది. లేకపోతే మీకు దిక్కున్నచోట చెప్పుకోవాలని బాహాటంగానే చెబుతున్నట్లు బాధితులు వాపోతున్నారు. ఇదే విషయమై బంగి నాగ మాట్లాడుతూ 2024 మే మాసంలో తాను 10 లక్షల రూపాయలు ఇచ్చి మోసపోయానని వాపోయాడు. తన లాగా ఉన్న ఎంతోమంది బాధితులు వీరి అక్రమాల పట్ల విసిగిపోయి పోలీస్ స్టేషన్లో ఆశ్రయించారని తెలిపాడు. జిల్లా ఎస్పీ, జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని వీరి బారిన పడి మోసపోయిన ఎందరో నిరుద్యోగులకు న్యాయం చేయాలని బాధితుల తరపున విజ్ఞప్తి చేశాడు.



## ఆలయ అభివృద్ధి, భక్తుల సౌకర్యాల కల్పనకు కృషి చేయండి

**-పెన్నహోబిలం ఆలయ అధికారి సాకే రమేష్ బాబును సత్కరించిన తెదేపా శ్రేణులు**



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** పెన్నహోబిలం ఆలయ అభివృద్ధి తోపాటు, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన మౌలిక వసతుల కల్పనకు కృషి చేయాలని తెదేపా నాయకులు నరిశెట్టి చలపతి, గుర్రం నరేష్, ఈడిగ జగదీష్ ఆకాంక్షించారు. పెన్నహోబిలం ఆలయ అధికారిగా కొత్తగా బాధ్యతలు తీసుకున్న సాకే రమేష్ బాబును మంగళవారం షేక్షాన్నిపల్లి పంచాయితీ తెదేపా నాయకులు నరిశెట్టి చలపతి పార్టీ శ్రేణులతో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తెదేపా నాయకులు ఆలయ అధికారిని శాలువ వేసి పూలమాలలతో సత్కరించారు. గతంలో ఆలయ అభివృద్ధికి తమ వంతు కృషి చేశారని, ఆలయ అభివృద్ధిని మరింత మెరుగుపరచాలని కొత్తగా బాధ్యతలు స్వీకరించిన ఆలయ అధికారిని కోరారు. అంతేకాకుండా గతంలో ఆలయ అధికారిగా స్వామివారి బ్రహ్మరథం తయారీకి దాతలు, భక్తుల నుంచి దాదాపు రూ.78లక్షల విరాళాలు సేకరించడం అభినందనీయమని కొనియాడారు. అంతే స్ఫూర్తితో స్వామి నూతన రథం వీలైనంత త్వరలో పూర్తి చేసేందుకు తమ వంతు కృషి చేయాలని ఆశాభావం వ్యక్తం చేశారు. శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి నూతన బ్రహ్మ రథం పూర్తి చేయడమే తన లక్ష్యమని, రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ సలహాలు, సూచనలతో బ్రహ్మరథం ఏడాదిలో పూర్తిచేసేందుకు అవసరమైన ప్రణాళిక సిద్ధం చేసుకున్నట్లు ఆలయ అధికారి సాకే రమేష్ బాబు తెదేపా నాయకులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెదేపా శ్రేణులు మాజీ సర్పంచ్ వెంకటేశులు, కొమ్మే కేశన్న, ప్యాలిపి నరేష్, రామాంజనేయులు, గొర్ల ఎర్రి స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్ల పంపిణీ

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీలో భాగంగా బెలుగుప్ప మండలం వ్యాప్తంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ పంపిణీ కార్యక్రమంలో ఎంపీడీవో రామచంద్ర ఈఓఆర్డి మాధవరెడ్డి, టిడిపి నాయకులు మల్లికార్జున, పెద్ద తిప్పయ్య, గ్రామ సచివాలయ సిబ్బంది సామాజిక భద్రత పెన్షన్లను అందజేయడం జరిగింది. మండల వ్యాప్తంగా 5,758 పెన్షన్లకు గాను 5617 పంపిణీ చేయడం జరిగిందని 97.50% పంపిన అయిందని, మిగిలిన పెన్షన్లలో కొందరు చనిపోయిన వారు ఉన్నారని మిగిలిన వారు ఊర్లో లేరని వారు వచ్చిన తర్వాత రేపు ఇవ్వడం జరుగుతుందని ఎంపీడీవో రామచంద్ర తెలిపారు.



## 12వ వార్డు కథలవీధిలో పెన్షన్ పంపిణీ

**- పాల్గొన్న వెంకటశివుడు యాదవ్, గుమ్మనూరు నారాయణస్వామి**



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు నియోకవర్గ కేంద్రంలోని 12వ వార్డు కథలవీధి నందు ఎన్టీయార్ భరోసా సామజిక భద్రతా పెన్షన్లు పొందుతున్నవారికి అనంతపురము జిల్లా పార్టీ అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్ మరియు గుమ్మనూరు నారాయణస్వామి లు స్వయంగా ఇంటికిటికీ తిరుగుతూ సచివాలయ సిబ్బందితో కలిసి పెన్షన్ పంపిణి చేశారు. ఈ సందర్భంగా వెంకటశివుడు యాదవ్ మాట్లాడుతూ ముఖ్యంత్రి చంద్రబాబు నాయుడు వయసు మళ్ళిన వారు, ఒంటరి మహిళలు, వికలాంగులు, ఇతరులు ఏమాత్రం ఇబ్బందులు పడకూడదని, వారిని చేదోడు ఇచ్చేనందుకు ఒకేసారి పెన్షన్లను పెంచి అందిస్తున్నారని, ఇలాంటి మంచి ప్రభుత్వంపై పేటిఎం వైసీపీ బ్యాచ్ చేస్తున్నటువంటి పనికిమాలిన ఆరోపణలను ప్రజలు నమ్మేలా లేరని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సెల్ అధ్యక్షులు పత్తి హిమబిందు, గుంతకల్ పట్టణ అధ్యక్షుడు బండారు ఆనంద్, మాజీ సింగిల్ విండో ప్రెసిడెంట్ సంజీవరాయుడు, లీగల్ సెల్ కృష్ణారెడ్డి, కౌన్సిలర్ గుడ్ ఫిటింగ్ అంజి, 12వ వార్డు ఇంచార్జ్ ఆమ్లెట్ మస్తాన్ యాదవ్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గుమ్మనూరు వెంకటేష్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మస్తానప్ప, శివప్ప, అంజి 33వార్డ్ ఇన్చార్జి కెఐ శ్రీనివాసుల, 11వార్డ్ ఇన్చార్జి పరుశురాముడు వార్డు ఇన్చార్జిలు మాజీ కౌన్సిలర్లు మహిళా నాయకురాలు తెలుగుదేశం, బిజెపి, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పంటల సాగులో యాజమాన్య పద్ధతులు పాటించండి

### - గుత్తి ఏడీఏ వెంకటరాముడు



**పామిడి, మేజర్ న్యూస్ :** మండలంలోని రైతులు ఖరీఫ్ పంటల సాగులో యాజమాన్య పద్ధతులు పాటించాలని గుత్తి ఏడీఏ వెంకటరాముడు పేర్కొన్నారు. మండలంలోని నీలూరు, తంబళ్లపల్లి గ్రామాల్లో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా రేకులకుంట కేంద్రం సైంటిస్టులు లక్ష్మణ్, భాస్కర్రావు వివిధ పంటల సాగులో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సలహాలు, సూచనలు తెలియజేశారు. డ్రోన్తో పురుగుల మందు ఎలా పిచికారి చేయాలో వివరించారు. ఈ కార్యక్రమం లో ఏఈఓ శ్రీనివాసరావు, వీఏఏ చందన, ఎంపీఈఓ రామాంజినేయులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## శాస్త్రీయ దృక్పథానికి చెకుముకి పరీక్షలు



కదిరి, మేజర్ న్యూస్:విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథం పెంపొం దించడానికి అన్ని యాజమాన్యాల ఉన్నత పాఠశాలల విద్యార్థులకు ప్రతి ఏటా చెకుముకి సైన్స్ ప్రతిభ పరీక్షలను జనవిజ్ఞాన వేదిక నిర్వహిస్తోందని జిల్లా ఉపాధ్యక్షులు బి.నరసారెడ్డి పేర్కొ న్నారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో కదిరి మండల పాఠశాల స్థాయి చెకుముకి పరీక్షల విజేతలకు మండలస్థాయి పరీక్ష లు నిర్వహించి జిల్లా స్థాయికి జట్లను ఎంపిక చేయడం జరిగింది. స్థానిక పాఠశాల ప్రధానోపా ధ్యాయులు యన్. లియాకత్ అలీ, జన విజ్ఞాన వేదిక నాయ కులు కలిసి ప్రశ్నా పత్రాలు విడుదల చేశారు. పది ప్రభుత్వ పాఠశాలలు, పది ప్రైవేట్ పాఠశాలలో పాల్గొన్నాయి. ప్రభు త్వ పాఠశాలల విభాగంలో వీవర్స్ కాలనీ మున్సిపల్ హై స్కూల్ కు చెందిన యస్.నవాజ్, డి.పృథ్వి, యు.కిరణ్ కుమార్,లు ప్రైవేట్ పాఠశాలల భాగంలో వాల్మీకి ఉన్నత పాఠశాల చెందిన ఆర్ ధనుశ్రీ, జి.కృష్ణ రిషిత, కె. ముస్కాన్ లు జిల్లాస్థాయి పరీక్షలకు ఎంపికయ్యారు. జిల్లా స్థాయి పరీక్షల అక్టోబర్ 27న జరుగు తాయి. పరీక్షల అనం తరం పాఠశాల స్థాయి విజేతలు అందరికీ ప్రశంస పత్రాలు అందించారు. కార్య క్రమంలో ఎస్.గౌస్ మోదీన్, పి.ఉషారాణి, మదన్ మోహన్ రెడ్డి, రామకృష్ణారెడ్డి, మనీష్ వర్మ పాల్గొ న్నారు.

## సబ్ పోస్ట్ మాస్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన పవన్ కుమార్ రెడ్డి



శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండల కేంద్రంలోని పోస్టల్ శాఖ కార్యాలయంలో శింగనమల సబ్ పోస్ట్ మాస్టర్ గా పవన్ కుమార్ రెడ్డి సెప్టెంబర్ 30న సోమవారం తన బాధ్యతలు స్వీకరించడం జరిగింది. ఈసందర్భంగా మంగళవారం ఎర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తమ ఖాతాదారులకు నిత్యం అందుబాటులో వుంటామని తెలియజేశారు. పోస్టల్ శాఖలోని సదుపాయాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సబ్ పోస్ట్ మాస్టర్ పవన్ కుమార్ రెడ్డి కోరారు.

## జిల్లాస్థాయి పోటీలకు ఎంపికైన బాల మేధావి విద్యార్థులు



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ :ప్రభుత్వం నిర్వహించే ఎస్ జి పి క్రీడా పోటీలు యందు బాల మేధావి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థులు నియోజకవర్గ స్థాయి నుండి జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక కావడం జరిగింది. ఇందులో కబడ్డీ పోటీలకు హెచ్. ఈశ్వర్ మరియు బి.బాలునాయక్ ఎంపిక కాగా వాలీబాల్ పోటీలకు యస్.అనూష ఎంపిక కావడం జరిగింది. జిల్లాస్థాయి పోటీలకు బాల మేధావి విద్యార్థులు ఎంపిక కావడం పట్ల బాల మేధావి యాజమాన్యం,కరస్పాండెంట్ఎం.వన్నూరుస్వామి మరియు ఉపాధ్యాయ బృందం విద్యార్థులను అభినందించడం జరిగింది.

## సెయింట్ ఆన్స్ పాఠశాలలో శరన్నవరాత్రి మహోత్సవం



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : అనంతపురము రూరల్ మండలం పిల్లిగుండ్ల కాలనీలోని సెయింట్ - ఆన్స్ పాఠశాలలో ప్రిన్సిపల్ సెల్వా మేరీ సిస్టర్ ఆధ్వర్యంలో శరన్నవరాత్రి మహోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినిలు, అమ్మవారి వేషధారణలో, చిన్నారులు నృత్యం నాటక వేషాలలో అందరిని అలరించారు. అనంతరం సెల్వా మేరీ సిస్టర్ దసరా పండుగ ప్రాముఖ్యతను ఎంతో చక్కగా వివరించారు. ఈ కార్యక్రమములో విద్యార్థులు ,విద్యార్థుల తల్లిదండ్రులు ,ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## సెక్టోరియల్ అధికారుల ఇంటర్వ్యూల నిర్వహణలో అక్రమాలు..

- డీఈవో వరలక్ష్మీ ఆధ్వర్యంలో అక్రమార్కులకు పట్టం కట్టే ప్రయత్నం
- కలెక్టర్ ని మరోసారి బురిడీ కొట్టించిన డీఈవో...
- దళిత ఉపాధ్యాయులకు అర్హతలు ఉన్న ఇంటర్వ్యూకి నో ఛాన్స్
- ఇంటర్వ్యూలను రద్దుచేసి, పారదర్శకంగా ఎంపిక నిర్వహించాలి..
- ఆర్ఇఎఫ్, ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ డిమాండ్



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** సమగ్ర శిక్షలోని సెక్టోరియల్ అధికారుల నియా మకంలో జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీమతి వరలక్ష్మి పక్షపాత నిరంకుశ వైఖరి కొనసాగిస్తోందని ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ ఎండ్ మానిటరింగ్ సభ్యులు ఎల్లన్న మీనుగు రామాంజనేయులు ఆర్ ఇ ఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎండి నాగభూషణం ఆరోపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మంగళవారం జరిగిన సెక్టోరియల్ అధికారుల నియామకాల ఇంటర్వ్యూలలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ఉపాధ్యాయులకు మొండిచేయి చూపిందని, మరోసారి జిల్లా కలెక్టర్ ను బురిడీ కొట్టించి అర్హులైన వారిని అర్హత జాబితాలోకి తీసుకోకుండా లోపాయికారిగా జాబితాను సిద్ధం చేసి అత్యంత రహస్యంగా ఇంటర్వ్యూ నిర్వహించారు. ఈ ఇంటర్వ్యూలు గతంలో సమగ్ర శిక్షలో పనిచేసి క్రమశిక్షణ చర్యలు కింద సరెండర్ అయిన వారు, ఆర్థిక నేరాలకు పాల్పడిన వారు, అర్హత వయస్సు మించిన వారు ఉన్నారు. వాళ్ళని ఎలా సెలెక్ట్ చేశారు అంటే డిఈఓ, ఏపీ సి ల వద్ద సమాధానం లేదన్నారు. ఆది నుంచి వివాదాస్పదంగా ఉన్న ఎస్సీ ,ఎస్టీ, బీసీలకు వ్యతిరేకంగా ఉన్న ఈడిఈఓ పై చర్యలు తీసుకొని ఎలాంటి వివక్షతకు తావు లేకుండా ఉపాధ్యాయులందరినీ ఇంటర్వ్యూలకు పిలవాలని డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్ మరొకసారి మొత్తం జాబితాను పరిశీలించి సామాజిక న్యాయం పాటించేలాగా బ్యాలెన్స్ చేస్తూ ఇంటర్వ్యూ జాబితా తయారు చేయాలని విజ్ఞప్తి చేశారు. పూర్తిస్థాయి పారదర్శకంగా ఎంపిక జాబితాను బహిర్గతం చేసి తర్వాతనే ఇంట ర్వ్యూలు నిర్వహిం చాలని, ఇబ్బడి ముప్పడిగా ప్రస్తుతం నిర్వహించిన ఇంటర్వ్యూలను వెంటనే రద్దు చేయాలన్నారు. కేవలం తనకు కావలసిన కొంతమందికి మాత్రమే లబ్ధి చేకూరేలా చేస్తున్న డివో వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నాము. డీఈవో వరలక్ష్మిని వెంటనే ప్రభుత్వానికి సరెండర్ చేసి సరైన అధికారితో సెక్టోరిల్ అధికారుల నియామకలను చేపట్టాలని డిమాండ్ చేశారు.

## ప్రతి హామీని అమలు చేస్తాం : ఎమ్మెల్యే కందికుంట



**తలుపుల, మేజర్ న్యూస్ :** గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు పింఛన్ల పెంపు తో పాటు ప్రతి నెల ఒకటో తేదీన రూ.4వేలు పింఛన్ పంపిణీ చేస్తున్నట్లు ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని కుర్లి పంచాయతీ రెడ్డివారిపల్లి గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల ను పంపిణీ చేశారు. సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు, ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఇచ్చిన ప్రతి ఒక్క హామీని అమలు చేయడం జరుగుతుం దని వివరించారు. జగన్మోహన్ రెడ్డి ఐదేళ్లపాటు వేయి రూపాయలు పెంచితే, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఒకేసారి 1000 రూపా యలు పెంచి పింఛన్లు పంపిణీ చేస్తున్నట్లు వివరించారు. దీపావళి పర్వదినం సంద ర్భంగా ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం అమలు చేస్తామని వివరించారు. ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడిన వంద రోజుల్లో చేసిన అభివృద్ధి కార్యక్రమా లను, ప్రజా సంక్షేమా న్ని ప్రజలకు ఎమ్మెల్యే వివరించారు. త్వరలోనే మండల రైతాంగానికి హంద్రీనీవా నీటిని అందిస్తామని తెలియజేశారు. ఈ సందర్భంగా అనిపలు సమస్యలపై ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ కి ప్రజలు వినతులు సమర్పిం చారు. కార్యక్రమంలో మండల నాయకులు, అధికారులు, సచివాలయ ఉద్యో గులు పాల్గొన్నారు.

## వైసీపీ నుంచి టిడిపిలో చేరిన 50 కుటుంబాలు



**బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ :** మండలం పరిధిలోని చెన్నంపల్లి గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల డబ్బులు పంపిణీ కార్యక్రమానికి నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ మంగళవారం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పింఛన్ దారుల ఇంటింటికి వెళ్లి,ఎన్టీఆర్ భరోసా పింఛన్ల డబ్బులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రావణి శ్రీ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇచ్చిన మాట ప్రకారం పింఛన్ల పెంపు కార్యక్రమం చేపట్టి,పేదలకు అండగా కూటమి ప్రభుత్వం నిలిచిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఇంటి పెద్ద కొడుకుగా కుటుంబానికి భరోసా ఇచ్చినారని ఎమ్మెల్యే కొనియాడారు. ప్రతి నెల 1వ తేదీనే ఎన్టీఆర్ భరోసా పింఛన్ల డబ్బులు పంపిణీ....పేదలకు పండగ పర్వదినం అని పేర్కొన్నారు. అలాగే గ్రామం మొత్తం తిరిగి మురికి కాలువలు శుభ్రంచేయాలని, అవసరమైన చోట వీధిలైట్లు ఏర్పాటు చేయాలని,గ్రామంలో పిచ్చి మొక్కలను వెంటనే తొలగించాలని అధికారులను ఎమ్మెల్యే కోరారు. అలాగే చెన్నంపల్లి గ్రామానికి చెందిన నాగప్ప ఆధ్వర్యంలో వాల్మీకి కులానికి చెందిన 50 కుటుంబాలు వైఎస్ఆర్సిపి నుండి తెలుగుదేశం పార్టీలోకి చేరారు. వారికి ఎమ్మెల్యే శ్రావణి శ్రీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో తేజస్నా, తాసిల్దార్ పుణ్యవతి, ఎంపీపీ సునీత,టిడిపి నాయకులు చెన్నంపల్లి మల్లికార్జునరెడ్డి, పసుపుల శ్రీరామ్ రెడ్డి, మహేష్ రెడ్డి, ఓబుల్ పతి, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## అవినీతి అక్రమాల్లో ఆ ఔట్ సోర్సింగ్ ఉద్యోగి కీలకపాత్ర?

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : అంబేద్కర్ గురుకుల పాఠశాలల్లో సీట్ల భర్తీ, వివిధ టెండర్ల కేటాయింపు ప్రక్రియలో జిల్లా కో ఆర్డినేటర్ కార్యాలయంలో పనిచేస్తున్న ఓ ఔట్ సోర్సింగ్ ఉద్యోగి కీలపాత్ర పోషించినట్లు సమాచారం. ఈ ఉద్యోగి దాదాపు జిల్లా కో ఆర్డినేటర్ కార్యాలయంలోనే ఆరేళ్లుగా పనిచేస్తూ పాఠశాలల అడ్మినిస్ట్రేషన్‌పై పూర్తి పట్టు పెంచుకున్నారు. ప్రస్తుత డీసీవో జిల్లాకు వచ్చినప్పటి నుంచి ఈ ఔట్ సోర్సింగ్ ఉద్యోగే మొత్తం పాఠశాలల నిర్వహణ ఆర్థిక వ్యవహారాలన్ని చక్కపెడుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ముఖ్యంగా అంబేద్కర్ గురుకుల పాఠశాలల్లో సీట్ల భర్తీలోనూ, వివిధ టెండర్ల కేటాయింపులనూ, స్టేషనరీ కొనుగోలు, ఫ్యాక్టల్సీ టీచర్ల భర్తీలోనూ ఈ ఉద్యోగే కీలకపాత్ర పోషించి అనుకూలమైన వారికే అన్ని కట్టపెట్టి అక్రమ సంపాదనకు అలవాటు పడినట్లు పలువురు దళిత సంఘాల నాయకులు పలుమార్లు డీసీవోకు వివరించారు. ఆ డీసీవో కూడా ఆ ఉద్యోగిని వెనకేసురావడంపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వం ఈ ఉద్యోగికి ప్రతి నెల కేవలం రూ. 13.000 వేతనం మాత్రమే ఇస్తుంది. కాని ఈ ఉద్యోగి సంబంధించిన బ్యాంకు లావాదేవీలు పరిశీలించినా... పాఠశాలలకు సంబంధించిన ఈ ఉద్యోగి విధులు నిర్వహించే సెక్షన్‌కు సంబంధించిన గత రెండేళ్ల రికార్డులు, ఫైళ్లన్నింటని పరిశీలిస్తే మరిన్ని వాస్తవాలు వెలుగులోకి వస్తాయి. జిల్లా కలెక్టర్, రాష్ట్ర సోసైటి సెక్రటరిలు స్పందించి ఈ ఔట్ సోర్సింగ్ ఉద్యోగి అక్రమాలపై సమగ్రంగా విచారణ జరిపించి తగిన చర్యలు తీసుకోవాలని జిల్లాలోని దళిత సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

## ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : అనంతపురము రూరల్ మండలం ఆలమూరు గ్రామంలో ఎస్వీ డిగ్రీ, పిజి కళాశాల వైస్ చైర్మన్ సి.చక్రధర రెడ్డి ఆధ్వర్యంలో స్వచ్ఛత హి సేవా కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ వాలం టీర్లు, పిఓలతో కలిసి గ్రామంలో పేరుకుపోయి ప్లాస్టిక్ సీసాలు,గ్రామంలో విజృంభిస్తున్న విష జ్వరాలు,వ్యాధులు ప్రబలకుండా ప్రజలకు అవగాహన కల్పిస్తూ బ్లీచింగ్ పౌడర్ కాలువల్లో పిచికారి చేశారు. అనంతరం ప్రజలతో ప్లాస్టిక్ రహిత ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో జాతీయ సేవా పథకం పిఓలు జి. ఆనంద్‌బాబు,యస్.పురుషోత్తం ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు వర్షిత, నూతన, చందన,తరుణి,నితిన్ తదితరులు పాల్గొన్నారు.

## పండుగలా ఫించన్ల పంపిణీ కార్యక్రమం

### – హాజరైన ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల



మడకశిర,మేజర్ న్యూస్:, ప్రపంచ వృద్ధాప్య దినోత్సవ రోజు సందర్భంగా దేశంలో ఎక్కడా లేనివిధంగా ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు రాష్ట్ర వ్యాప్తంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమం చేపట్టారని ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తెలిపారు. మండల పరిధిలోని వైబిహాళ్ళి పంచాయతీ , కోడి పల్లి గ్రామంలో మంగళవారం వారు పింఛన్ల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. మొదటగా మహిళలు వారికి హారతులు ఇచ్చి స్వాగతం పలికారు. కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే రాజు మాట్లాడుతూ, దేశంలో ఎక్కడా లేనివిధంగా పింఛన్ల పంపిణీ కార్యక్రమం పండుగల చేపట్టామని ఆయన తెలిపారు. అక్టోబర్ 1వ తేదీన ప్రపంచ వృద్ధా దినోత్సవ సందర్భంగా వృద్ధులకు పెన్షన్లను పంపిణీ చేసి వారి జీవితానికి భరోసా కల్పించి, వారి మొహంలో చిరునవ్వు చూడడమే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లక్ష్యం అని ఆయన తెలిపారు. అనంతరం ఎన్టీఆర్ భరోసా పింఛన్ లను లబ్ధిదారులకు ఆయన అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ గుండుమల, రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ. వైబి హళ్లి పంచాయతీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయికి ఎంపికైన అమడగూరు విద్యార్థులు



అమడగూరు, మేజర్ న్యూస్: మండలంలోని వివిధ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు జిల్లాస్థాయి చెకుముకి పోటీలకు అర్హత సాధించారని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీధర్ బాబు తెలిపారు. మంగళవారం మండల స్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ పరీక్ష నిర్వహించారు.ఈ పరీక్షలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాలకు చెందిన విద్యా ర్థులు హృతిక్ రెడ్డి, యశ్వంత్ రాయల్, భరత్ కుమార్ మొదటి స్థానంలోనూ జే. కె.పల్లి పాఠశాలకు చెందిన విద్యార్థులు ద్వితీయ స్థానంలోనూ ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థులు తృతీయ స్థానంలో నిలిచారని ప్రధానోపాధ్యాయులు శ్రీధర్ బాబు తెలిపారు. ఈ పరీక్ష నిర్వహణలో అమ డుగూరు మండలానికి చెందిన సైన్సు ఉపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి, రామ్మో హన్, అనిత, ఎజాఖాన్, మహేష్ పాల్గొన్నారు.

## సంక్షేమం,అభివృద్ధి ప్రభుత్వానికి రెండు కళ్ల లాంటివి : ఎమ్మెల్యే



**నల్లమాడ, మేజర్ న్యూస్** : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వానికి సంక్షే మం, అభివృద్ధి రెండు కళ్లు లాంటివని పుట్ట పర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూ ర రెడ్డి పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా చేపట్టిన ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా మంగళ వారం మండలంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ కార్యక్రమం లో ఎమ్మెల్యేతో పాటు మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పాల్గొని లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఆర్థికంగా అభివృద్ధి సంక్షేమం చంద్రబాబు నాయుడు లాంటి వ్యక్తి మరో పది సంవ త్సరాలు ముఖ్యమం త్రి గా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉంద న్నారు. గత ఐదేళ్ల జగన్ మోహన్ రెడ్డి పాలన మొత్తం అవినీతి మయంగా మారిం దన్నారు. ఏపీని అస్తవ్యస్తంగా తయారు చేసి అప్పుల పాలు చేశారన్నారు. అప్పుడు చేసిన అప్పు లు తీర్చుతూ ఆంధ్ర ప్రదేశ్ ను అభివృద్ధి పథంలో నడిపేందుకు ముఖ్యమం త్రిగా చంద్రబాబు ,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నాయకత్వంలో కూట మి ప్రభుత్వం ముందుకు సాగుతోం దన్నారు.ఎన్ని అవాం తరాలు ఎదు రైనా కూటమి ప్రభు త్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తుం దని తెలిపారు. పుట్టపర్తి నియోజకవ ర్గం లో అభివృద్ధి తోపాటు సంక్షేమ పథకాలు సక్రమంగా నూరు శాతం అమల య్యేలా చూస్తామ న్నారు. నియోజక వర్గంలోని 195 చెరువులకు హంద్రీ నీవా ద్వారా కృష్ణా జలాలు అందించడమే నా కర్తవ్యం అన్నారు. నిరుద్యోగులకు ఉపాధి కల్పించేందుకు నియోజకవర్గంలో పరిశ్రమలు ఏర్పా టుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ ఐదేళ్లలో ప్రజా సంక్షేమ పాలన కొనసాగు తుందని ఎమ్మెల్యే వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు టీడీపీ , జన,బిజెపి కార్యకర్తలు అభి మానులు ఆయా గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

## దశాబ్దాలుగా పరిష్కారం కాని సమస్యలను నరేంద్ర మోడీ పరిష్కరించారు

### – కర్ణాటక మాజీ డిప్యూటీ సీఎం అశోక్ కుమార్



పుట్టపర్తి మేజర్ న్యూస్: భారతదేశంలో దశాబ్దాలుగా పెండింగ్ లో ఉన్న సమస్యలను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గత పది ఏళ్లలో పరిష్కరించారని కర్ణాటక మాజీ ఉప ముఖ్యమంత్రి అశోక్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం సత్యసాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తి లోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు జిఎం శేఖర్ అధ్యక్షతన బిజెపి సభ్యత్వ నమోదు సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కర్ణాటక మాజీ ఉప ముఖ్యమంత్రి అశోక్ కుమార్ మాట్లాడుతూ గడచిన 10 సంవత్సరాలలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేపట్టిన ప్రజా రంజక పాలన వల్ల ప్రపంచంలోనే అత్యధిక వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశాలలో భారత్ నిలిచిందన్నారు. ప్రపంచంలోనే అత్యధిక సభ్యత్వం ఉన్న ఏకైక పార్టీ బిజెపి అని, రాబోవు రోజుల్లో విస్తృతంగా గ్రామస్థాయిలో బిజెపి సభ్యత్వం నిర్వహించాలని సత్యసాయి జిల్లా కమిటీకి సూచించారు. కార్యక్రమం లో యువ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు మిట్ట వంశి, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు గుడిసె దేవానంద్, ఎమ్మెస్ పార్థసారథి, తలుపుల గంగాద్రి, రమేష్ రెడ్డి, కల్లుగీత ఫెడరేషన్ కన్వీనర్ హరికృష్ణ గౌడ్, సత్యసాయి జిల్లా మీడియా కన్వీనర్ జ్యోతి ప్రసాద్ తదితరులు

## పోతుల లక్ష్మి నరసింహులుకు సన్మానం



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పద్మశాలి సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ రాష్ట్ర సభ్యులుగా ఎన్నికైన టిఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షులు పోతుల లక్ష్మినరసింహులను మంగళవారం స్థానిక అర్బన్ టిడిపి కార్యాలయంలో చంద్రన్న టైలర్ యూనియన్ ఆధ్వర్యంలో పుష్పగుచ్ఛాలు అందచేసి శాలువా కప్పి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చంద్రన్న టైలర్ యూనియన్ తరుపున అన్న గారిని సన్మానించిన అధ్యక్షులు బోయ ముత్యాలు, ఉపాధ్యక్షులు అక్కమ్మ, కార్యదర్శి నాగరాజు, నాయకురాలు ఉమాదేవి, జయలక్ష్మి, శివయ్య, బాబుల్లా, టిడిపి నాయకులు నాగభూషణం, వెంకటరాముడు తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.



జనసేన అధ్యక్షులు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేపట్టిన ప్రాయశ్చిత్త దీక్షకు సంఘీభావంగా.. పార్టీ అధిష్టానం పిలుపుమేరకు జనసేన జిల్లా ఉపాధ్యక్షులు లాయర్ జయరామిరెడ్డి నారాయణ మంత్ర పఠనం గావించారు. సనాతన ధర్మ పరిరక్షణలో భాగంగా పవన్ కళ్యాణ్ బాటలో పయనిస్తామని జయరామిరెడ్డి అన్నారు.

**అనంతపురం విద్య మేజర్ న్యూస్**

## అనంత జిల్లా రైతులను ఆదుకోవాలి

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఈ ఖరీఫ్ సీజన్‌లో సాగు చేసిన పంటలు చేతికందే పరిస్థితి లేదని వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. ప్రభుత్వం తక్షణం స్పందించి రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు. మంగళవారం వైసీపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో గత ఏడాది, ఈ ఏడాది కరువు పరిస్థితులు నెలకొన్నా యన్నారు. గత ఏడాది పెద్ద ఎత్తున రైతాంగం నష్టపోయారని గుర్తు చేశారు. రైతులకు పెట్టుబడి సాయంగా ఇస్తామని చెప్పి కూటమి ప్రభుత్వం రూ.20 వేలు ఇవ్వలేదని విమర్శించారు. ఉమ్మడి అనంతపురం జిల్లా నుంచి ముగ్గురు మంత్రులుగా ఉన్నారని, ప్రజాప్రతినిధులు కూడా రైతు కుటుంబాల నుంచి వచ్చిన వారేనని, ఇక్కడి పరిస్థితులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో సుమారు 12 వేల విద్యుత్ కనెక్షన్స్ పెండింగ్‌లో ఉన్నాయన్నారు. దాదాపు 4 వేల ట్రాన్స్‌ఫార్మర్స్ అవసరం అవుతుందని చెప్పారు.ముఖ్యమంత్రి చంద్రబాబుకు అనంతపురం జిల్లా పరిస్థితులు పూర్తిగా తెలుసని.. ఇక్కడ రైతుల ఆత్మహత్యలు, వలసలు ప్రారంభం కాకముందే అన్ని చర్యలు తీసుకోవాలని కోరారు. కలెక్టర్, ప్రజాప్రతినిధులు ప్రత్యేక దృష్టి సారించి సాగు, తాగునీటి ఇబ్బందులు రాకుండా చూడాలని ఆయన కోరారు.



అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆదేశాల మేరకు 21 అంబేద్కర్ నగర్ పరిధిలో తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి లక్ష్మీనరసింహ స్థానిక నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పంపిణీ చేశారు.

**అనంతపురం విద్య మేజర్ న్యూస్**

# ఘనంగా ప్రపంచ వృద్ధుల దినోత్సవం

**- డాక్టర్ సత్య నిర్ధారన్**




**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** నియోజకవర్గంలోని బత్తలపల్లి మండలం మాల్యవంతం గ్రామంలో పీర్ల చావిడి దగ్గర ఘనంగా ప్రపంచ వృద్ధుల దినోత్సవం నిర్వహించుకోవడం జరిగిందని డాక్టర్ సత్య నిర్ధారన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్, రోటరీ క్లబ్, బెంగళూరు నుండి సోమల రాజు ఫౌండేషన్ ప్రతినిధులు, డాక్టర్ నరసింహులు పాల్గొని వేడుకలు యొక్క ప్రాధాన్యతను వారు వివరించారు. వృద్ధులకు ఎటువంటి ఖర్చు లేకుండా వృద్ధుల సామాజిక ఆరోగ్య రంగంలో తీసుకురావలసిన మార్పులు గురించి తెలియజేశారు. ప్రతి మున్సిపల్ వార్డు నందు ఔషధ రహిత వృద్ధుల సామాజిక ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఇందులో ఎన్జీవో పాత గురించి కూడా వివరించడం జరిగిందని తెలిపారు. అనంతరం వృద్ధులకు వైద్య శిబిరమును నిర్వహించడం జరిగిందని తెలిపారు. శిబిరా దాతగా నరేందర్ రెడ్డి నారాయణరెడ్డి సహకరించడం జరిగిందని తెలిపారు. రిటైర్డ్ కంటి వైద్య నిపుణులు డాక్టర్ నరసింహులు 50 మంది వృద్ధులకు నేత్ర వైద్య చికిత్సలను అందించడం పట్ల కృతజ్ఞతలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సభ్యులు శివయ్య జై సింహా జయరాం రెడ్డి వెంకటేష్, మాల్యవంతం గ్రామ ప్రజలు, స్వచ్ఛంద సేవా సంస్థలు పాల్గొన్నారు. తదుపరి అవార్డు గ్రహీత డాక్టర్ సత్య నిర్ధారన్ ను ఘనంగా సత్కరించారు.

# పెనుకొండ, ఎర్రమంచి గ్రామాల్లో 'పొలం పిలుస్తోంది'




**పెనుకొండ, మేజర్ న్యూస్ :** వ్యవసాయ మరియు అనుబంధ శాఖల ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం పెనుకొండ మరియు ఎర్రమంచి గ్రామాల నందు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పెనుకొండ డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు కె. స్వయంప్రభ మరియు పెనుకొండ నగర కన్వీనర్ శ్రీరాములు యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వ్యవసాయ అనుబంధ శాఖల పథకాల గురించి విస్తృతంగా చర్చించడం జరిగింది. పెనుకొండ ఎడిఎ కె. స్వయంప్రభ మాట్లాడుతూ పొలం పిలుస్తోంది కార్యక్రమం ప్రతి మంగళ మరియు బుధవారం నిర్వహిస్తామని, ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం తక్కువ పెట్టుబడితో, నాణ్యమైన అధిక దిగుబడులు, నికర ఆదాయం పెరగడానికి ఈ విస్తరణ కార్యక్రమం ఉపయోగపడుతుందని తెలియజేశారు. చిరుధాన్యాల సాగు మరియు వాడకం పెంచి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. కన్వీనర్ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకాన్ని, వ్యవసాయంతో అనుసంధానం చేయడం వలన రైతులకు ఉపయోగకరంగా ఉంటుందని పై అధికారులకు తెలియజేయాలని కోరారు. ఉద్యానవన శాఖ అధికారి శ్రీరాం ప్రసాద్, మరియు మండల పశు సంవర్ధక శాఖ అధికారులు ప్రస్తుతం తాము శాఖలలో అమలులో ఉన్న పథకాల గురించి, ప్రభుత్వం అందిస్తున్న రాయితీల గురించి తెలియజేశారు. ఆయా గ్రామాల రైతులు హరి కుమార్ మరియు లింగమయ్యల మొక్కజొన్న, కంది పంటల సందర్శనలో భాగంగా మండల వ్యవసాయ అధికారిణి కె.సి.చందన తగు సూచనలు, సలహాలు అందజేశారు. అంతేగాక జిల్లా శిక్షణాధికారి సాకప్ప ప్రకృతి వ్యవసాయం గురించి మాట్లాడుతూ ఆవశ్యకత, ఉపయోగాలు, చేపట్టవలసిన పద్ధతుల గురించి రైతులకు కూలంకషంగా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి యం.అశోక్ కుమార్, రైతు సేవా కేంద్రం సిబ్బంది, ఆయా గ్రామాల రైతులు పాల్గొనడం జరిగింది.

### 'పొలం పిలుస్తోంది'

# రైతులకు ఎంతో ఉపయోగం

**- మండల వ్యవసాయ అధికారి ముస్తఫా**




**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ప్రభుత్వం ఏర్పాటు చేసిన పొలం పిలుస్తోంది అనే కార్యక్రమం రైతులందరికీ అనేక రకాలుగా ఉపయోగపడుతుందని మండల వ్యవసాయ అధికారి ముస్తాఫా పేర్కొన్నారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని చిగిచెర్ల, ఉప్పు నేసినపల్లి గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం ను నిర్వహించారు.

ఈ గ్రామాలలో వ్యవసాయ శాఖ, అనుబంధ శాఖలు మరియు కెవికె శాస్త్రవేత్త కిషోర్ రెడ్డి ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది అని తెలిపారు. చిగిచెర్ల గ్రామంలో రైతు రాఘవరెడ్డి , కంది పంటలో 'పొలం పిలుస్తోంది కార్యక్రమం' నిర్వహించడం జరిగింది అని పలు విషయాలను రైతులకు తెలియజేయడం జరిగిందన్నారు. కంది పంట పూత పిందెదశలో ఉంది అని,ఈ దశలో పచ్చపురుగు ఆశించడం గమనించడం జరిగిందన్నారు. పురుగు నివారణ కోసం ఇమామెక్టిన్ బెంజోయేట్ 100 గ్రాములు ఎకరాకు. మరియు 19-19-19 ఒక కేజీ ఎకరాకు బోరాన్ 0.50, కేజీ ఎకరాకు మొగ్గ విడిచిన తర్వాత పిచికారి చేసుకోవాల్సిందిగా సూచించడం జరిగిందన్నారు. అలాగే ఉప్పునేసిన పల్లి లో వేరుశనగ పంట పొలాలు పరిశీలించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పు నేసిన పల్లి సర్పంచ్ ముత్యాలప్ప నాయుడు, చిగిచెర్ల ఓబిరెడ్డి, రాఘవరెడ్డి, సిరికల్చర్ టెక్నికల్ ఆఫీసర్ బాబయ్య, వీహెచ్ఏ భార్గవ్, ఏఈఓ అశ్విని, పశువైద్యులు శేఖర్, ఏపీ సీఎం ఎఫ్ కోఆర్డినేటర్ ఆదినారాయణ, రైతులు శిల్ల ఆనంద, గణేష్ రెడ్డి, రవిప్రకాష్, ఆనంద, శ్రీనివాసులు, తదితర రైతు సోదరులు పాల్గొన్నారు.

# ఎంపీ పార్థసారథిని కలిసిన కర్ణాటక మాజీ ఉప ముఖ్యమంత్రి



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** హిందూపురం పార్లమెంటు సభ్యులు బికే పార్థసారథిని అనంతపురం స్వగృహములో మంగళవారం కర్ణాటక రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి ఆర్. అశోక్ మరియు చిక్కబళాపూర్ పార్లమెంటు సభ్యులు సుధాకర్ లు మర్యాదపూర్వకంగా కలసి, తేనీటి విందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బికే పార్థసారథి కుమారుడు, టిడిపి యువ నాయకులు సాయి కళ్యాణ్, అల్లుడు శశిభూషన్, బిజెపి, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ చౌక

# ధాన్యం దుకాణాలు ప్రారంభించిన చిలకం



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని ఏడవ వాడు శివానగర్ లోని పేరూరు శ్రీనివాసులు, 36వ వార్డు కొత్తపేటలోని చంద్రశేఖర్, 37వ వార్డు మారుతీ నగర్ లోని బెస్త శ్రీనివాసులు, 23వ వార్డు సాయి నగర్ లోని యాదిండి వెంకటేష్, 30 వ వార్డు దుర్గా నగర్ లోని తలారి ప్రతాప్ వీరందరికీ ప్రభుత్వ చవుక దుకాణములు అనుమతి కావడంతో, జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి చౌక దుకాణాలకు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం చిలకం మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ లబ్ధిదారులకు అన్ని రకాలుగా ప్రభుత్వం సరఫరా చేసిన సరుకులు ఎటువంటి అవకతవకలు ఉండకుండా పంపిణీ చేయాలని, దీంతో ప్రభుత్వానికి మంచి పేరును తెచ్చేలా కృషి చేయాలని తెలిపారు. తదుపరి ప్రభుత్వ చౌక దుకాణదారులు చిలకమ్మకు కృతజ్ఞతలను తెలియజేశారు. తదుపరి కొత్తపేట నందు వృద్ధులకు వృద్ధాప్య పెన్షన్లను వారు అందజేశారు. లబ్ధిదారులతో వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చెప్పిన విధంగా ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పెన్షన్లు అందజేస్తున్నమని తెలిపారు. సరిగ్గా ప్రతినెలా ఒకటవ తేదీన పెన్షన్ అందజేయడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు.

# బీసీలపై చిత్తశుద్ధి లేని మంత్రి

**సూపర్ సిక్స్ పథకాలు ఏమయ్యాయి...?**

**దేవుడితో ఆటలాడొద్దు - మాజి మంత్రి ఉషశ్రీ చరణ్**



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో 60శాతం పై చీలకు ఉన్న బీసీలపై మంత్రి సవతమ్మకు చిత్తశుద్ధి లేదంటూ మాజీ మంత్రి ఉషశ్రీ చరణ్ పేర్కొన్నారు. మండలంలోని తుంగోడు గ్రామంలో మంగళవారం ఆత్మియ సమావేశంలో మాజి మంత్రి ఉషశ్రీ పాల్గొన్నారు. ఈ కార్యక్రమం మండల వైసిపి కన్వీనర్ గజేంద్ర ఆధ్వర్యంలో వైసిపి నాయకుడు సూర్యప్రతాప్ రెడ్డి అద్యక్షతన జరిగింది. ఇందులో భాగంగ మాజి మంత్రి ఉషశ్రీ మాట్లాడుతు కూటమి ప్రభుత్వం వంద రోజుల పండుగ జరుపుకుంటోందని, ఐతే అది ఉత్తుతి పండుగని, అధికారంలోకి వచ్చిన మూడు నెలలకే ప్రజలు కూటమి ప్రభుత్వం పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఈ సందర్భంగా చేనేతలను అధికంగ ఉన్న పెనుకొండ నియొజకవర్గంలో బీసి సంక్షేమం, చేనేత శాఖా మంత్రిగ ఉన్న సవిత బిసిలను, చేనేతలను విస్మరించిందని, సర్పంచులకు కేంద్రం వేసిన నిధులు ఆపేసి, ఆ నిధులు కావాలంటే తేదేపా కండువా కప్పుకోవాలని సర్పంచులను ఇబ్బంది పెడుతోందని, ప్రజల జోలికి వచ్చిన సర్పంచులు, నాయకుల జోలికి వచ్చిన వదిలే సమస్యే లేదని, చేనేతలు, బిసిలపై మాట్లాడే దమ్ముందా సవితమ్మ అంటు సవాల్ విసిరారు. రాబోయే రోజుల్లో వైసిపి పూర్వ వైభవం రానుందని, క్షేత్ర స్థాయి నుండి పార్టిని బలోపేతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు రమాకాంత్ రెడ్డి, జెడ్పిటిసి అశోక్, వైస్ ఎంపిపి వెంకటనారాయణరెడ్డి, కో ఆప్షన్ మెంబర్ రఫి, బ్రాహ్మణపల్లీ సర్పంచు జీలాన్, ఈశ్వర్ రెడ్డి, గోవిందమ్మ గారి శీనా, జయచంద్రారెడ్డి, ఈమాంవలి, ఈడిగ నగేష్, మణతురి ఆదిముర్తి, గోపాల్ రెడ్డి, లాలెపల్లీ రవీ, డాక్టర్ బాబు, నరసింహముర్తి, మాజీ డీలర్ బాబు, వైసిపి నాయకులు, మహిళలు పాల్గోన్నారు.

# ప్రతి విద్యార్థి ప్రశ్నించే తత్వాన్ని అలవరుచుకోవాలి

**- మండల విద్యాధికారి గోపాల్ నాయక్**




**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ప్రతీ విద్యార్థి ప్రశ్నించే తత్వాన్ని అలవరుచుకోవాలని , తద్వారా మూఢన మ్మకాలను నిర్మూ లించాలని ఎంఈఓ గోపాల్ నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా జనవిజ్ఞాన వేదిక నిర్వహించిన మండలస్థాయి పరీక్షల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ శాస్త్రవేత్తల ప్రాణ త్యాగం వల్లనే నేడు శాస్త్ర విజ్ఞానం అందించిన ఫలితాలను మనం అనుభవిస్తున్నామన్నారు. డాక్టరు, ఇంజనీర్ మాత్రమే కాకుండా శాస్త్ర పరిశోధనల వైపు కూడా ఆలోచించాలన్నారు. జెవివి జిల్లా ప్రధనకార్యదర్శి డాక్టర్ ఆదిశేషు మాట్లాడుతూ సైన్స్ కార్పొరేట్ల కబంధ హస్తాల్లో బందీ అయిపోవడం వల్ల సామాన్య ప్రజలకు సైన్స్ ఫలితాలు అందడం లేదన్నారు. సైన్స్ ఫలితాలు సామాన్యులకు చేరువ కావాలంటే ప్రజలు శాస్త్రీయ దృక్పథం కలిగిఉండాలన్నారు. హిందీ పండిట్ వేణుగోపాల్ మాట్లాడుతూ మూఢనమ్మకాలను లేని సమాజం కోసం ప్రయత్నం చేస్తున్న జెవివి కృషిని అభినందించారు. సీతారామయ్య మాట్లాడుతూ సైన్స్ అండ్ టెక్నాలజీ ద్వారా నే ఈ దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. మాజీ మండల విద్యాధికారి రాజశేఖర్ విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో నరేంద్ర బాబు, ఖలందర్ సైన్స్ ఉపాధ్యాయులు, గోపి, శేఖర్ విద్యార్థులు పాల్గొన్నారు.

# చెకుముకి టాలెంట్ టెస్ట్



**నల్లమాడ, మేజర్ న్యూస్:** జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మండల స్థాయి చెకిముఖి టాలెంట్ టెస్ట్ పరీక్ష లను నల్లమాడ పాత బాలాజీ పాఠశాలలో మంగళవారం నిర్వహించారు. మండల స్థాయిలో ఏడు పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. అందులో జిల్లా స్థాయికి రెండు పాఠశాలలో విద్యార్థులు మాత్రమే ఎంపిక కావడం జరిగింది అందు లో పాత బాలాజీ పాఠశాల విద్యార్థులు, కురుమాల పాఠశాల విద్యార్థులు ఎంపిక కావడం జరిగింది. పాత బాలాజీ పాఠ శాల విద్యార్థులు పదవ తరగతి విద్యార్థి శివ కుమార్ రెడ్డి, 9వ తరగతి పూజిత, 8వ తరగతి కె.చంటి జిల్లా స్థాయి కి ఎంపిక య్యారు. ఈ కార్య క్రమంలోపాత బాలాజీ కరస్పాండెంట్ పోలే వెంకటరెడ్డి, జనవిజ్ఞాన వేదిక సభ్యులు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# చెకుముకి టాలెంట్ టెస్ట్‌లో రెయిన్‌బో స్కూల్ విద్యార్థుల ప్రతిభ



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలో మంగళవారం జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చెకుముకి టాలెంట్ టెస్ట్ పరీక్షలు నిర్వహిం చారు. ఇందులో రైన్బో ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు లయశ్రీ (పదవ తరగతి), బి యశ్వంత్ నాయుడు (తొమ్మిదవ తరగతి), జి హర్షవర్ధన్ రెడ్డి (8వ తరగతి) మండల స్థాయిలో ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకొని జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. మండల స్థాయి ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థిని విద్యార్థులను సహకరించిన సైన్స్ ఉపాధ్యాయులు జనార్దన్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి ,మంజునాథ, ప్రతాప్, సోషల్ టీచర్ ముత్యాలురులకు పాఠశాలో హెచ్‌ఎం జయసింహారెడ్డి అభినందన తెలిపారు.

# మండలంలో సజావుగా ఉలవలు పంపిణీ



పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్: పుట్టపర్తి మండలంలోని వ్యవసాయ కార్యాలయాలలో బుధవారం రైతులకు ఉలవలను సజావుగా పంపిణీ కార్యక్ర మం నిర్వహించారు. పట్టాదారు పాసు పుస్తకం కలిగిన రైతుకు తన వేలిముద్ర ఆధారంగా ఒక్కొక్క రైతుకు 10 కేజీలు ఉలవలను పంపిణీ చేశారు. రైతు 80%సబ్సిడీ పోను ధర 174 రూపా యల తో ఉలవలను కొనుగోలు చేశారు. మండల వ్యాప్తంగా రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఏవో వెంకట బ్రహ్మం మొదటి విడతలో 81 క్వింటాళ్లు, రెండో విడతలో 130 క్వింటాళ్ల ఉలవలు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని, రైతులు వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. డిమాండ్ ను బట్టి పంపిణీ చేయనున్నామని తెలిపారు ఇందులో భాగంగా పుట్టపర్తి వ్యవసాయ కార్యాలయం వద్ద పుట్టపర్తి మండల పరిధిలోని యనమల పల్లి, బీడుపల్లి, బ్రాహ్మణపల్లి తదితర గ్రామాల రైతులకు ఉలవలను పంపిణీ చేశారు. మండల వ్యాప్తంగా ఆయా గ్రామ వ్యవసాయ రైతు భరోసా కేంద్రాల వద్ద పంపిణీ సజావుగా నిర్వహించినట్లు ఏవో వెంకట బ్రహ్మం తెలిపారు.

# శానిటరీ వర్కర్స్‌ను వెంటనే విధుల్లోకి తీసుకోవాలి

**పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్:** కొత్తచెరువు ప్రభుత్వాసుపత్రిలో పనిచేసే సానిటరీ వర్కర్స్ వెంటనే విధుల లోకి తీసుకోవాలని లేబర్ కోర్టు నుండి ఉత్తర్వులు అందినట్లు శ్రీ సత్య సాయి జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కోశాధికారి సాకే వెంకటేష్ తెలిపారు. వారికి సంఘం ద్వారా రావాల్సిన బకాయిలు ఉద్యోగ భద్రత కోసం లేబర్ కోర్టు ను ఆశ్రయించడం వలన వారికి రావాల్సిన బకాయిలు రావడం జరిగిందనీ వారి ఉద్యోగాలు కూడా లేబర్ కమిషనర్ ఆదేశాల మేరకు ఆయా సంబంధిత అధికారులకు వారిని ఈనెల 7 న విధుల్లోకి చేర్చుకోవాలని ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సంఘం నాయకుడు సాకే వెంకటేష్ మాట్లాడుతూ సంగం ఐక్యతతో ఉంటే ఏదైనా సాధించవచ్చు నని తెలిపారు. ఈ సందర్భంగా సానిటరీ వర్కర్స్ కమిటీని ఏర్పాటు చేశారు.ఈ కమిటీ కమిటీలో కార్యదర్శి గా జానకంపల్లి సరోజమ్మను సహాయ కార్యదర్శిగా ఈశ్వరమ్మ , సభ్యులుగా సాకమ్మ, పెద్దక్క, పార్వతి, లక్ష్మీని ఎన్నుకోవడం జరిగింది.



# పొలం పిలుస్తోంది కార్యక్రమం..

**నంబులపూలకుంట, మేజర్ న్యూస్ :** మండలంలోని తూర్పునడింపల్లి పంచాయతీ లో మంగళవారం వ్యవసాయ అధికారి లోకేశ్వర్ రెడ్డి పొలంపల్లి కార్యక్ర మాన్ని నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి మాట్లాడుతూ రైతులు వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొం దించుకొని నూతన పద్ధతి అవలంబిస్తూ తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి పొందాలని పండించిన వ్యవసాయ ఉత్పత్తు లను విలువ జోడింపు ద్వారా మంచి మార్కె టింగ్ పొంది అధిక ఆదాయాన్ని పొం దగలరని వివరించడం జరిగింది. అలాగే వివిధ పంటల సాగులో రైతుల పాటించవలసిన ముఖ్యమైన యాజమాన్య పద్ధతులు అయినటువంటి లోతు దుక్కులు చేసుకోవడం, విత్తన శుద్ధి, కొత్త వంగడాల ఎంపిక,సమగ్ర ఎరువుల యాజమా న్యం, అవసరమైన మేరా పురుగుమం దుల వాడకం, ట్రైకో డెర్మా ప్రాముఖ్యత, కలుపు యాజ మాన్యం, ప్రకృతి వ్యవసాయంపై ప్రాముఖ్యత, సేంద్రియ ఎరువుల వాడకం, చీడపీడల నివారణ, జింక్ సల్ఫేట్, జిప్సంలో ఆవశ్యకత మొదలగు అంశాలపై ఆయా గ్రామాల్లో గ్రామ సభ నిర్వహించి క్లుప్తంగా వివరించడం జరిగింది. అనంతరం గోపాలపురంలోని రఘునాథ రెడ్డి సాగుచేసిన వరి పంట పొలంను, టిఎన్. కొత్తపల్లిలో నరసిం హారెడ్డి సాగుచేసిన వేరుశనగ పొలాలను



సందర్శించి ఆయా పంటల్లో పాటించవ లసిన యాజమాన్య పద్ధతుల పై క్లుప్తంగా వివరించడం జరిగింది. ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, జీవామృతం తయారీ విధానం గురించి, వాటి ఆవశ్యకత ఉపయోగాలను రైతులకు పొలాల దగ్గర తెలియ జేశారు.ఈ కార్యక్ర మంలో మండల వ్యవసాయ అధికారి తో పాటు అనుబంధ శాఖలైన పశు సంవర్ధక శాఖ, పట్టు పరిశ్రమ శాఖ ,పకృతి ప్రకృతి వ్యవసాయ సిబ్బంది మొదలగు వారందరూ ఆయా శాఖలకు సంబంధించి అమలు చేస్తున్న పథకాలు పాటించవలసిన యాజమాన్య పద్ధతుల గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులతో పాటు సంబంధిత ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# కల్లూరులో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ..



హిందూపురం మేజర్ న్యూస్: లేపాక్షి మండలం కల్లూరు గ్రామంలో మంగళవారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమం సజావుగా సాగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సూచన మేరకు రాష్ట్ర టిడిపి కార్యదర్శి ఎన్టీ రామాంజనమ్మ సచివాల సిబ్బందితో కలిసి ఉదయం నుండి సాయంత్రం వరకు వృద్ధాప్య, వితంతు, వికలాంగ పెన్షన్ రబ్ధిదారులకు పెన్షన్ నగదును అందజేశారు.ప్రభుత్వం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ నెల నెల 4000 రూపాయలు అందిస్తుండడం నిరుపేదలకు ఎంతగానో ఆదుకుంటుందని రాష్ట్ర టిడిపి కార్యదర్శి తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాల సిబ్బందితోపాటు టిడిపి నాయకులు మాజీ సర్పంచ్‌లు ఎం నరసింహప్ప, నరసింహమూర్తి టిడిపి నాయకులు వి. కదిరప్ప, మగ్గం మూర్తి పాల్గొన్నారు.

# 'పొలం పిలుస్తోంది'

మడకశిర,మేజర్, న్యూస్: మండల పరిధిలోని గంగలవాయి పాళ్యం గ్రామం లో రామచంద్ర ప్ప,తిప్పేస్వామి,నాగరాజప్ప అనే రైతులు దాదాపు 25 ఎకరాలలో ప్రకృతి వ్యవసాయ సాగు లో భాగంగా కూరగాయల మోడల్,పత్తి మోడల్,వేరుశనగ మోడల్ ,వక్క మోడల్ లను మంగళవారం మండల వ్యవసాయ శాఖ అధికారి తిమ్మప్ప పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా పరిశీలించారు.ఈ కార్యక్రమం లో భాగంగా ఆయన మాట్లాడుతూ, రైతులు తప్పనిసరి ప్రధాన పంట లలో అంతర పంటలు వేసుకోవాలని,తద్వారా ఆదాయం పెంచుకోవచ్చు నని ఆయన రైతులకు సూచించారు.ప్రకృతి వ్యవసాయ పంటల ద్వారా వచ్చిన ఆహార పదార్థాలను తినడం ద్వారా మెరుగైన ఆరోగ్యం పొందవచ్చునని, బావి భవిష్యత్తు తరాల పిల్లలకు మంచి ఆరోగ్యం ఇచ్చే శక్తి ఒక్క ప్రకృతి వ్యవసాయానికి మాత్రమే ఉందని ఆయన తెలిపారు. అదే విధంగా ప్రకృతి వ్యవసాయ పద్ధతులైన ద్రవజీవామృతం, ఘనజీవామృతం, బీజామృతం, నీమాస్త్రం గురించి ప్రకృతి వ్యవసాయ రైతులను ఆయన అడిగి తెలుసుకు న్నారు. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇన్చార్జి లు రంగేగౌడ, మారెప్ప,రమేష్, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది నారాయణస్వామి, ఓంకరమ్మ , రైతులు, మహిళలు పాల్గొన్నారు.



# పొలం పిలుస్తోంది కార్యక్రమం



నల్లమాడ, మేజర్ న్యూస్: మండలంలోని పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా మం గళవారం వ్యవ సాయ శాఖ అధికారి సుమతి ఆధ్వర్యంలో మంగళ వారం కార్యక్రమం నిర్వహించారు. పాత బత్తలపల్లి పంచాయ తీలో రైతుల వ్యవ సాయ పొలాలను పరిశీలించి సలహాలు సూచనలు రైతులకు అందించారు. అదే విధంగా అవగాహన కార్యక్రమం పుల్లగూర పల్లి, తోలేటి పల్లి గ్రామాలలో రైతులకు కల్పించారు. ఈ కార్యక్రమానికి జిల్లా పట్టు పరిశ్రమ సంయుక్త సహాయ సంచాలకులు, పద్మమ్మ ముఖ్య అతిథి గా హాజర య్యారు. ఈ సందర్భం గానే పట్టు పరిశ్రమ కు సంబంధించి మల్బరి సాగు కు ఇస్తున్న ప్రోత్సాహకాల గురించి వివరించారు. రైతులు మల్బరి షెడ్ నిర్మించుకుంటే వచ్చే ప్రయోజనాల గురించి రైతులకు తెలియజేశారు. పశు సంవర్ధక శాఖ డాక్టర్ రవి నాయక్ పశువు లకు వర్షాకాలం లో వచ్చు వ్యాధుల తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి తెలిపారు. వ్యవసాయ శాఖలో అందుతున్న ప్రత్యామ్నాయ విత్త నాలు వివిధ పంటల లో తీసుకోవలసిన యాజమాన్య పద్ధతులను గురించి తెలియచేయడం జరిగింది. కార్యక్రమం లో రైతు సేవా కేంద్రం సహాయకులు మహేష్ అధికా రులు గ్రామ రైతులు పాల్గొన్నారు.

# 12 వార్డులో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ

హిందూపురం మేజర్ న్యూస్: మున్సిపల్ పరిధిలోని మోడల్ కాలనీ(12 వార్డ్) లో మంగళవారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమం సజావుగా సాగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సూచన మేరకు12 వార్డ్ కౌన్సిలర్ రహమత్ బీ సచివాల సిబ్బందితో కలిసి ఉదయం నుండి సాయంత్రం వరకు ఇంటింటికి వెళ్లి వృద్ధాప్య, వితంతు, వికలాంగ పెన్షన్ లబ్ధిదారులకు పెన్షన్ నగదును అందజేశారు, ప్రభుత్వం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం కింద వృద్ధులకు వితంతువులకు నెల నెల 4000 వేల రూపాయలు, వికలాంగులకు6 వేల రూపాయలు అందిస్తుండడం నిరుపేదలకు ఎంతగానో ఆదుకుంటుందని కౌన్సిలర్ రహమత్ బీ తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాల సిబ్బంది, టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.



# 100 శాతం పెన్షన్ల పంపిణీకి చర్యలు : కలెక్టర్

## - యల్లనూరు మండల కేంద్రంలో ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్ల సొమ్ము పంపిణీ చేసిన కలెక్టర్ వినోద్ కుమార్

**గార్లదిన్నె మజర్ న్యూస్ :** ఎన్టీఆర్ భరోసా పథకం కింద పెన్షన్ల పంపిణీ వంద శాతం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ అధికారులను ఆదేశించారు. యల్లనూరు మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం వద్ద మంగళవారం ఉదయం ఎన్టీఆర్ భరోసా పథకం కింద పెన్షన్ల పంపిణీలో భాగంగా లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్ల సొమ్మును జిల్లా కలెక్టర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎన్టీఆర్ భరోసా కింద సామాజిక భద్రత పెన్షన్లను తొలి రోజే పూర్తి స్థాయిలో పంపిణీ చేసేందుకు అన్ని రకాల చర్యలు తీసుకున్నామన్నారు. పూర్తిగా లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్ల పంపిణీ చేయడం చేయాలని అధికారులను ఆదేశించారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా పెన్షన్ల పంపిణీ సజావుగా చేపట్టాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా పెన్షన్ల లబ్ధిదారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడారు. మీకు ఎప్పటినుంచి



పెన్షన్లు వస్తున్నాయి, ఇంటి వద్దకే వచ్చి పెన్షన్లను అందిస్తున్నారా అంటూ పలు వివరాలను ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి రఘునాథ రెడ్డి, ఏపీడి వెంకటరత్నం, ఎంపీడీవో వీర్రాజు, డిప్యూటీ తహసిల్దార్ భాష, సెక్రటరీ గీత, సచివాలయ ఉద్యోగులు, లబ్ధిదారులు, పాల్గొన్నారు.

# వెంకటేశ్వర స్వామి లడ్డు అపవిత్రంపై సమగ్ర విచారణ చేయాలి

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి లడ్డు అపవిత్రం జరిగిన విషయంలో సమగ్ర విచారణ చేపట్టాలని విశ్వహిందూ పరిషత్ దేశవ్యాప్త నిరసన కార్యాచరణలో భాగంగా నగరంలో అక్టోబరు 1వ తేదీన వివిధ కులసంఘాల, విద్యార్థి సంఘాలు, దేవాలయ కమిటీలు, భక్తులు 500 పైగా పాల్గొని ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ నగరంలోని సప్తగిరి సర్కిల్ నుండి ప్రారంభమై కలెక్టరేట్ వరకు నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ కు అనంతపురము జిల్లా కలెక్టరు జాయింటు కలెక్టరు ద్వారా వినతి పత్రాన్నిఅందజేశారు ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ఎంతో ప్రసిద్ధి చెందిన తిరుమల తిరుపతి లడ్డు లో కల్తీ చేయడం హిందూ మనోభావాలను దెబ్బతీసాయన్నారు. దేవస్థానాలలో అన్యమతులకు ప్రవేశం లేకుండా చూడాలని కోరారు. ర్యాలీలో గుంతకల్లు మాజీ శాశన సభ్యులు, మధుసూధన్ గుప్తా అనంతపురము పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ కౌసల్య వేణుగోపాల్ విహెచ్పి శాఖ కార్యదర్శి, ఆత్మవిదానంద స్వామి, శ్రీనివాస్ రెడ్డి , బి. విజయ్కుమార్ హిమాకర్ ,డా. రామ్మూర్తి ప్రాంత సేవా ప్రముఖ్, విశ్వహిందూ



పరిషత్ రవి కుమార్జిల్లా ఉపాధ్యక్షులు, విశ్వహిందూ పరిషత్ తాళంకి వెంకట రత్నమయ్య,జిల్లా సహాకార్యదర్శి ,విశ్వహిందూ పరిషత్ కేవీ రమణబాబుజిల్లా సహాకార్యదర్శి, విశ్వహిందూ పరిషత్ విశ్వనాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఇది ప్రజల ప్రభుత్వం..

## - ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చే బాధ్యత ముఖ్యమంత్రి చంద్రబాబుది

**పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** ప్రజాసంక్షేమ కార్యక్రమాలు దిగ్విజయంగా అమలు చేస్తూ ప్రజల ప్రభుత్వంగా కొనసాగుతోందని పుట్టపర్తి నియోజక వర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. కొత్తచెరువు మండలం కొడవగానిపల్లి, మైలేపల్లి, నాగిరెడ్డిపల్లి, కొత్తచెరువు ఎస్సీ కాలనీలలో,బుక్క పట్నం సుందరయ్య కాలనీ, పుట్టపర్తి సాయి నగర్,కర్ణాటక నాగేపల్లి లో ,పుట్టపర్తి మండలం వెంగలమ్మ చెరువు, చేర్లోపల్లి లో లబ్ధిదారులకు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పింఛన్ల అందజేశారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డితో పాటు మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు చేసి తీరుతామని పేర్కొన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే బాధ్యత ముఖ్యమంత్రి చంద్రబాబు తీసుకుంటారని తెలిపారు. ప్రతి నెల 1న పేదలకు గ్రామాల్లో పింఛన్లు పంపిణీ ఒక పండుగ వాతావరణం నెలకొందని అన్నారు. గత ఐదేళ్ల జగన్ పాలనలో బటన్ నొక్కడం తప్పితే ప్రజలకు చేసిన అభివృద్ధి శూన్యం అన్నారు. రాష్ట్రం అప్పుల్లో ఉన్నప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీలను ఎంత



కష్టమైన ఈ కూటమి ప్రభుత్వం అమలు చేసి తీరుతుందని అన్నారు. టీడీపీ వందరోజుల పాలనలో పింఛన్లు పెంపు, ల్యాండ్ టైటిల్ యాక్ట్ రద్దు, దీపావళికి మహిళలకు ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు,ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచితంగా రవాణా సౌకర్యం కల్పిస్తామని చెప్పారు. పేద ప్రజల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అహర్నిశలు శ్రమించి కష్టపడతారని అన్నారు. ఇది ప్రజల ప్రభుత్వం అని ప్రతి ఒక్కరూ ఆదరించాలని కోరారు.మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, గత ఐదేళ్ల వైసిపి ప్రభుత్వంలో పింఛన్లు ఏడాదికి ఒకసారి రూ.500 ల చొప్పున ఐదేళ్లలో రూ.3000 లకు పెంచిందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ను జగన్ ముఖ్యమంత్రి గా సర్వనాశనం చేశాడని తెలిపారు. రాష్ట్రంలో అన్ని వ్యవస్థలను కుప్పకూల్చడని ,గ్రామాల్లో అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని తెలిపారు. మండల ,పట్టణ, గ్రామ అధికారులు, స్థానిక నాయకులతో కలిసి ఉదయాన్నే ఇంటిటికి వెళ్లి పింఛన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి పురపాలక కమిషనర్ ప్రహ్లాద ,మండల కన్వీనర్లు,తహశీల్దార్లు, ఎంపిడిఓ లు, గ్రామ సచివాలయం ఉద్యోగులు సిబ్బంది, టీడీపీ ,జన సేన , బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
కొత్తచెరువు, కళ్యాణదుర్గం,
కంబదూరు, బ్రహ్మసముద్రం, గుంతకల్లు
రూరల్, విడపనకల్లు, వజ్రకరూరు,
అమరాపురం, రొళ్ల, గుడిబండ, అగళి,
రాయదుర్గం రూరల్, బొమ్మనహాల్,
గుమ్మగట్ట, నార్పల

# తాగునీటి సమస్య పరిష్కరించిన ఎమ్మెల్యే కందికుంట..

తలుపుల, మేజర్ న్యూస్ : మండలంలోని బత్రేపల్లి గ్రామంలో తాగునీటి సమస్య నెలకొంది. తాగునీటి సమస్యపై ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ దృష్టికి గ్రామస్తులు, టిడిపి నాయకులు తీసుకురావడం జరిగింది. వెంటనే ఎమ్మెల్యే స్పందిస్తూ తన సొంత నిధులతో గ్రామంలో బోరు వేయించి, విద్యుత్ మోటార్ అమర్చడం జరిగింది. మంగళవారం పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనేందుకు ఎమ్మె ల్యే కందికుంట వెంకట ప్రసాద్ మండ లానికి వచ్చారు. గ్రామంలో ఏర్పాటు చేసిన తాగునీటి పథకం వద్ద కొళాయి ద్వారా నీటిని గ్రామస్తులకు ఎమ్మెల్యే అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలకు ఈ సమస్య వచ్చిన పరిష్కారానికి వెంటనే కృషి చేస్తానని వివరించారు.

అనంతరం నీటి సమస్యను పరిష్కరించిన ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ కు గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, , గ్రామస్తులు పాల్గొన్నారు.



# వ్యవసాయ అధికారుల సూచనలు పాటిస్తే మేలైన దిగుబడి

**చిన్న ముష్టూరులో పొలం పిలుస్తోంది కార్యక్రమం**




**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** రైతులు తమ పంటల సాగులో భాగంగా వ్యవసాయ అధికారుల సలహాలు, సూచనలతో వ్యవసాయంపై దృష్టి సారిస్తే మేలైన దిగుబడి సాకారం అవుతుందని మండల వ్యవసాయాధికారి శుభకర్, ఉద్యాన శాఖ అధికారి నెట్టికంటయ్య, పశుసంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ వెంకటేశ్వర్లు, వెటర్నరీ డాక్టర్ శ్రీవిద్య తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని చిన్న ముష్టూర్ రైతు సేవా కేంద్రంలో ఏవో శుభకరా ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. వ్యవసాయ అధికారి మాట్లాడుతూ కంది పంటలో ప్రస్తుతం మరూకా మచ్చల పురుగు, శనగ పచ్చ పురుగు అక్కడక్కడ కనబడుతోందని, దీని నివారణకు రైతులు 30 రోజుల పైరు అయితే రెండు ఎం. ఎల్ నేటికీ వేప నూనెను పిచకారి చేసుకోవాలని సూచించారు. 50 రోజులు పైబడితే క్వీనాల్ ఆల్ పాస్, లేదా క్లోరి పైరిపాస్ రెండు ఎంఎల్ నీటికి పిచికారి చేసుకుంటే పురుగు ఉద్ధృతి తగ్గుతుందని రైతులకు అవగాహన కల్పించారు. ప్రస్తుతం రబీ సీజన్ లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం 25 శాతం తో రాయితీ పప్పు శనగ విత్తనాన్ని రైతులకు పంపిణీ చేస్తున్నట్లు గుర్తు చేశారు. పప్పు శనగ క్వింటాల్ పూర్తి ధర రూ. 9400లుగా నిర్ణయించినట్లు తెలిపారు. 25 శాతం రాయితీ పోను రైతులు తమ వాటా రూ.7050లు క్వింటాల్ విత్తనానికి చెల్లించాలన్నారు. రైతుకు ఒక ఎకరానికి కనిష్టంగా 20 కేజీల బస్తా, గరిష్టంగా రెండు క్వింటాళ్ల రాయితీ శనగ విత్తనాన్ని రైతులకు త్వరలో ఇవ్వనున్నట్లు తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనిమల్ హస్బండరీ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రస్తుత వర్షాకాల సీజన్లో పశువులకు గాలికుంటు వ్యాధి సోకితే స్థానిక పశువైద్యశాలకు వెళ్లి వ్యాధి నివారణకు చర్యలు తీసుకోవాలన్నారు. ఉద్యాన శాఖ అధికారి నెట్టికంటయ్య రైతులకు డ్రిప్పు, స్ప్రింగ్లర్లు అందుబాటులో ఉన్నాయని, అవసరమైన రైతులు రైతు సేవా కేంద్రం సిబ్బందిని సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక రైతు నెట్టెం రాంబాబు, గ్రామ వ్యవసాయ సహాయకులు భీమేష్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయంలో శరన్నవరాత్రుల వేడుకలు

**- ఈవో వెంకటేశులు**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని బ్రాహ్మణ వీధిలో గల శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయంలో దసరా శరన్నవరాత్రుల మహోత్సవ వేడుకలు ఈనెల మూడవ తేదీ నుండి 12వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో వెంకటేశులు, అర్చకులు కోనేరా చార్యులు, మకరంద బాబు, భాను ప్రకాష్ చక్రధర్లు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ శాశ్వత వంశపారంపర్య ఉభయ దాతలుగా జగ్గా వంశీయులు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా ధర్మవరం ఎమ్మెల్యే రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, ధర్మవరం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి పరిటాల శ్రీరామ్, జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి కూడా పాల్గొంటారని తెలిపారు. ఈనెల మూడవ తేదీన రాజరాజేశ్వరి దేవి అలంకారము, నాల్గవ తేదీన మహాలక్ష్మి, ఐదవ తేదీన లక్ష్మీనరసింహస్వామి, ఆరవ తేదీన అన్నపూర్ణేశ్వరీ దేవి, ఏడవ తేదీన రంగనాయకుల స్వామి అలంకారం, 8వ తేదీన లలితా దేవి స్వామి, 9వ తేదీన వరాహ నరసింహస్వామి, పదవ తేదీన శ్రీ దుర్గా దేవి, 11వ తేదీన శ్రీకృష్ణ అలంకారము లతో భక్తులకు దర్శనమిస్తారని తెలిపారు. ఈనెల 12వ తేదీన గ్రామసభ అలంకరణ ఉంటుందని తెలిపారు. కావున ఈ వేడుకలకు భక్తాదులు పాల్గొనాలని తెలిపారు.

# వృద్ధులు ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవరుచుకోవాలి

**రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం**




**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** వృద్ధులు వృద్ధాప్యంలో గౌరవప్రదమైన జీవితం గడపటానికి ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవరుచుకోవాలని వైద్యాధికారి డాక్టర్ పావని తెలిపారు. మండల పరిధిలోని రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం డాక్టర్ పావని ఆరోగ్య సిబ్బందితో కలిసి అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ గౌరవప్రదమైన వృద్ధాప్య జీవన విధానం అనే నినాదంతో ముసలితనంలో ఎదురయ్యే సమస్యలను అధిగమించి, గౌరవప్రదమైన జీవితం ఎలా గడపాలి అనే అంశంపై వృద్ధులకు అవగాహన కల్పించారు. ముసలితనంలో బిపి, షుగర్ లాంటి శారీరక సమస్యలు, వినికిడి లోపం, చూపు మందగించడం, మానసిక సమస్యలు, ఆర్థిక సమస్యలు ఎదురవుతాయని గుర్తు చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో కుటుంబ సభ్యులు వారి పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపి వారికి ఒంటరితనం అనే భావన కలగకుండా చూడటం వారి బాధ్యతగా భావించాలన్నారు. కుటుంబ సభ్యులు సరైన ఆహారం అందించి, వారిలో పోషకాహార లోపం లేకుండా చూడాలన్నారు. ఆరోగ్యకరమైన జీవన విధానం గడపడానికి యోగ, వాకింగ్ లాంటివి నిత్యం చేయాలని, ధూమపానం, మద్యపానం లాంటి అలవాట్లకు దూరంగా ఉండాలని దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ నాగ రంగయ్య, ఆరోగ్య విద్యా బోధకులు ఎస్. ఎండి షఫీ, సూపర్వైజర్లు శేఖర్, స్వర్ణలత, ఫార్మాసిస్ట్ మంగమ్మ, ఎల్. టి రాణి, స్టాఫ్ నర్స్ జైనతున్నిసా, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులుగా. కౌకుంట్ల రవి ఎంపిక

**-రవిని సత్కరించిన తోపుడుబండ్ల సంఘం**

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ఎస్సీ, ఎస్టీ గుంతకల్లు డివిజన్ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులుగా కౌకుంట్ల రవి ఎంపిక హర్షనీయమని తోపుడు బండ్ల సంఘం అధ్యక్షులు చక్రధర్, ప్రతినిధి మీనుగ గంగాధర్ అన్నారు. ఎస్సీ ఎస్టీ గుంతకల్ డివిజన్ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు కౌకుంట్ల రవిని మంగళవారం స్థానిక పాత బస్టాండ్లో తోపుడు బండ్ల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మానిటరింగ్ కమిటీ సభ్యులు కౌకుంట్ల రవిని శాలువతో పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. తోపుడు బండ్లలో పూలు పళ్ళు అమ్ముకొని జీవనం గడపే తమను ప్రభుత్వ అందించే ప్రోత్సాహకాలు, సంక్షేమ పథకాల్లో అవకాశం కల్పించడంలో తమ వంతు కృషి చేయాలన్నారు. తోపుడు బండ్ల కార్మికులు ఎదుర్కొనే సమస్యలను పరిష్కరించే దిశగా తమకు అండగా నిలవాలని ఆశాభవం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం ట్రెజరర్ చంద్రాయుడు, జె. ఎర్రి స్వామి, కె. బి ధనుంజయ, ఎం. రాజు, ఎం. గోపాల్, తిప్పయ్య తదితరులు పాల్గొన్నారు.



# వరద బాధితులకు ఆర్థిక సహాయం

**-నాగార్జున ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థుల ఔదార్యం**




**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ఇటీవల విజయవాడలో వచ్చిన వరదకు విజయవాడ ప్రజలు అష్ట కష్టాలు పడి ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రజలు, వ్యాపారస్తులు, స్వచ్ఛంద సేవా సంస్థలు పలు రకాలుగా ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నారు. ఇందులో భాగంగానే పట్టణంలోని ఎస్బిఐ కాలనీలో గల శ్రీ నాగార్జున ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ పాఠశాల యాజమాన్యం ఉపాధ్యాయులు విద్యార్థులు కలిసి విజయవాడ వరద బాధితులకు ఆదుకునేందుకు తమ వంతుగా పదివేల రూపాయల చెక్కును జాయింట్ కలెక్టర్ కు పంపిణీ చేశారు. అనంతరం పాఠశాల యాజమాన్యం మాట్లాడుతూ రాష్ట్రంలో వరదలు రావడం వల్ల అనేక రకాలుగా ప్రజలు తినడానికి, ఉండడానికి, బట్టలను కూడా కోల్పోవడం జరిగిందని, అటువంటి వారిని ఆదుకోవడం అందరి బాధ్యత అని, మానవతా దృక్పథంతో తాము తమ ఆర్థిక సహాయాన్ని అందించడం మాకెంతో సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.

# చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్

**- ప్రథమ స్థానం సాధించిన కాకతీయ విద్యానికేతన్ స్కూల్ విద్యార్థులు**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ధర్మవరం పట్టణంలోని స్థానిక ఎన్జీవో హోమ్ లో జరిగిన జన విజ్ఞాన వేదిక చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ నందు మండల స్థాయిలో ప్రైవేట్ స్కూల్ విభాగంలో ధర్మవరం పట్టణానికి చెందిన కాకతీయ విద్యా నికేతన్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థులు ప్రథమ స్థానం ను కైవసం చేసుకున్నారని కాకతీయ విద్యా నికేతన్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ కరెస్పాండెంట్ సెట్టిపి నిర్మలాదేవి తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ మండల స్థాయిలో ప్రైవేట్ పాఠశాలల విభాగంలో దాదాపు 20 ప్రైవేటు పాఠశాలలు పాల్గొనగ, కాకతీయ విద్యా నికేతన్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థులు లిఖిత, అంజుమ్, జస్వంత్ రెడ్డి 40మార్కులు గాను 34 మార్కులు సాధించి చెకుముకి టాలెంట్ టెస్ట్ లో ప్రథమ స్థానంలో నిలిచి, జిల్లా స్థాయి పోటీలకు అర్హత సాధించడం హర్షినియమని, అభినందనీయమని పాఠశాల కరస్పాండెంట్ శెట్టిపి నిర్మలా దేవి, డైరెక్టర్లు శెట్టిపి సూర్య ప్రకాష్ రెడ్డి, శెట్టిపి పద్మ, ఉపాధ్యాయ బృందం విద్యార్థులను ప్రత్యేకంగా అభినందన శుభాకాంక్షలు తెలియజేశారు.

# "గొంతు తెగిన అక్షరం" పుస్తకావిష్కరణ



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోనిశీర్పి గ్రామానికి చెందిన యువకవి చంద్రశేఖర్ రాసిన మూడవ పుస్తకం గొంతు తెగిన అక్షరం పుస్తకావిష్కరణ సభ విశాఖపట్నంలోని ఎ.వి. యన్ కళాశాలలో ఘనణీయంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రముఖ సాహితీవేత్త డా డి.వి. సూర్యారావు ప్రముఖ సాహితీవేత్త, సహృదయ సాహితీ అధ్యక్షులు శేఖరమంత్రి ప్రభాకర్, ఆత్మీయ అతిథులుగా అడపా రామకృష్ణ, వెంకట రత్నం, మేడా మస్తాన్ రెడ్డి, సుశర్ల సర్వేశ్వర శాస్త్రీ, సహృదయ ప్రధాన కార్యదర్శి చిన్న సూర్యనారాయణ మరియు ఎవి యన్ కళాశాల ప్రిన్సిపాల్ డా. సింహాద్రి నాయుడు హాజరై పుస్తకావిష్కరణ సభను విజయవంతం చేశారు. అనంతరం యువకవి శీర్పి చంద్రశేఖర్ మాట్లాడుతూ యువత కోసం, యువత చైతన్యం కోసం పుస్తకం రాశానని తెలిపారు.

# ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ



**పరిగి, మేజర్ న్యూస్ :** పరిగి మండలం కేంద్రంలో వడ్డే హను మయ్య స్వయంగా ఇంటింటికీ వెళ్లి లబ్ధిదారులకు పెన్షన్లు అందజేశారు. పేరు పేరునా లబ్ధిదారులను పలుకరిస్తూ వారితో మాట్లాడారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులు మాట్లాడుతూ పెన్షన్ పెంపు వల్ల తమకు ఆర్థిక కష్టాలు తీరాయని ఆనందం వెలిబుచ్చారు. మందులకు సొంత ఖర్చులకు బంధువులపై ఆధారపడాల్సిన దుస్థితి తప్పిందన్నారు. చంద్రబాబుకు పెనుకొండ ఎమ్మెల్యే సవితమ్మకు తామంతా రుణపడి ఉంటామని తెలిపారు. చంద్రబాబు నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని వృద్ధురాలు ఆశీర్వచనాలు అందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రజలకు చేసిన సేవలతోనే ప్రభుత్వ ఉద్యోగికి గుర్తింపు - ఆర్డీవో

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ప్రజలకు చేసిన సేవలే ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి మంచి గుర్తింపు తెస్తుందని బదిలీ అయినా ఆర్డీవో వెంకట శివరామిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆర్డీవో కార్యాలయంలో వీడ్కోల సభను ఏర్పాటు చేశారు. ఈ వీడ్కోలు సభకు ముఖ్యఅతిథిగా ఎన్డీఏ కార్యాలయ, మంత్రి ఇన్చార్జ్ హరీష్ బాబు తో పాటు డి ఐ లు మురళీకృష్ణ శామ్యూల్ బాబు, డిఏఓ. కతిజున్ కుబ్రా పాల్గొన్నారు. అనంతరం డిఏఓ కతి జూన్ కుబ్రా, రెవెన్యూ డివిజన్ పరిధిలోని ఏడు మండలాల ఎమ్మార్వోలు నటశేఖర్, మునుస్వామి, భాస్కర్ రెడ్డి, స్వర్ణలత, రమాదేవి, సురేష్ బాబు జమీనుల్లా ఖాన్ మాట్లాడుతూ ఆర్డిఓ వెంకట శివరామిరెడ్డి ఎన్నికల నిమిత్తం ధర్మవరం కి రావడం ఎన్నికలు సజావుగా నిర్వహించడంలో వారికి వారే సాటి గా ఉంటూ ఉన్నతాధికారుల వద్ద మంచి గుర్తింపును పొందడం జరిగిందన్నారు. అదేవిధంగా రెవెన్యూ డివిజన్ పరిధిలో దీర్ఘకాలిక పెండింగ్లో ఉన్న రెవెన్యూ సమస్యలను కూడా జిల్లా కలెక్టర్లతో చర్చించి ఎన్నో సమస్యలకు పరిష్కారం చూపడం సంతోషించదగ్గ విషయమని తెలిపారు. బదిలీలు అనేది ప్రభుత్వ ఉద్యోగులకు సర్వసాధారణమని, ఆ బదిలీగా వచ్చినప్పుడు ప్రజలకు చేసిన సేవలు తగిన ప్రాధాన్యతను ఇస్తాయని తెలిపారు. తదుపరి వెంకట శివరామిరెడ్డి మాట్లాడుతూ తాను ఎన్నికల నిమిత్తం ధర్మవరంకు రావడం నా అదృష్టంగా భావిస్తానని, అందరి అధికారులు సిబ్బంది సహాయ



సహకారములతో ఎన్నికలు విజయవంతంగా నిర్వహించడం నాకెంతో గర్వంగా ఉందని, ఇందుకు సహకరించిన అన్ని ప్రభుత్వ విభాగాల ఉద్యోగులకు సిబ్బందికి పేరుపేరునా తాను కృతజ్ఞతలను తెలుపుతున్నానని తెలిపారు. విధుల సమయంలో తాను ఏమైనా ఆగ్రహము మాట్లాడి ఉంటే అది కేవలం డ్యూటీ పట్ల మాత్రమే నిర్వర్తించడం జరిగిందని వారు తెలిపారు. ప్రతి రెవెన్యూ ఉద్యోగి తన విధులను సేవాభావంతో బాధ్యతతో నిర్వర్తించినప్పుడే అందరికీ మంచి గుర్తింపు లభిస్తుందని తెలిపారు. తదుపరి రెవెన్యూ డివిజన్లోని ఏడు మండలాల ఎమ్మార్వోలు, విభాగ అధికారులు, సిబ్బంది, మంత్రి ముఖ్య అనుచరులు హరీష్ బాబు కలిసి బదిలీగా వెళుతున్న వెంకట శివరామిరెడ్డి దంపతులను ఘనంగా సత్కరించారు.

# పప్పుశనగను 90శాతం సబ్సిడీతో పంపిణీ చేయాలి

**-ఎపి రైతు సంఘం డిమాండ్**

**-ఎపి రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బిహెచ్ రాయుడు**

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బిహెచ్ రాయుడు మాట్లాడుతూ 2023 రబీలో అతివృష్టి అనావృష్టి కారణంగా సాగు చేసిన పంటలు పూర్తిగా నష్టపోవడం జరిగింది. కనీసం పెట్టిన పెట్టుబడి రాక పోవడంతో రైతులు అప్పులో కూరుకుపోయారని ప్రభుత్వం రబీలో నష్టపోయిన రైతులు ఆదుకోవాలని, రైతు సంఘాలు ఆందోళన చేస్తే ప్రభుత్వం ఆదుకుంటామని 14 కరువు మండలాలుగా ప్రకటించిందని, కేంద్ర కరువు బృందాలు జిల్లాలో పర్యటించిన కనీసం పంటలు నష్టపోయిన రైతులకు పంట నష్ట పరిహారం కూడా ఇవ్వకుండా ఇన్సూరెన్స్ ప్రకటించకుండా రైతులకు తీవ్ర అన్యాయం చేసింది. ప్రభుత్వం 2024 రబీ లో పప్పుశనగ 25 శాతం సబ్సిడీ ఇస్తామని ప్రకటించడం వల్ల రైతులకు ఎలాంటి ప్రయోజనం ఉండదని, పప్పుశనగ బయట మార్కెట్లో రూ.7000ల నుండి రూ.7300ల వరకు ఉన్నదని, కానీ ప్రభుత్వం రూ.9400లు ధర నిర్ణయించి 25శాతం సబ్సిడీ



ఇస్తామనడం రైతులకు తీవ్ర అన్యాయం చేయడమే అని, గతంలో 40 శాతం సబ్సిడీతో పంపిణీ చేయడం జరిగింది. రైతులు పంటలుసాగు చేయాలంటే ప్రభుత్వం ప్రకటించిన 25 శాతం సబ్సిడీ సవరించి 90శాతం సబ్సిడీతో ఇవ్వాలన్నారు. 2024 రబీలో వ్యవసాయ శాఖ సాధారణ సాగు 1,18,477 హెక్టార్లలో సాగు అవుతుంది అని అంచనా వేశారు. పప్పు సెనగ మాత్రమే 72,909 హెక్టార్లలో సాగు అవుతుందని వ్యవసాయ శాఖ అంచనా వేసింది కానీ రైతులు పంటలు సాగు చేయాలంటే పెట్టుబడి కోసం ప్రైవేట్ వడ్డీ వ్యాపారస్తుల మీద ఆధార పడవలసిన పరిస్థితి వస్తున్నది. కావునా గత సంవత్సరం నష్టపోయిన రైతులకు పంటనష్ట పరిహారం ఇన్సూరెన్స్ ప్రకటించి రైతులకు ఇవ్వాలి, ప్రతి రైతుకు 90శాతం సబ్సిడీతో పప్పుశనగ విత్తనం ఇచ్చి సబ్సిడీతో ఎరువులు పురుగుమందులు ఇవ్వాలన్నారు. రైతులకు పంట నష్టపరిహారం ఇన్సూరెన్స్ ప్రకటించి రైతులను ఆదుకోవాలని ఎపి రైతు సంఘం జిల్లా కమిటి ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది

# గ్రామాల్లో సమస్యలు తెలుసుకునేందుకే పల్లె నిద్ర

**- సిపిఐ జిల్లా కార్య దర్శి జాఫర్**

**కూడేరు, మేజర్ న్యూస్ :** గ్రామాల్లో ఉన్నటువంటి సమస్యలు తెలుసుకొని వాటిని అధికారులు దృష్టికి తీసుకెళ్లి పరిస్కారించేందుకే సిపిఐ ఆధ్వర్యంలో పల్లె నిద్ర కార్యక్రమాన్ని చేపట్టినట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి సీ జాఫర్ పేర్కొన్నారు. ఆదివారం రాత్రి పి నారాయణ పురం శాఖ కార్యదర్శి చిన్న ఓబులేసు అధ్యక్షతన శాఖ సమావేశం అనంతరం పల్లె నిద్ర కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పాల్గొన్న జాఫర్ మాట్లడుతూ గ్రామానికి బస్సు సౌకర్యం లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనుసున్నారని ఆయన దృష్టికి తీసుకెళ్లారు పీ. నారాయణ పురం నుంచి కరుట్ల పల్లి హైస్కూల్ కు వెళ్లాలంటే వందలు రూపాయలు వెచ్చించి ఆటోల్లో ప్రయాణం చేయాల్చి వస్తోందన్నారు. కూలి నాలి పని చేసుకొంటూ జీవనం సాగిస్తున్నామని విద్యార్థుల తల్లి దండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయం ఆర్టీసీ అధికారులు దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకుండా పోయిందని వారు తెలియజేశారు. గ్రామంలో రైతులు కంది, ఆముదం పంటలు ఎకరానికి పది. పదహైదు రూపాయలు ఖర్చు సేసినా కనీసం పంట పెట్టు బడులు కూడా వెళ్లడం లేదని తెలియజేశారు. రైతులకు అందాల్సిన ఇన్పుట్ సబ్సిడీ. ఇన్సూరెన్స్ వంటివి ఇంత వరకు అందడం లేదని వారి దృష్టికి తీసుకెళ్లారు. గ్రామంలో సైడు కాలువలు లేక మురికి నీరు నిల్వ ఉండి దోమలు అభివృద్ధి చెంది ప్రజలు రోగాలు బారిన పడుతున్నారన్నారు. గ్రామంలో ఉమ్మడి కుటుంబంలో ఉంటూ ఇళ్ల స్థలాలు ఇల్లు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలియజేశారు. అనంతరం జాఫర్ మాట్లాడుతూ వీలైనంత తొందరలో అధికారులు దృష్టికి తీసుకెళ్లి పరిస్కారం చేసేందుకు కృషి చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ తాలూకా కార్యదర్శి జె. మల్లి కార్జున, రైతు సంఘము తాలూకా ఆర్గనైజింగ్ కార్యదర్శి. మంచి నీళ్ళు వర ప్రసాద్, వ్యవసాయ కార్మిక సంఘం తాలూకా అధ్యక్షులు మల రాయుడు, నాయకులు మంచి నీళ్ల రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.




## మండల వ్యాప్తంగా

# పొలం పిలుస్తోంది కార్యక్రమం

**పరిగి, మేజర్ న్యూస్ :** పరిగి మండలంలో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ మరియు అనుబంధ శాఖ ల ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం పైడేటి మరియు ఎర్ర గుంట గ్రామాల నందు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎస్ విజయ భారతి మాట్లాడుతూ పొలం పిలుస్తుంది కార్యక్రమం ప్రతి మంగళ మరియు బుధవారం నిర్వహిస్తామని, ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం తక్కువ పెట్టుబడితో, నాణ్యమైన అధిక దిగుబడులు, నికర ఆదాయం పెరగడానికి ఈ విస్తరణ కార్యక్రమం ఉపయోగపడతాదని తెలియజేశారు .అలాగే పట్టు పరిశ్రమ అధికారి నంజుండరావు మాట్లాడుతూ శాఖలో ఉన్న పథకాల గురించి తెలియజేశారు. అంతేగాక జెడ్ బి ఎం ఎస్ వారి శాఖలలో ఉన్న కార్యక్రమాల గురించి రైతులకు తెలియజేయడం జరిగింది. అలాగే మట్టి నమూనాల ఫలితాలను రైతులకి అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు లలిత ,పావని, రైతు సేవ కేంద్రం సిబ్బంది సింధు, అనసూయ గ్రామ రైతులు పాల్గొన్నారు.



# స్మశాన వాటిక కేటాయించండి

**- ఎమ్మార్వోకు ఎస్సీ కాలనీ వాసులు వినతిపత్రం అందజేత**

**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల మండలం పాలసముద్రం గ్రామంలో ఎస్సీ కాలనీ వాసులకి స్మశాన వాటిక గురించి నూతన ఎమ్మార్వో మారుతిని కలిసి స్మశాన వాటిక కేటాయించాలని కోరుతూ వినతి పత్రం అందివ్వడం జరిగింది. అలాగే అంబేద్కర్ విగ్రహనికి స్థలం కేటాయించాలని కోరటం జరిగింది. దీనికి ఎమ్మార్వో సానుకూలంగా స్పందించి త్వరలో ఈ సమస్యకి పరిష్కారం చూపుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బెల్లాల చెరువు చంద్ర, క్లస్టర్ ఇన్చార్జి మనోహర్, మండల ఉపాధ్యక్షుడు మూర్తి, పుర్రోళ్ళ ఆదినారాయణ, కటేపల్లి అంజి, మల్లికార్జున, ఉదయ్, లెజండ్ శీన, శంకర, సుధాకర్, లింగప్ప తదితరులు పాల్గొన్నారు.



# సచివాలయ సిబ్బంది సేవలు ప్రశంసనీయం

**- సిపిఐ జిల్లా కార్యదర్శి సీ జాఫర్**

**కూడేరు, మేజర్ న్యూస్ :** తెల్లవా రకముందే వృద్ధులు, వికలాంగులు, ఒంటరి మహిళా తదితరులకు ఇంటి వద్దకే వచ్చి పింఛన్ పంపిణి చేయడం అభినందనీయమని సిపిఐ జిల్లా కార్యదర్శి సీ జాఫర్ పేర్కొన్నారు. మంగళవారం పి. నారాయణ పురంలో మహిళా సచివాలయ ఉద్యోగి పంపిణీ చేస్తున్న పింఛన్ ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని వృద్ధులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ తాలూకా కార్యదర్శి మల్లికార్జున, నాయకులు ఎం. వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## శరన్నవరాత్రులకు

# ముస్తాబవుతున్న లేపాక్షి ఆలయం

**హిందూపురం మేజర్ న్యూస్:–** ప్రపంచ ప్రఖ్యాతి గచిన పర్యాటక కేంద్రం ,శిల్పకళానిధి, అద్భుత కళాకాండం లేపాక్షి గ్రామంలో వెలసిన శ్రీ దుర్గా పాపనాశేశ్వర వీరభద్ర స్వామి ఆలయంలో విజయదశమి శరన్నవరాత్రి సందర్భంగా మంగళవారం ఆలయ సిబ్బంది, మహిళలు ఆలయ ప్రాంగణాన్ని శుద్ధిపరిచి, దేవాలయం ముస్తాబు చేయడం జరుగుతుందని సదరు ఆలయ కార్యనిర్వహణాధికారి ఎం.హెచ్. నరసింహమూర్తి, ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ కరణం రమానందన్ ఓ ప్రకటనలో తెలియజేశారు.



# సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయాలి..

## – సిపిఐ జిల్లా కార్యదర్శి సీ జాఫర్

కూడేరు, మేజర్ న్యూస్ : ఎన్నికల ముందు సూపర్ సిక్స్ పతకాలతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం గెలిసాక వాటి వైపు కన్నెత్తి సూడడం లేదని వాటిని వెంటనే అమలు పరసాలని సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్ అన్నారు. సోమవారం కూడేరులోని ప్రముఖ హెూటల్ నందు నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఒక్క పింఛన్ తప్ప మిగతా 5పతకాలు అమలు కాలేదన్నారు. ఇందులో కూడా యాభై ఏళ్ళకే పింఛన్ పతకం అమలు కాక ఎంతోమంది నిరుపేదలు వాటి కోసం ఎదురు సూస్తున్నారన్నారు. 18ఏళ్ళ నుండి మహిళలు కు రూ.1500లు సంవత్సరానికి 3ఉచిత గ్యాస్ సిలెండర్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, నిరుద్యోగ భృతి, రైతు భరోసా రూ.20వేలు లాంటి పతకాలు అమలు కాక పోవడం తో ఆయా వర్గాల వారు తీవ్ర నిరాశ తో ఉన్నారన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజలను సంతృప్తి పరసడము. లేదన్నారు తిరుపతి లడ్డు పైనే దృష్టిపెట్టి సంక్షేమ పతకాలు అమలును దాట వేస్తున్నారన్నారు. పి ఏ బి ఆర్. డ్యామ్ కు 11.టీ ఎం సి ల. నీరు రావాల్సి ఉన్నా 5టీఎంసీలకు పరిమితం సేసి రైతులకు తీవ్ర



అన్యాయం సేస్తున్నరన్నారు. పిఏబీఆర్ కుడి కాలువ ద్వారా 49చెరువులకు నీరిచ్చి రైతులను ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమం లో సిపిఐ తాలూకా కార్యదర్శి జె మల్లికార్జున, వ్యవసాయ సంఘము జిల్లా కమిటీ సభ్యులు పెరుగు సంగప్ప ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షులు పార్వతి ప్రసాద్, సీనియర్ నాయకులు ముట్టాల శ్రీరాములు, రమణప్ప,రైతు సంఘము ఆర్గనైజంగ్ సెక్రటరీ మంచి నీళ్ళ వరప్రసాద్, వ్యవసాయ కార్మిక సంఘము తాలూకా కార్యదర్శి మాలరాయుడు, నాయకులు మంచి నీళ్ల రవి కుమార్ పాల్గొన్నారు.

# మెగా రక్తదాన శిబిరానికి విశేష స్పందన

యాడికి, మేజర్ న్యూస్ : మండల కేంద్రం శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయం సమీపమున మంగళవారం నిర్వాహకులు ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించింది. అక్టోబర్ 1 జాతీయ రక్తదాతల దినోత్సవమును పురస్కరించుకొని, యాడికి మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్, ఓ విలేఖరి సామాజిక కార్యకర్త సహకారంతో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేసినట్లు విలేఖరి ఆలూరు చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. ఈ రక్తదాన శిబిరంలో మొత్తం 88 యూనిట్ల రక్తాన్ని సేకరించామని భారీ ఎత్తున స్పందన లభించినందుకు రక్త దాతలు అందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని యాడికి మే ఐ హెల్ప్ ఫౌండేషన్ ప్రెసిడెంట్ బండారు బాలకృష్ణ తెలిపారు. ఈ రక్తదాన కార్యక్రమంలో సేకరించిన రక్తాన్ని 30% యూనిట్ లని అనంతపురం ప్రభుత్వ బ్లడ్ బ్యాంకుకు అందజేయబడుతుందని సేవా బ్లడ్ సెంటర్ తాడిపత్రి పేరి అశోక్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమ నిర్వహణకు 5వేల రూపాయలు నేతిబొట్టు కుళ్ళాయమ్మ జ్ఞాపకార్థంగా ఆమె బంధువులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పెనుగొండ శివకుమార్, సిబ్బంది పేరి విజయ్ కుమార్, పవన్ కుమార్, పేరి అశోక్ కుమార్, సుమిత్ర, స్వప్న, మహేంద్ర, గుత్తి విలేఖరి కాయపాటి నరేష్ యాదవ్, చందగాని ధృవ నారాయణ, బడిగించల వేణు, సాయివరపు నాగరాజు, చింతా నరసింహ, సిద్ధపటం తిరుమలరెడ్డి,మెటికల చెన్నయ్య, సాకరే శంకరప్ప, గాంధీజీ స్కూల్ రామ మోహన్, కావలి సుధాకర్ (వెంకటాంపల్లి) వేడుకాపుర ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# లేపాక్షిలో సజావుగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ



హిందూపురం మేజర్ న్యూస్: నియోజకవర్గ పరిధిలోని లేపాక్షి మండల కేంద్రంలోని స్థానిక లేపాక్షి గ్రామంలో మంగళవారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమం సజావుగా సాగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సూచన మేరకు లేపాక్షి సీనియర్ టిడిపి నాయకుడు ఆర్ సూర్య ప్రకాష్ సచివాల సిబ్బందితో కలిసి ఉదయం నుండి సాయంత్రం వరకు వృద్ధాప్య, వితంతు, వికలాంగ పెన్షన్ లబ్ధిదారులకు పెన్షన్ నగదును అందజేశారు. ప్రభుత్వం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం కింద వృద్ధులకు వితంతువులకు నెల నెల 4000 వేల రూపాయలు, వికలాంగులకు 6వేలు అందిస్తుండడం నిరుపేదలకు ఎంతగానో ఆదు కుంటుందని టిడిపి నాయకుడు సూర్య ప్రకాష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాల సిబ్బంది, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# స్మశాన వాటికలో పెరిగిన కంపచెట్లను తొలగించండి

## కమిషనర్ రంగస్వామి కు వినతి పత్రం అందచేసిన కౌన్సిలర్ సుభద్ర నాగేంద్ర.

మడకశిర, మేజర్, న్యూస్: నగర పంచాయతీ పరిధిలో ని పెనుగొండ రోడ్డు ఆర్టిసి బస్టాండ్ సమీపంలో ఎస్సీ స్మశాన వాటికలో పెరిగిన కంపచెట్లను తొలగించి శుభ్రం చేయించాలని



సోమవారం కౌన్సిలర్ సుభద్ర నాగేంద్ర కమిషనర్ రంగస్వామికి వినతి పత్రం అందజేశారు .స్మశాన వాటికలో విపరీతంగా కంపచెట్లు పెరగడంతో సమాధుల వద్దకు వెళ్లడానికి ఇబ్బందిగా ఉందని వినతిపత్రంలో పేర్కొన్నారు .ఈనెల 12న విజయదశమి సందర్భంగా పెద్దల పండుగ జరుపుకుంటారని ఆ సమయంలో స్మశాన వాటికలో సమాధుల వద్ద వారి కుటుంబ సభ్యులు పూజలు నిర్వహించుకోవడానికిఇబ్బంది లేకుండా పెరిగిన కంపచెట్లను తొలగించాలని విజ్ఞప్తి చేశారు .కంపచెట్లు తొలగించేందుకుచర్యలు తీసుకుంటామని కమిషనర్ హామీ ఇచ్చారు.

# చెకుముకి పరీక్షలో ఆదర్శ పాఠశాల విద్యార్థులు జిల్లా స్థాయికి ఎంపిక

చిలమత్తూరు, మేజర్ న్యూస్ : మండల స్థాయిలో జన విజ్ఞాన వేదిక వారు నిర్వహించిన చెకుముకి పరీక్షలో సి చెర్లోపల్లి ఆదర్శ పాఠశాల విధ్యార్థులు హేమలత, దీక్షిత, వినమ్రా లు జిల్లా స్థాయిలో ఎంపిక అయ్యారని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ అశోక్ నాయక్ అన్నారు. అనంతరం ఈ విధ్యార్థులను ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.



# సత్యసాయిబాబా దీవెనలతో ప్రతి పేదవాడికి ఉచిత వైద్యం – ఎమ్మెల్యే

పుట్టపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ : శ్రీ భగవాన్ సత్యసాయిబాబా ఆశీస్సులతో ప్రతి ఒక్క పేదకు ఉచితంగా మెరుగై న వైద్య సేవలు అందిస్తోంది అన్నారు. పుట్టపర్తి నియోజకవర్గంలో సత్యసాయి బాబా ఉండడం వల్ల ఈ ప్రాంత ప్రజలు చేసుకున్న పుణ్య ఫలితమే అన్నారు. ఎంతో ఖరీదైన వైద్య సేవలను గ్రామ స్థాయికి తీసుకొచ్చి నిరుపేదలకు అందిస్తున్న సత్యసాయి ట్రస్టు సభ్యులను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అభినందించారు. ప్రతి ఒక్కరూ వీటిని సద్వినియోగం చేసుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ టీడీపీ నాయకులు మండల కన్వీనర్ విజయ కుమార్, టీడీపీ నాయకులు ఆదినారాయణ రెడ్డి, మాజీ ఎంపిపి శ్రీరామ రెడ్డి, బోమ్మయ్య, గంగిరెడ్డి, దేవా ప్రభుత్వ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు వెంకటేష్, ఉపాధ్యాయుడు నర్సిరెడ్డి, సత్యసాయి ట్రస్టు సభ్యులు ఆంజనేయులు, సత్యసాయి టస్ట్ సభ్యులు, వైద్యులు తదితరులు పాల్గొన్నారు.



# సత్యసాయి జిల్లాలో క్రికెట్ సబ్ సెంటర్ ఏర్పాటు చేస్తాం..

## – ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు కేశినేని శివనాద్..

పుట్టపర్తి మేజర్ న్యూస్: శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రంలో త్వరలో క్రికెట్ సబ్ సెంటర్ ఏర్పాటు చేస్తామని ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు కేశినేని శివనాద్ పేర్కొన్నారు. మంగళవారం విజయవాడలోని ఎంపీ కార్యాలయంలో శివనాథ్ ను కొత్తచెరువు క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు, జేసాప్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్ కలిశారు. శ్రీ సత్యసాయి జిల్లాలో క్రీడాకారులలో ప్రతిభ ఉన్నా మౌలిక వసతులు సరిగాలేవని అందువల్ల ప్రతిభ ఉన్న క్రీడాకారులకు సహకారం లభించలేదని వివరించారు. సత్యసాయి జిల్లా కేంద్రంలో క్రికెట్ సబ్ సెంటర్ ఏర్పాటు చేస్తే క్రికెట్ క్రీడాకారులకు ప్రోత్సాహం లభిస్తుందని, సత్యసాయి జిల్లా కేంద్రంలో క్రికెట్ సబ్ సెంటర్ ఏర్పాటు చేయాలని కేసినేని శివనాథ్ ను కోరారు.దీనిపై స్పందించిన ఆయన అతి త్వరలో సత్యసాయి జిల్లా కేంద్రంలో సబ్ సెంటర్ ఏర్పాటు చేస్తామని భరోసా ఇచ్చారు.ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్



ఇన్ఫ్రాస్ట్రక్చర్ కమిటీ సత్యసాయి జిల్లాలో పర్యటించి క్రికెట్ సబ్ సెంటర్ కు అనువైన ప్రదేశాన్ని చూడాలని ఆదేశించారు. త్వరలో ఇన్ఫ్రాస్ట్రక్చర్ కమిటీ బృందం సత్యసాయి జిల్లాలో పర్యటిస్తుందని విజయ్ కుమార్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు కేశినేని శివనాద్ ను జేసాప్ రాష్ట్ర అధ్యక్ష,ప్రధాన కార్యదర్శి లు రత్నాకర్, విజయ్ కుమార్ లు సత్కరించి మెమెంటో అందించారు.సత్య సాయి జిల్లాలో క్రికెట్ సబ్ సెంటర్ కు ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ సానుకూలంగా స్పందించడం తో సత్య సాయి జిల్లా క్రికెట్ క్రీడాకారులు పెద్ద ఎత్తున హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ప్రైవేట్ రంగాల్లో రిజర్వేషన్లు అమలు చేయాలి

## – ఎస్సీ,ఎస్టీ సంఘాల జేఏసీ..సాకే హరి

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : దేశ వ్యాప్తంగా ప్రభుత్వ సంస్థలన్నీ ప్రైవేట్ రంగాలుగా మారిపోతున్న తరుణంలో పేద వర్గాలకు తీవ్ర అన్యాయం జరుగుతుం దని ఎస్సీ,ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సాకే హరి అన్నారు. మంగళవారం నగరంలోని జేఏసీ కార్యాలయంలో ప్రైవేట్ రంగాల్లో రిజర్వేషన్లు అమలు చేయాలని విలేకరుల సమావేశం సాకే హరి ఏర్పాటు చేశారు. దేశంలో సామాజికంగా,ఆర్థికంగా,విద్య పరంగా వెనకబడిన దళితులు, మైనార్టీలు, మహిళలు, వెనుకబడిన వర్గాలు రిజర్వేషన్ల హక్కుల్ని కోల్పోతున్నారని ఇదంతా దేశంలోని పాలకవర్గాల అంతర్లీన కుట్ర పన్నుతున్నారని ఆరోపించారు. అలాగే ప్రైవేట్ రంగాల్లో రిజర్వేషన్ల కొరకై పార్లమెంటులో చట్టం చేయాలని పెద్ద ఎత్తున చేస్తున్న ఉద్యమానికి అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.సమావేశంలో జేఏసీ నాయకులు నాగేష్.శ్రీరాములు. రామకృష్ణ.సంజయ్. రమేష్.శ్రీనివాసులు. నాగప్ప. వెంకటేష్ల దితరులు పాల్గొన్నారు.



# జిల్లా స్థాయి చెకుముకి పోటీలకు ఎంజెపి గురుకుల విద్యార్థులు ఎంపిక

డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని ఉన్నా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రామాం జనమ్మ సహకారంతో పాఠశాల సీనియర్ సహాయకులు సైన్స్ ఉపాధ్యాయులు నాగరాజు తెలుగు పాఠశాల సహాయకులు ఉరుకుందప్ప, యుటిఎఫ్ మండల నాయ కులు అధ్యక్షులు ఆర్ ,మోహన్ బాబు ప్రధాన కార్యదర్శి, జి .రామాంజనేయులు ఆధ్వర్యం లో మంగళవారం నాడు మండల స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు నిర్వహించడం జరిగింది. ఈ చెకుముకి సైన్స్ పరీక్షల్లో ప్రతిభ కనబరచిన మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల విద్యార్థుల టీం ప్రథమ స్థానంలో నిలిచి అక్టోబర్ 27వ తారీకు జరిగే జిల్లా సైన్స్ చెకుముకి పరీక్షకు ఎంపికైనట్లు యుటిఎఫ్ నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మహాత్మ జ్యోతిరావు పూలే పాఠశాల యాజమాన్యానికి , ఎంపికైన విద్యార్థులకు ,ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా డి.హిరేహల్ ఉన్నత పాఠశాల సీనియర్ సహాయకులు నాగరా మడినహళ్లి పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు నాగరాజు, శ్రీనివాసులు,, సీనియర్ ఉపాధ్యాయులు వెంకోబ్ రావు మాట్లాడుతూ జన విజ్ఞాన వేదిక ద్వారా జరిగే సైన్స్ పరీక్షల ద్వారా, విద్యార్థుల్లో సైన్స్ పట్ల అభిరుచి తో పాటు శాస్త్రీయ దృక్పథం పెంపొందించుకుంటారని ,పోటీ పరీక్షలు ద్వారా విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకమైన నైపుణ్యాలు పెంపొందించడానికి, జనరల్ నాలెడ్జ్, మరియు కరెంట్ అఫైర్స్ విభాగాల్లో విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడానికి,ఈ పోటీ పరీక్షలకు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగ పడతాయని, వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు .పాఠశాల స్థాయిలో ఎంపిక కాబడిన పాఠశాల టీం ఒకరికొకరు ఆలోచన లు పంచుకొని చర్చించుకుని సమాధానాలు కనిపెట్టే విధంగా ప్రశ్నాపత్రం ఉండడం వలన విద్యార్థుల్లో ఉత్సాహాన్ని ,ఆనందాన్ని కలిగించదానికి పోటీ పరీక్షల్లో పాల్గొనడానికి, విద్యార్థుల్లో ప్రేరణ కలిగించడానికి ఈ చెకుముకి పరీక్ష ఎంతగానో ఉపయోగపడు తుందని సీనియర్ ఉపాధ్యాయులు వెంకొబ్ రావు తెలిపారు .ఈ పోటీ పరీక్షలకు మండలంలోని జిల్లా పరిషత్ హై స్కూల్స్, తరుపున డి .హీరేహల్ విద్యార్థుల టీం జడ్.పి.హెచ్.ఎస్ హెచ్, సిద్దాపురం విద్యార్థులు టీం. జడ్.పి.హెచ్.ఎస్ పులకుర్తి పాఠశాల టీం, జడ్.పి.హెచ్.ఎస్ సోమలాపు రం పాఠశాల టీం, జడ్.పి.హెచ్.ఎస్ మడినహళ్లి పాఠశాల, విద్యార్థుల టీం, మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయిని, ముత్త మల్, వేనమ్మ, తెలుగు పాఠశాల సహాయకులు జయరాం, గారు పీఈటీలు , బాధనహల్ అశోక్ ,యోగేష్,దుర్గేష్, విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు



# విద్యార్థులు ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలి

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : విద్యార్థులు ఇప్పటినుంచే ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలని అప్పుడే మూఢనమ్మకాలకు అవకాశం లేని శాస్త్రీయ సమాజాన్ని నిర్మించుకోవచ్చని జెవివి నగర గౌరవ అధ్యక్షురాలు డా.పి.ప్రసూన తెలియజేశారు. జనవిజ్ఞాన వేదిక నగర కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక కెఎస్ఆర్ గర్ల్స్ హైస్కూల్లో మండల స్థాయి చెకుముకి సైన్సు సంబరాలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రధాన వక్తగా హాజరైన ఆమె మాట్లాడుతూ ఈ ప్రపంచం మొత్తం సైన్స్ చుట్టే తిరుగుతుందని శాస్త్రీయ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకున్న దేశాలే బాగా అభివృద్ధి చెందాయని, విద్యార్థులు ప్రతి ఒక్కరు తమలో తాముగా ఎందుకు,ఏమిటి,ఎలా అనేటువంటి ప్రశ్నలు వేసుకోవాలని అప్పుడే మీకు సరైనటువంటి సమాధానం దొరుకుతుందని ఆమె తెలిపారు. ముఖ్యఅతిథిగా హాజరైన కెఎస్ఆర్ గర్ల్స్ హై స్కూల్ హెడ్ మాస్టర్ జి.నారాయణ చేతులమీదుగా ప్రశ్నాపత్రాన్ని ఆవిష్కరించినట్లు చెకుముకి నగర కన్వీనర్ రామకృష్ణ తెలియజేశారు. మండల స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలకు అనంతపురం నగరంలోని 36 స్కూల్స్ నుండి విద్యార్థులు పాల్గొన్నారని ఆయన అన్నారు. ఎస్.గాంగేనాయక్ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ఎం. అరుణకుమారి,అంజాద్ వలి జెవివి నగర అధ్యక్షులు రామిరెడ్డి నగర నాయకులు లక్ష్మీనారాయణ, తిరుపాలు, ప్రసాద్ రెడ్డి,ప్రసాద్,తిప్పేస్వామి,బాబ్జాన్ పాల్గొన్నారు.

## కలెక్టర్ ,ఎస్పీ లను కలిసిన లేపాక్షి ఆలయ చైర్మన్

హిందూపురం మేజర్ న్యూస్: లేపాక్షి మండలంలో ప్రపంచ ప్రసిద్ధి గాంచిన పర్యాటక కేంద్రం, శిల్పకళానిధి శ్రీ దుర్గా వీరభద్ర స్వామి ఆలయం లో అత్యంత వైభవంగా నిర్వహిస్తున్న శరన్నవరాత్రుల కు నిత్యం ఆలయ అభివృద్ధి ఇదేయంగా ముందుకు సాగుతున్న సమాజ సేవకులు, ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ కరణం రమా నందన్ , గ్రామ, మండల స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు పలువురు అధికారులను, ప్రముఖులను తానే స్వయంగా వెళ్లి ఆహ్వానించడం జరుగుతోంది. ఈ నేపథ్యంలో మంగళవారం శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్ టిఎన్ చేతన్ అదేవిధంగా ఎస్పి వి.రత్న లను మర్యాద పూర్వకంగా కలిసి, విజయదశమి పండుగ పురస్కరించుకొని లేపాక్షి ఆలయంలో నిర్వహిస్తున్న శరన్నవరాత్రుల లో ఆలయంలో నిర్వహించే ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పాల్గొనాలని సవినయంగా ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా వారికి కరపత్రాలను అందజేసి లేపాక్షి ఆలయానికి విచ్చేయాలని ఆ దుర్గా వీరభద్రేశ్వర స్వామి కృపకు పాత్రులు కావాలని ఆయన వారిని ఆహ్వానించడం జరిగింది.






## పెన్షన్ పంపిణీ చేసిన కౌన్సిలర్ కొత్తపల్లి మల్లికార్జున



తాడిపత్రి మేజర్ న్యూస్:తాడిపత్రి పట్టణంలో ని 30 వార్డ్ లో టిడిపి కౌన్సిలర్ కొత్తపల్లి మల్లికార్జున మంగళవారం పెన్షన్ పంపిణీ కార్యక్రమం లోపెన్షన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఎమ్మెల్యే జెసి అస్మిత్ రెడ్డి ఆదేశాల మేరకు అధికారులతో కలిసి వార్డులో ఇంటింటికి తిరుగుతూ లబ్ధిదారులకు పెన్షన్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ అధికారులు, మున్సిపల్ అధికారులు, టిడిపి నాయకులు, పాల్గొన్నారు.




## శ్రీ బాలాజీ పీ.జీ. కళాశాలలో 24/7 ఏఐ వారి ప్రాంగణ నియామకాలు

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం రుద్రంపేట బైపాస్ ఆలమూరు రోడ్ శ్రీ బాలాజీ ఎం.సి.ఏ కళాశాల నందు 24/7 ఏ ఐ వారు వాయిస్ అండ్ నాస్ వాయిస్ స్థానానికి గాను ప్రాంగణ నియామకాలు నిర్వహించారు. ఈ ప్రాంగణ నియామకాల్లో విద్యార్థులను ఆప్టిట్యూడ్ టెస్ట్ గ్రూప్ డిస్కషన్ హెచ్ఆర్ రౌండ్ ద్వారా ఎంపిక చేయడం జరిగింది. ఇందులో దాదాపు 200 మంది విద్యార్థులు పాల్గొనగా 15 మంది ఎంపికయ్యారు. వీరిని బెంగుళూరు లో పని చేయడానికి ఎంపికచేయడం జరిగింది.

ఎంపికైన విద్యార్థులను కళాశాల చైర్మన్ శ్రీ పల్లె కృష్ణ కిషోర్, డైరెక్టర్ పల్లె సింధూర రెడ్డి, ప్రిన్సిపాల్ డా.సి. మన్మథేశ్వర రెడ్డి అభినందించారు. కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. విద్యార్థులు ఇలాంటి అవకాశాన్ని సద్వినియోగించుకోవాలని అప్పుడే భవిష్యత్తులో మరిన్ని అవకాశాలు అందిపుచ్చుకోగలరని తెలియజేసారు. కార్యక్రమంలో పాల్గొన్న కళాశాల చైర్మన్ పల్లె కృష్ణ కిషోర్ మాట్లాడుతూ తమ కళాశాలలో విద్యార్థులకు విశాలమైన తరగతి గదులు, అనుభవజ్ఞులైన అధ్యాపకులు, ఈ-క్లాస్ రూమ్స్, కంప్యూటర్ లాబొరేటరీలు, లైబ్రరీ వంటి మౌలిక సదుపాయాలు ఎక్కడా లేని విధంగా ఏర్పాటు చేయడం జరిగిందని, విద్యార్థులు వీటిని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేసారు. కార్యక్రమంలో ప్రత్యేకాధికారి శ్రీనివాసులు రెడ్డి, యాజమాన్య ప్రతినిధి శ్రీకాంత్ రెడ్డి, ఎం.సి.ఏ. విభాగాధిపతి కబీర్ బాషా, ఎం.బి.ఏ. విభాగాధిపతి సర్ఫరాజ్ రహీమ్, పరిపాలనాధికారి ధనుంజయ రెడ్డి, అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా నలుగురికి ఆర్థిక సహాయం



పుట్టపర్తి మేజర్ న్యూస్: పుట్టపర్తి నియోజకవర్గం లో పలు రకాల జబ్బులతో బాధపడుతూ కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందిన పలువురికి పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయం అందజేశారు. ఓబుల దేవర చెరువు మండలంలోని కుసుమవారిపల్లికి చెందిన చారుపల్లి బాగ్యశ్రీ కి రూ.1,00,783 ,వీరఓబునపల్లి కి చెందిన భారతికి రూ.82,935 , పెద్దకమ్మవారిపల్లికి చెందిన వెంకటరాముడు రూ. 63,726, సుబ్బరాయనిపల్లికి చెందిన పవన్ కుమార్ కు 3700 లు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా నలుగురికి రూ.2,51,145లు ఎమ్మెల్యే పల్లె సింధూర , మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు.

## క్రీడాకారులకు దుస్తుల పంపిణీ

డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని ఉన్నా కేజీబీవీ విద్యాలయ విద్యార్థులకు క్రీడల్లో పాల్గొనే క్రీడాకారులకు తమ వంతు సహకారంగా తెదేపా జిల్లా ఉపాధ్యక్షుడు నాగలి రాజు దంపతులు ఔద్ధార్యం చాటుకున్నారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ పుష్పావతి, కేజీబీ విద్యాలయ ఎస్ ఓ శిల్ప కు క్రీడాకారుల టీ షర్టు, షార్ట్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఓ శిల్ప జిల్లా ఉపాధ్యక్షుడు నాగలి రాజ దంపతులను అభినందించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బోరగుండా తిప్పేస్వామి, కేజీబీవీ బోధన సిబ్బంది సురేఖ, పద్మజ, గిరిజ, తార దేవి, సురేఖ, పీఈటీ సద్ది గడ్డి కేశమ్మ పాల్గొన్నారు.



## గతంలో ఎన్టీఆర్ గృహ నిర్మాణ లబ్ధిదారులకు
# ఆగిపోయిన బిల్లుల వివరాల సేకరణ

**హిందూపురం మేజర్ న్యూస్:** లేపాక్షి మండలం పులమతి పంచాయతీ పి.సడ్లపల్లిలో మండల హౌసింగ్ అధికారులు మంగళవారం హౌసింగ్ బెనిఫిషియర్ వెరిఫికేషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా 2016 నుండి 2019 వరకు తెలుగుదేశం ప్రభుత్వం ఆయాంలో పేదల పక్కా ఇల్లు ఎన్టీఆర్ హౌసింగ్ లబ్ధిదారులకు నిలిచిపోయిన హౌసింగ్ బిల్లులను వెరిఫికేషన్ నిర్వహించి లబ్ధిదారుల ఆధార్ కార్డు, బ్యాంకు వివరాలు సేకరించి వారి ఇంటి వద్ద ఆన్లైన్లో ఫోటోలను అప్లోడ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా తెలుగుదేశం నాయకులు లబ్ధిదారుల ప్రతి ఇంటికి వెళ్లి వారి వివరాలను అధికారులకు తెలియజేసి వారికి వెంటనే హౌసింగ్ బిల్ మంజూరు చేసే విధంగా చూడాలని విన్నవించారు. చాలామంది లబ్ధిదారులు వారి ఖాతాలకు మిగిలిన వాయిదా డబ్బులు పడకపోవడంతో ఐదేళ్లుగా ఇంటి పనులు సగంలోనే ఆపుకొని అదే గృహంలో నివసిస్తూ అనేక బాధలు పడుతున్నామని వాపోయారు. ఈ సందర్భంగా తెలుగుదేశం నాయకులు ప్రతి పేదవాడి ఇంటికి మంజూరైన నగదును ఒక్క రూపాయి కూడా నిలుపుదల లేకుండా వారి వారి ఖాతాల్లోకి వేయడమే మన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముఖ్య ఉద్దేశం అన్నారు. గత వైసిపి ప్రభుత్వంలో ఐదేళ్లుగా నిరుపేదలని చూడకుండా బిల్లులను నిలపవేసిన తీరును తీవ్రంగా ఖండించారు. తెలుగుదేశం హయాంలో



పార్టీలకు అతీతంగా ఇల్లు లేని ప్రతి ఒక్కరికి ఎన్టీఆర్ గృహ నిర్మాణం పథకం కింద పక్కా ఇంటిని మంజూరు చేయడం జరిగిందన్నారు. సగంలో నిలిపివేసుకుని ఎదురుచూస్తున్న పేదలు తెలుగుదేశం నాయకులకు చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞతలు తెలియజేశారు మా కష్టాలను గుర్తించి ఇప్పుడైనా మాకు మంజూరైన నగదును మా బ్యాంకు ఖాతాలోకి వేస్తున్నందుకు చాలా ధన్యవాదాలు అన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ వర్కింగ్ ఇన్స్పెక్టర్ నరేష్, డీఈవో శోభారాణి, మాజీ సర్పంచ్ కోటిపన్న, తెలుగుదేశం నాయకులు అశ్వర్థ నారాయణ, కే. రవీంద్ర కుమార్ ,శివానంద, నరేష్, బాబావలి తదితరులు పాల్గొన్నారు.

# డిసిఓ బదిలీపై సొసైటీ సెక్రటరీ, కలెక్టర్‌కు కృతజ్ఞతలు

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** అంబేద్కర్ గురుకుల పాఠశాలల ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ ఏ మురళీకృష్ణను రాష్ట్ర సొసైటీ కార్యాలయానికి బదిలీ చేస్తూ సొసైటీ సెక్రటరీ ఉత్తర్వులు జారీ చేయడంపై ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కేపీ నారాయణస్వామి, ఎమ్మెస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు నగేష్ లు రాష్ట్ర అంబేద్కర్ గురుకుల సొసైటీ సెక్రటరీ ప్రసన్న వెంకటేష్, జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు. మంగళవారం నగరంలో వారు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కె.పి నారాయణస్వామి, నగేష్ మాట్లాడుతూ డిసిఒ మురళీకృష్ణ పై వ్యక్తిగతంగా ఎలాంటి ద్వేషము లేదని, ఆయన అడ్మిషన్ల భర్తీలో అనుసరించిన విధానం, దళిత సంఘాలు సీట్ల అమ్ముకుంటున్నారని ఉన్నతాధికారులకు దుష్ప్రచారం చేయడం, కార్యాలయానికి వెళితే సంఘాలు కానీ, తల్లిదండ్రులు కానీ సరైన సమాధానాలు ఇవ్వకపోవడం, ఫోన్లు చేస్తే కనీసం స్పందించకపోవడం, ఫోన్ నెంబర్లు బ్లాక్ లో పెట్టడం ప్రశ్నిస్తే బెదిరింపు ప్రకటనలు ఇవ్వడం ఎంతో బాధాకరమన్నారు. సీట్ల భర్తీలో



కూడా మెరిట్ విద్యార్థులకు అన్యాయం చేసి తక్కువ మార్కులు వచ్చిన విద్యార్థులు సీట్లు కేటాయించిన, డిసిఓ మాత్రం మెరిట్, పాదర్శకంగా సీట్లు కేటాయింపు జరిగిందని ప్రకటనలు ఇచ్చి గొప్పలు చెప్పుకున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో దళిత విద్యార్థి నాయకుడు మారుతి , తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు వెంటనే పట్టాలు మంజూరు చేయండి..

### – సిపిఐ ఆధ్వర్యంలో తాసిల్దార్ వినతి..

హిందూపురం మేజర్ న్యూస్:-పేదలకు ఇంటి పట్టాలు మంజూరు చేయాలని రెవెన్యూ కార్యాలయం చుట్టూ చుట్టూ అనేకసార్లు తిరిగిన న్యాయం జరగలేదని సిపిఐ కార్యదర్శి శివప్ప ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం ఉదయం లేపాక్షి తహసీల్దార్ కార్యాలయంలో సిపిఐ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో తాసిల్దార్ సౌజన్య లక్ష్మికి ఇంటి పట్టాలు మంజూరు చేయాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు తాసిల్దార్ తో మాట్లాడుతూ 1954లో తాత్కాలిక పట్టాను అధికారులు అందజేశారని ఆ భూమి అన్యాయకాంతమైతే 2013లో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో నిరుపేదలు గుడిసెలు వేసుకొని కాలక్రమేన ప్రస్తుతం గృహాలు ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. లేపాక్షి లోని పిల్లిగుండ్ల కాలనీ సర్వేనెంబర్455-2 కు చెందిన 1.5 ఎకరాల భూమి విషయంలో అక్రమ రిజిస్ట్రేషన్ తో పాటు గత తాసిల్దార్ ద్వారా రియల్ ఎస్టేట్ వ్యక్తులు పాసు పుస్తకాలు పొందడంపై హైకోర్టులో వ్యాజ్యం జరుగుతుందన్నారు .అయితే ఎన్నిసార్లు కార్యాలయాలు చుట్టూ తిరిగిన పేదల కాళ్లు అరిగిపోతున్నాయి గాని అధికారులు మాత్రం పట్టాలి ఇవ్వలేదని తెలియజేశారు. ఇప్పటికైనా



కాలనీ పరిశీలించి గృహాలు నిర్మించుకొని జీవనం చేస్తున్న పేదలకు పట్టాలు మంజూరు చేయాలని ఆయన కోరారు. లేని పక్షంలో న్యాయపోరాటానికి సిద్ధమవుతామన్నారు. దీనిపై స్పందించిన తహసిల్దార్ కాలనీ పరిశీలించి కచ్చితంగా న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా అక్కడే ఉన్న తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ జయప్ప ,మాజీ ఎంపీపీ ఆనంద్ కుమార్ లు పేదలకు ఇంటి పట్టాలని మంజూరు చేయాలని తాసిల్దార్ ను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు నారాయణరెడ్డి, సహాయ కార్యదర్శి గౌతమ్ కుమార్, గుల్జర్, కాలనీవాసులు పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనం అదుపుతప్పి బోల్తా.. దంపతులకు గాయాలు

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : బుక్కరాయశముద్రం మండల పరిధిలోని రెడ్డిపల్లి వద్ద ద్విచక్ర వాహనం అదుపుతప్పి బోల్తా పడి నగరంలోని రామ్ నగర్ కు చెందిన దంపతులు అన్వర్ జుబేదా లకు తీవ్ర గాయాలయ్యాయి. రాంనగర్ కు చెందిన దంపతులు కొర్రపాడు ల అందిస్తున్న పెన్షన్ తీసుకునేందుకు గ్రామానికి వెళ్లి తిరిగి వస్తుండగా ద్విచక్ర వాహనం అదుపు తప్పి బోల్తాపడడంతో ఈ ప్రమాదం జరిగింది.

ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వారిని అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తరలించారు. వారిద్దరి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు.

# పింఛన్ సొమ్ము పెంపుతో వృద్ధుల్లో సంతోషం

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :**నగరంలోని పదవ డివిజన్ పరిధిలో పింఛన్ల పంపిణిలో రాష్ట్ర పద్మశాలీయుల సంక్షేమ,అభివృద్ధి కార్పొరేషన్ సభ్యులు పోతుల లక్ష్మినరసింహులు పాల్గొని వృద్ధులకు పింఛన్ సొమ్మును పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన పింఛన్‌దారులను సన్మానించారు. అనంతరం స్థానిక సమస్యలు ఏవైనా ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. వాటి పరిష్కారం కోసం కృషి చేస్తామని అన్నారు. కూటమి ప్రభుత్వం అన్ని వర్గాల వారికి మంచి చేస్తున్నదని కొనియాడారు. పోతుల లక్ష్మి నరసింహులుకు పెన్షన్ దారులు ఆశీస్సులు అందిస్తూ, మునుముందు ఇంకా ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆశీర్వాదం అందించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ ఉద్యోగులు ములకేశ్ , మదన్ , దేవరకొండ లోకేశ్ తదితరులు పాల్గొన్నారు.

# 90శాతం సబ్సిడీతో పప్పుశనగ పంపిణీ చేయాలి

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** రబీ సీజన్ ప్రారంభమైనందున రైతులకు 90శాతం సబ్సిడితో పప్పుశెనగ పంపిణి చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఎపి రైతుసంఘం జిల్లా అధ్యక్షులు తరిమెల నాగరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ చంద్రశేఖర్ రెడ్డిలు మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. 2023 రబీలో అతివృష్టి అనావృష్టి కారణంగా సాగు చేసిన పంటలు పూర్తిగా నష్టపోవడం జరిగిందని, కనీసం పెట్టిన పెట్టుబడి కూడా రాక పోవడంతో రైతులు అప్పులో కూరుకుపోయిందన్నారు. ప్రభుత్వం 2024 రబీ లో పప్పు శనగ 25 శాతం సబ్సిడీ ఇస్తామని ప్రకటించడం వల్ల రైతులకు ఎలాంటి ప్రయోజనం ఉండదని, పప్పు శనగ బయట మార్కెట్లో రూ. 7000 నుండి రూ.7300 వరకు ఉందని కానీ ప్రభుత్వం రూ. 9400 ధర నిర్ణయించి 25శాతం సబ్సిడీ ఇస్తామనడం రైతులకు తీవ్ర అన్యాయం చేయడమే అన్నారు. గతంలో 40 శాతం సబ్సిడీ పంపిణీ చేయడం జరిగిందని, రైతులు పంటలుసాగు చేయాలంటే ప్రభుత్వం ప్రకటించిన 25 శాతం సబ్సిడీ సవరించి 90 శాతం సబ్సిడీ తో ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.

# రోడ్డు ప్రమాదంలో పలువురికి గాయాలు

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగర పరిధిలోని కళ్యాణదుర్గం బైపాస్ రోడ్డులో జరిగిన రోడ్డు ప్రమాదంలో పలువురికి గాయాలయ్యాయి. మైలవరం ఉదయం కళ్యాణదుర్గం బైపాస్ రోడ్డులో ఆటో ద్విచక్ర వాహనం మరో ఆటో ఢీకొన్న సంఘటనలో ముగ్గురికి గాయాలయ్యాయి. ఈ ప్రమాదంలో హనుమంత రాయుడు, శర్మాస్, ధన అనే ముగ్గురికి గాయాలైనట్లు పోలీసులు తెలిపారు. గాయపడిన వారిని అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# శ్రీ చైతన్యలో ముందస్తు దసరా సంబరాలు...



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** అనంతపురం కోర్ట్ రోడ్ లోని శ్రీ చైతన్య పాఠశాలలో దసరా వేడుకలను ఏజీఎం సుబ్బారెడ్డి ప్రారంభించారు. అమ్మవారికి కొబ్బరికాయ కొట్టి పూజ కార్యక్రమాలు ప్రారంభించారు. విద్యార్థులకు దసరా పండుగ ప్రాముఖ్యతను ఈ విధంగా తెలియజేశారు దసరా అనేది హిందువుల యొక్క ముఖ్యమైన పండుగ శరదృతువులో ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి నుండి ఆశ్వయుజ శుద్ధ నవమి వరకు అమ్మవారిని వివిధ రకాల రూపాలతో అమ్మవారిని పూజిస్తారు మొదటి మూడు రోజులు పార్వతీ దేవిని తర్వాత మూడు రోజులు లక్ష్మీదేవి మరియు సరస్వతి దేవి రూపాలతో అలంకరిస్తారు వీటినే మనము శరన్నవరాత్రులని కూడా పిలుస్తాము. ఈ పండుగకు బొమ్మల కొలువు పెట్టడం ఆనవాయితీ. తెలంగాణలో 10 రోజులు బతుకమ్మ ఆడుతారు. ఈ రోజున మనము జమ్మి చెట్టును కూడా పూజిస్తాము ఎందుకంటే పాండవులు వనవాసం వెళ్తూ తమ ఆయుధాలను ఈ వృక్షంలోనే దాచి వెళ్లారు ముఖ్యంగా రాముడు రావణునిపై గెలిచాడు అంటే చెడుపై మంచి గెలిచిందని అర్థం జగన్మాత మహిషాసురునితో యుద్ధం చేసి గెలిచిన సందర్భంగా పదవ రోజున మనము దసరా జరుపుకుంటాము కాబట్టి పిల్లలు మీరు కూడా చెడు పనులకు పోకుండా మంచి పనుల పై దృష్టి సారించాలని తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తబస్సు%శీ% ఏవో గోపాల్ అకాడమీ కోఆర్డినేటర్ ఇర్షాద్ డీన్ లు అప్పలనాయుడు సిరాజుద్దీన్ ప్రైమరీ ప్రీ ప్రైమరీ ఇన్చార్జులు భారతి, మంజుల విద్యార్థులు, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో 33వ వార్డు కౌన్సిలర్

తాడిపత్రి మేజర్ న్యూస్: తాడిపత్రి పట్టణవ్యాప్తంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు కార్యక్రమం మంగళవారం ఉదయం 6 గంటల నుంచి ప్రారంభించారు. ఇందులో భాగంగా పట్టణంలోని నందలపాడు 33వార్డు లో ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి ఆదేశాల మేరకు టిడిపి కౌన్సిలర్ విజయ్ కుమార్ అధికారులతో కలిసి లబ్ధిదారులకు పెన్షన్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ అడ్మిన్ నారాయణస్వామి, భాను, శిల్ప, మరియు మున్సిపల్ సిబ్బంది, టిడిపి నాయకులు పాల్గొన్నారు.



# 108 వాహనానికి రోడ్డు ప్రమాదం

## – నిద్రమత్తులో డ్రైవర్ – డివైడర్ను ఢీకొన్న వైనం – ఉన్నతాధికారుల నిర్లక్ష్యం

## – అత్యధిక పని గంటలే ప్రధాన కారణం అంటూ ఆరోపణలు

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** నగర శివారులోని పాపంపేట జాతీయ రహదారిపై నిద్రమత్తులో ఉన్న 108 వాహన డ్రైవర్ నిర్లక్ష్యంగా వాహనాన్ని నడపడంతో డివైడర్ను ఢీకొన్న సంఘటనలో పలువురికి గాయాలైన సంఘటన మంగళవారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. 24 గంటల పాటు డ్యూటీలను నిర్వహించేలా 108 నిర్వహకులు వారిపై ఒత్తిడి తెస్తుండడంతో ఇలాంటి రోడ్డు ప్రమాదాలు తరచూ చోటు చేసుకుంటున్నాయని తీవ్రస్థాయిలో విమర్శలు వినిపిస్తున్నాయి. 108 వాహనాలకు సంబంధించి కనీస పర్యవేక్షణ లేకపోవడం జిల్లాలో జిల్లా మేనేజర్ చుట్టపు చూపుకు కూడా రాకపోవడంతో ఇలాంటి దౌర్భాగ్య పరిస్థితి నెలకొంది అంటూ తీవ్ర స్థాయిలో విమర్శలు వినిపిస్తున్నాయి. గతంలోనూ ఇలాంటి నిర్లక్ష్య ధోరణి వల్ల ప్రాణాలను సైతం పోగొట్టుకున్న సంఘటనలు పెద్ద సంఖ్యలో ఉన్నాయి. ఈ అంశానికి సంబంధించి పుట్టు చప్పుడు కాకుండా ఎవరికి సమాచారం అందించకుండా మొత్తం వ్యవహారాన్ని తప్పు దోవ పట్టించేందుకు వారు రంగం సిద్ధం చేశారంటూ తీవ్రమైన విమర్శలు వినిపిస్తున్నాయి. నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో వెనుక భాగంలో ఉన్న 108 వాహనానికి సంబంధించి రోడ్డు ప్రమాదం చోటు చేసుకున్న నేపథ్యంలో దానికి సంబంధించిన వివరాలని ఎలాంటి వెల్లడించకుండా గుట్టుచప్పుడు కాకుండా వాటి సామాగ్రిని మరో వాహనానికి తగిలించి మొత్తం వ్యవహారాన్ని తప్పుదోవ పట్టించారని తీవ్రమైన విమర్శలు వినిపించాయి. సిబ్బంది తీవ్ర నిర్లక్ష్యం వహిస్తుండడంతో ఇలాంటి సంఘటనలు తరచూ చోటు చేసుకుంటున్నాయని విమర్శిస్తున్నారు. కనీస పర్యవేక్షణ లేకపోవడంతో ఇలాంటి దౌర్భాగ్యమైన పరిస్థితి నెలకొందని విమర్శలు




వినిపిస్తున్నాయి.

### అడ్రస్ లేని ఉన్నతాధికారి

ఆపదలో ఉన్నవారికి వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్రెడ్డి ఆనాడు ప్రజలకు సేవలందించాలనే ఉద్దేశంతో 108 కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఆనాటి నుంచి నేటి వరకు సేవలు అందించడమే ప్రధాన లక్ష్యంగా ఆయా ప్రభుత్వాలు కూడా వాటికి కృషి చేశాయి. కానీ ప్రస్తుతం ఉన్న సిబ్బంది నిర్లక్ష్య ధోరణి కారణంగా తరచూ ప్రమాదాలు చోటు చేసుకోవడం, ప్రజల ప్రాణాలతో చలగాటమాడడం వారికి ఆనవాయితీ గా మారింది. నిత్య పర్యవేక్షణ చేయాల్సిన సిబ్బంది కనీస విధులు నిర్వహించడం లేదని తీవ్ర స్థాయిలో విమర్శలు వినిపిస్తున్నాయి.



# ఫించన్ల పంపిణీ కార్యక్రమం

మడకశిర, మేజర్ న్యూస్: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎన్టీఆర్ భరోసా ఫించన్ లను లబ్దిదారులకు నగదును టీడీపీ నాయకులు అందచేశారు. మండల పరిధిలోని మరుపల్లి గ్రామంలో మంగళవారం పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో టిడిపి నాయకులు మాట్లాడుతూ,గత ప్రభుత్వం ఇచ్చిన 3000రూపాయల పింఛన్ ను 4000 చేసి ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పింఛన్దారులకు అండగా నిలబడి, వారి జీవితాలకు భరోసా కల్పించారని వారు తెలిపారు. రాష్ట్రంలో లోటు బడ్జెట్ ఉన్న ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి పింఛన్లను ప్రతినెల 1వ తేదీన లబ్ధిదారులకు అందిస్తున్నారని, అదేవిధంగా ఉద్యోగులకు ప్రతినెల సక్రమంగా జీతాలను వారి ఖాతాలలో జమ చేస్తున్న ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అని వారు తెలిపారు. ఈ కార్యక్రమం లో టిడిపి నాయకులు రామకిష్టప్ప,వెంకటాద్రి,శివప్ప,రంగస్వామి,గిరీష్,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# కటకంవారిపల్లిలో పొలం పిలుస్తోంది




గాండ్లపెంట,మేజర్ న్యూస్: రాష్ట్రవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి పొలం పిలుస్తోంది కార్యక్రమం మంగళవారం మండలంలోని కటకంవారిపల్లి,ఎర్రచేనుపల్లి గ్రామంలో రైతులకు శిక్షణ వరి పొలాల క్షేత్ర పరిశీ లనను వ్యవసాయ శాఖ అధికారులు నిర్వహించారు. ఇందులో భాగంగా వ్యవసాయ శాఖ అధికారులు మాట్లాడుతూ రైతులు వ్యవసాయంలో పాటించవలసిన మేలైన సాగు పద్ధతు లు గురించి ,తక్కువ ఖర్చుతో కూడిన, తక్కువ నీటి వినియోగంతో కూడిన పంటలను సాగు చేసే విధంగా సూచించారు. ప్రతి పంటకు విత్తన శుద్ధి కంచ పంట ఎర్ర పంటలను వేసుకోవాలి, అదేవిధంగా కంది పంట ప్రస్తుతం 60-70 రోజుల పండగ ఉన్నదని, వరిలో ఎక్కువగా నల్లి పురు గులు నష్టపరు స్తున్నాయని దీని నివారణ కొరకు ప్రోఫినో పాస్ ,ఓమైట్ మందులను పిచికారి చేయాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్సి ఏడిఏ సనావుల్లా, కదిరి ఏడిఏ సత్య నారాయణ, మండల వ్యవసాయ శాఖ అధికారిని బి .లక్ష్మీ ప్రియ, రైతు సేవ కేంద్రం సిబ్బంది , రైతులు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత

## – డిఎంహెచ్ఓ డాక్టర్.ఈ.బి.దేవి

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** జాతిపిత మహాత్మా గాంధీ జయంతి అక్టోబర్ రెండో తారీఖు సందర్భంగ స్వచ్ఛభారత్ కార్యక్రమం మహాత్ముని యొక్క ఆశయాలకు అనుగుణంగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు తలపెట్టిన స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ కార్యాలయం మరియు ఆవరణము నందు,డి.ఎం. అండ్ హెచ్.ఓ డాక్టర్ ఈ బి దేవి. మరియు సిబ్బంది ఆవరణ ము నందు ఉన్న పిచ్చి మొక్కలు, చెత్తను తీసివేసి శుభ్రపరచడం జరిగింది. ఈ సందర్భంగా డి యం హెచ్ ఓ మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రత మనందరి బాధ్యతని పరిసరాలు శుభ్రంగా ఉంటేనే ఆరోగ్యవంతమైన జీవితం గడపడానికి అవకాశం ఉంటుందని తెలియపరిచారు పరిసరాలు పరిశుభ్రత వల్ల అంటువ్యాధులతో పాటు అనేక రకాలైన వ్యాధులు నివారించవచ్చని అలాగే దోమల నివారణ సాధ్యపడుతుందని దోమల వల్ల వచ్చే వ్యాధులను కూడా అరికట్టవచ్చని తెలియపరిచారు .స్వచ్ఛమైన నీరు



గాలి, వాతావరణం మానవుని ఆరోగ్యానికి మూలమని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో డా.సుజాత, డా.యుగంధర్ ,డా అనుపమ జేమ్స్, డాక్టర్ నారాయణస్వామి , డాక్టర్ రవి శంకర్, డాక్టర్ గంగాధర్ రెడ్డి, ఏవో గిరిజ మనోహర్ రావు, ఎస్ఓ మహమ్మద్ రఫీ, డెమో త్యాగరాజు,డిప్యూటీ హెచ్ ఈ ఓ గంగాధర్, విజయ భాస్కర్ రెడ్డి, శ్రీనివాసులు, కిషోర్ ,లక్ష్మన్న, సిబ్బంది పాల్గొన్నారు.

# పింఛన్ల పంపిణీ కార్యక్రమం...

కదిరి, మేజర్ న్యూస్: పట్టణంలోని 29,30వ వార్డులో మంగళవారం ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ఆదేశానుసారం వార్డులోని వికలాంగులకు, వితంతువులకు, వృద్ధులకు ,టిడిపి పట్టణ అధ్యక్షుడు డైమండ్ ఇర్ఫాన్ పెన్షన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. పట్టణ అధ్యక్షుడు మాట్లాడుతూ అక్టోబర్ 1న ఉదయం నుంచి పెన్షన్ పంపిణీ చేసిన నందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి, ఉపముఖ్యమంత్రి పవన్కళ్యాణ్ కి,అలాగే కదిరి నియోజకవర్గ అభివృద్ధి వైపు దుసుకుపోయో విధం గా పథకాలు అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. అలాగే ప్రజా సమస్యలు పరిష్కరించినట్లు పేర్కొన్నారు. కదిరి నియోజకవర్గ ప్రజా సేవకులు స్థానిక శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ పింఛన్లు తరపున ధన్యవాదాలు తెలియ జేస్తున్నామన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు సిరాజ్ నాయుడు, సచివా లయ సెక్రటరీ విజయ్, శైలజ తదితరులు పాల్గొన్నారు.



# కాంస్య పతకం సాధించిన మహిళా కానిస్టేబుల్

## – కానిస్టేబుల్ మంజమ్మను అభినందించిన ఎస్పీ వి.రత్న

**హిందూపురం మేజర్ న్యూస్:** ఆల్ ఇండియా పోలీస్ వెయిట్ లిఫ్టింగ్ క్లస్టర్ విభాగం యోగ మహిళ పోటీల్లో కాంస్య పతకం సాధించిన మహిళా కానిస్టేబుల్ మంజమ్మను జిల్లా ఎస్పీ వి.రత్న అభినందించారు.హిందూపురం గ్రామీణ అప్ గ్రేడ్ పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న మహిళా కానిస్టేబుల్ మంజమ్మ, చండీఘడ్ రాష్ట్రం లోని భిలాయి పట్టణంలో జరిగిన ఆల్ ఇండియా పోలీస్ వెయిట్ లిఫ్టింగ్ క్లస్టర్ యోగ మహిళ పోటీల్లో మంజమ్మ పాల్గొని ప్రతిభ కనబరిచి మూడో స్థానంలో నిలిచారు. ఈ సందర్భంగా మంగళవారం ఎస్పీ చాంబర్లో మంజమ్మ తను సాధించిన పతకంతో వచ్చి జిల్లా ఎస్పీ ని మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు అందుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మంజమ్మ పతకం సాధించి రాష్ట్రస్థాయిలో శ్రీ సత్య సాయి జిల్లా పోలీస్ ప్రతిష్టను పెంచిందని మంజమ్మను ప్రత్యేకంగా అభినందించడంతో పాటు నేషనల్ స్థాయిలో మరిన్ని పతకాలు సాధించాలని, ఆకాంక్షిస్తూ రివార్డుకు ఎంపిక చేస్తున్నట్లు ఎస్పీ తెలిపారు. ఈ



కార్యక్రమంలో, పుట్టపర్తి ఇన్చార్జి డిఎస్పి ఆవుల శ్రీనివాసరావు, ఎస్బి సిఐ,బాలసుబ్రమణ్యం రెడ్డి, ఆర్ ఐ వలి, డిసిఆర్బి సిఐ, శ్రీనివాసులు, ఎస్బి ఎస్ఐ ప్రదీప్ కుమార్,సిబ్బంది ఉన్నారు.

# కనిపించకుండా పోయిన కొడుకు కళ్ళెదుటకు రావడంతో ఓ తల్లి ఆనందం



**ముదిగుబ్బ, మేజర్ న్యూస్:** సుమారు తొమ్మిది నెలల నుండి కనిపిం చకుండా పోయిన చెవిటి మూగ దివ్యాం గుడైన యువకుడు ఆశ్రమ నిర్వాహకులు, పోలీసుల సహకా రంతో ఇంటికి చేరగా ఆ వృద్ధతల్లి ఆనందం వర్ణనాతీతంగా మారింది. గ్రామ స్తులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ముదిగుబ్బ మండలం గుడంపల్లి తండాకు చెందిన తిరుమల భాయి, వ్యవసాయ కూలీగా జీవనం సాగిస్తోంది. ఆమెకు ఇద్దరు కొడుకులు కాగా చిన్న కుమా రుడు శివ శంకర్ నాయక్ పుట్టు మూగ చెవిటి వాడని, ఇత రులపై ఆధారపడి జీవనం సాగించే వాడని తెలిపారు. వృద్ధాప్యం పైబడిన దివ్యాంగుడైన శివ శంకర్ నాయక్ పాలనా పాలన తిరుమల భాయి చూసుకునేది అన్నారు. గత సంవ త్సరం డిసెంబర్ 24 నుండి శివశంకర్ నాయక్ కనిపించ కపోవడంతో అతని ఆచూకీ నిమిత్తం వృద్ధురాలైన తల్లి చుట్టుప్రక్కల దూర ప్రాంతాలలో బంధువులతో కలిసి ఆరా తీసింది అన్నారు. పోస్టర్లు, కరపత్రాలు ముద్రించి ఊరు వాడ, బస్సులకు అతికిం చిందని, అతని ఆచూకీ కోసం శక్తికి మించి ప్రయత్నాలు చేసిందన్నారు. బిడ్డ కోసం ఆ తల్లి ఎదురు చూస్తుండగా చత్తీస్గడ్ రాష్ట్రంలోని రాయ పూర్ జిల్లాలో దీనస్థితిలో శివశంకర్ సంచరిస్తుండగా గమనించిన కొందరు వ్యక్తులు అక్కడి అప్నా ఘర్ ఆశ్రమ నిర్వాహకులైన సునీల్ కరియా, ఏపీ నేపాల్ జి లను సంప్రదించి వారి ఆశ్రమంలో చేర్పించడం జరిగిం దన్నారు. శివ శంకర్ నాయక్ చెవిటి మూగ కావడంతో అతని వివరాలు సేకరించలేక ఆశ్రమ నిర్వాహకులు బయోమెట్రిక్ ద్వారా అతని చిరునామా గుర్తించారని, యువకుని ఆచూకీ కోసం గ్రామస్తులు తల్లి ముద్రించిన కరపత్రా లలో గల ఫోన్ నెంబర్లను సంప్రదించి రూఢీ చేసుకున్న అనంతరం అతని వివరాలు అందించా రని, దానితో గ్రామానికి చెందిన అడ్వకేట్ హనుమంతు నాయక్, రవి నాయక్, శివా నాయక్ రాయపూర్ వెళ్లి శివశంకర్ ని పోలీసుల సాయంతో గ్రామానికి తీసుకొని వచ్చారన్నారు. కనిపించ కుండా పోయిన కుమారుడు చెంతకు చేరడంతో ఆ తల్లి ఆనందం వర్ణనాతీతం కాగా, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు, తప్పిపోయిన కుమా రుని చెంతకు చేర్చిన, ఆశ్రయం కల్పించిన వారికి ఆ తల్లి కృతజ్ఞతలు తెలియజేశారు.

# విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రైవేటీకరణను ఉపసంహరించుకోవాల్సిందే

## – కలెక్టరేట్ కార్యాలయం ఎదుట రిలే నిరసన దీక్షలో విద్యార్థి,యువజన సంఘాల నాయకులు



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్:** విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రైవేటీకరణను ఉపసంహరించుకోవాలని విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా కలెక్టరేట్ కార్యాలయం వద్ద నిరసన దీక్షలు పిలుపులో భాగంగా మంగా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట విద్యార్థి,యువజన సంఘాలు ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ దీక్షలకు విశాఖ ఉక్కు పోరాట సమన్వయ సమితి కన్వీనర్ రాజారెడ్డి ప్రారంభించారు.ముఖ్య అతిథులుగా ఏఐఎస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జాన్సన్ బాబు పాల్గొన్నారు. విద్యార్థి యువజన సంఘాల నాయకులు మాట్లాడుతూ దాదాపు మూడున్నర సంవత్సరం పైబడి కార్మికులు విద్యార్థులు యువజనులు విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ ఆపాలని ఉద్యమం చేపడుతున్న ప్పటికీ కేంద్ర ప్రభుత్వం ఏమాత్రం కూడా స్పందించకపోవడం బాధాకరమన్నారు.. నరేంద్ర మోడీ ప్రభుత్వం ఈ రాష్ట్రంలో ఉన్న కంపెనీలను ఫ్యాక్టరీలను అంబానీ అదాని చేతులకు అప్పజెప్పేందుకు సిద్ధమైందన్నారు. కేంద్ర ప్రభుత్వం విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రైవేటీకరణ చేస్తే కొన్ని వేల మంది కార్మికులు నిరుద్యోగులు ఉద్యోగాలు కోల్పో యి వాళ్ళ కుటుంబాలు రోడ్డున పడాల్సిన పరిస్థితి వస్తుందన్నారు. ఉక్కు పరిశ్రమ ప్రైవేటీకరణ ఆపకపోతే కేంద్ర ప్రభుత్వం పైన విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలకు శ్రీకారం చుడతామని హెచ్చరిం చారు. ఈ నిరసన దీక్షలలో ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి పరమేష్ ,ఎన్ఎస్యుఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నరేష్ ,పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి వీరేంద్ర,ఏఐఎస్ఎ రాష్ట్ర అధ్యక్షులు వేమన, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆనంద్ ,సంతోష్ ,ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు హనుమంతు, కుళ్లాయిస్వామి, యూత్ కాంగ్రెస్ నాయకులు హరిణి ,గిరి, బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శి కేశవ ,విష్ణు ,బీసీ యువజన సంఘం మనోజ్ ,ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు సిద్దు ,ఎన్ఎస్ఐ జిల్లా అధ్యక్షులు ఓబులేష్ ,పి డి ఎస్ యు నాయకులు శంకర ,ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు వెంకట్ నాయక్, ఆంజనే యులు ,వంశీ చందు మంజు ఉమామహేష్ వినోద్ తదితరులు పాల్గొన్నారు. దీక్షలకు పలు సంఘాల నాయకులు సంఘీభావం తెలిపారు.

# మృతురాలి కుటుంబానికి ఎమ్మెల్యే ఆర్థిక సాయం

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :పుట్టపర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రివర్యులు పల్లె రఘునాథ్ రెడ్డి కొండకమర్ల లో పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం దిగువ కాలనీకి చెందిన తెలుగుదేశం కార్యకర్త పి. రవీంద్ర తల్లి నరసమ్మ మరణించిన విషయాన్ని తెలుసు కొని ఓదార్చి 5000 రూపాయలు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి , మాజీ మంత్రివర్యులు పల్లె రఘునాథ్ రెడ్డి ఆర్థిక సాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం నాయకులు రాజారెడ్డి, బడిసం రామాంజనే యులు, జాకీర్ అహ్మద్,గంగాద్రి, కొండే ఈశ్వరయ్య,సి సురేష్ , బి. నరసిం హులు,బడిశం సురేష్, చిన్న రాయుడు, కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

# ఆసుపత్రికి వెళ్లి పెన్షన్ పంపిణీ



నల్లమాడ, మేజర్ న్యూస్ : ప్రభుత్వం వృద్ధులకు, వికలాం గులకు, వితంతులకు పంపిణీ చేస్తున్న పింఛన్లు ఏ గ్రామానికి ఆ గ్రామంలో సచివాల య సిబ్బంది పెన్షన్లు పంపిణీ చేయడం జరు గుతుంది. అయితే అనారోగ్య కారణంగా కదిరి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విష యాన్ని స్థానిక శాసన సభ్యురాలు పల్లెసిం ధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి తెలియజే యడంతో స్పందించి పింఛన్ ను కదిరికి వెళ్లి పంపిణీ చేయాలని సర్పంచుకు తెలియజే యడంతో వారి ఆదే శాల మేరకు పులగం పల్లి ఎస్సీ కాలనీకి చెందిన బక్కవాండ్ల గంగప్పకు సచివాల సిబ్బందితో కలిసి కదిరి ప్రభుత్వ ఆసుప త్రికి వెళ్లి పంపిణీ చేశారు. ఈ కార్య క్రమంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్ నాన్సీ ఏంజెల్, మైనార్టీ నాయకులు అశ్వక్ ఖాన్ ఉన్నారు.




# వృద్ధాశ్రమంలో వైద్య పరీక్షలు

పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : అక్టోబర్ ఒకటో తారీఖున ప్రపంచ వృద్ధుల దినోత్సవం సందర్భంగా, పుట్టపర్తి లోని సత్యసాయి వృద్ధాశ్రమం లో మంగళవారం వృద్ధులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. పుట్టపర్తి ప్రాథమిక ఆరోగ్య వైద్య సిబ్బంది పుట్టపర్తి లోని వృద్ధాశ్రమంలో వృద్ధులు బిపి ,షుగర్ , మెంటల్ హెల్త్, పక్షపాతం స్క్రీనింగ్ టెస్టులు నిర్వహించారు. జిల్లా ఎన్ సి డి ప్రోగ్రాం అధికారి డాక్టర్ నివేదితా మాట్లాడుతూ వృద్ధులు వారి మానసిక వత్తిడి నుండి ఎలా బయటపడాలి , జీవన విధానాలు పైనా ఆరోగ్య నియమాలను తెలియజేశారు. జిల్లా వైద్యులు బాలాజీ నాయక్ మాట్లాడుతు వృద్ధులకి కంటిచూపు మందగించడం,ఆహార నియమాలు , వ్యక్తిగత శుభ్రత గురించి వివరించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ జ్యోత్స్న మాట్లాడుతూ వృద్ధులకు ఎటువంటి అనారోగ్యం కారణంగా బాధపడిన తమకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమం లో సామాజిక ఆరోగ్య అధికారి నగేష్ పీహెచ్ఎన్ లలిత కుమారి, ఎంఎల్ హెచ్పి విజయభాస్కర్,రాధ, అపర్ణ, సుస్మిత, సత్యమ్మ ,లక్ష్మి నారాయణమ్మ,ఆరోగ్య కార్యకర్త సుహాసిని,ఆశా కార్యకర్తలు అమృత, ముత్యాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# జనసేన ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఓం నమో నారాయణాయ మంత్ర పఠనం



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** జనసేన అధ్యక్షులు, ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ తలపెట్టి న ప్రాయశ్చిత్త దీక్షకు సంఘీభావంగా పార్టీ అధిష్టానం పిలుపు మేరకు జనసే న జిల్లా అధ్యక్షులు, అర్బన్ నియోజక వర్గం ఇన్చార్జి టిసి వరుణ్ ఆదేశాల మేరకు పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్న విషయం విధితమే. అందులో భాగంగా మంగళ వారం శ్రీనివాస్ నగర్ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఓం నమో నారాయణాయ మంత్ర పట్టణం గావించారు. అనంతరం నగర అధ్యక్షులు పొదిలి బాబు రావు నాయకులు జనసైనికులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సిద్ధా, జిల్లా సహాయ కార్యదర్శి ముప్పూరి కృష్ణ, నగర ప్రధాన కార్యదర్శి హుస్సేన్, నగర కార్యదర్శిలు లాల్ స్వామి, విశ్వనాథ్, నగర సహాయ కార్యదర్శులు వల్లంశెట్టి వెంకటరమణ, ఆకుల అశోక్, మంగళ కృష్ణ, నాయకులు మధుసూదన్, హిద్దూ, ప్రసాద్, గోవర్ధన్, నజీమ్, లక్ష్మణ్, రామంజి తదితరులు పాల్గొన్నారు.

# హామీలను నెరవేర్చడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

## – ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్: ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చ డమే కూటమి ప్రభు త్వ లక్ష్యమని, ఎమ్మె ల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డిలో అన్నారు. పింఛన్లు పంపిణీలో భాగంగా మంగళవారం మండలంలోని ఎస్ కొత్తపల్లి, ఒడిసి, ఎంబి క్రాసులలో వారు లబ్ధి దారులకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంక్షేమము, అభివృద్ధి ఈ ప్రభుత్వానికి రెండు కళ్ళని, చంద్ర బాబు నాయుడు మరో 10 ఏళ్లు ముఖ్య మంత్రిగా, అలాగే ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సంయుక్తంగా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తారని తెలిపారు. అలాగే ఈ ప్రాంతంలో 195 చెరు వులకు నీరు నింపడ మే తన ధ్యేయమని ఎమ్మెల్యే అన్నారు. వీటితోపాటు ఈ ప్రాంతంలో నిరుద్యోగు లకు ప్రత్యేక పరిశ్రమ ఏర్పాటు చేసి వారికి తోడుగా ఉంటామ న్నారు. ఈ కార్యక్ర మంలో కన్వీనర్, జయచంద్ర, మాజీ జెడ్పిటిసి పిట్టా ఓబుల్ రెడ్డి, ఆర్.ఎం.పి జాకీర్, మాజీ ఎంపీ టీసీ రాజారెడ్డి, అబ్బులు, శంకర, మస్తానమ్మ, నిజాం, దిగుపల్లి అంజనప్ప, చాంద్ బాషా, స్కూల్ కమిటీ చైర్మన్ శ్రీనివాసులు, సుధా కర, తో పాటు పలు వురు నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



## వృద్ధుల సంరక్షణ అందరి బాధ్యత

# వృద్ధాశ్రమాలు లేని సమాజం రావాలి

**- అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబిక లక్ష్మి నారాయణ**

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** వృద్దాప్యం లో తల్లిదండ్రులను సంరక్షించాల్సిన భాద్యత వారి పిల్లల మీద ఉందని అదే విధంగా సమాజం కూడా వారి సంరక్షణ కొరకు కొంత భాద్యత వహించాల్సిన అవసరం ఉందని అనంతపురం ఎం.పి అంబిక లక్ష్మి నారాయణ అన్నారు.

ప్రపంచ వృద్దుల దినోత్సవాన్ని పురస్కరించుకుని వివిధ వృద్ధాశ్రమాల వృద్దులకు అపద్భంవుల సహాయ సేవ సంఘం, సాయి ట్రస్ట్ మరియు రైతు సంఘం కసి రెడ్డి శ్రీనివాస రెడ్డి వారు ఏర్పాటు చేసిన చీరలు, నిత్యావసర వస్తువులు,ఆశ్రమాలకు కావలసిన వస్తువుల పంపిణి కార్యక్రమం మరియు వృద్దుల సమస్యల పై చర్చ కార్యక్రమం లో ఆయన ముఖ్య అతిదిగా పాల్గొన్నారు.

ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ అవసానదశలో ఉన్న వృద్దులకు చేయుట నివ్వాలని వారి పై ప్రతి ఒక్కరు ప్రేమ, సానుభూతి, మానవతా దృక్పథంతో ఉండాలన్నారు. కాని ప్రస్తుత పరిస్థితులలో సొంత బిడ్డలు ఉన్న ఏంతో మంది నిరాదరణకు గురి అవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వృద్దుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు 60 సం.లు పై పడిన వృద్దులకు వృద్దప్య ఫించన్ ను 4000 రూపాయలు చేసారని ఆయన తెలిపారు.

అంతే కాకుండా వృద్దుల సంక్షేమం కొరకు అనేక కార్యక్రమాలను %చీణూా% ప్రభుత్వం నిర్వహిస్తుందని ఆయన తెలిపారు. వృద్దుల కొరకు ఏర్పాటు



చేసినటువంటి ప్రత్యేక చట్టం 2007 ను పకట్బందిగా అమలయ్యే విధంగా పార్లమెంట్ లో చర్చిస్తామని ఆయన తెలిపారు. అపద్భందు సహాయ సేవ సంఘం కార్యదర్శి ఎన్. నాగభూషణం మాట్లాడుతూ వృద్ధాశ్రమలన్నిటికీ కావాల్సిన వైద్య, మందులు, నిత్యావసర వస్తువులను అపద్భంవుల సహాయ సేవ సంఘం ద్వార అందిస్తున్నామని ఎవరికైనా ఏదైనా సహాయం కావాలంటే తమను సంప్రదించాలని ఆయన కోరారు. సాయి ట్రస్ట్ అధ్యక్షుడు విజయసాయి కుమార్ మాట్లాడుతూ భారత ప్రభుత్వం వృద్దుల సంరక్షణ కొరకు ప్రత్యేక ప్రణాలికలను ఏర్పాటు చేయడమే కాకుండా వారి కోసం చట్టాలను చేసిందని కాని వాటిపై సరియైన అవగాహన లేకపోవడంతో వాటిని సరిగా వినియోగించుకోలేక పోతున్నారని అంతేకాకుండా వృద్దుల కొరకు ప్రతి సంవత్సరం సాయి ట్రస్ట్ ఆద్వర్యం లో షష్టి పూర్తి, భిమరత శాంతి, సహస్ర్త చంద్ర దర్శనం మొదలగు కార్యక్రమాలు ఏర్పాటుతో పాటు అవసాన దశలో వున్నా వృద్దులకు అన్ని సహాయ సహకారాలు అందిస్తున్నామని ఇప్పటి వారికు 1628 మంది ఆత్మ బందువులకు గౌరవ ప్రదంగా అంతిమ సంస్కారాలు నిర్వహించడం తో పాటు మహాలయ పక్షాలు సందర్భంగా నిన్న పింద ప్రధాన కార్యక్రమం నిర్వహించమని మహాలయ అమావాస్య రోజు గోదానం, వస్త్రదానం, అన్నదాన కార్యక్రమాన్ని అరుణాచలంలో నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు.

వృద్దులకు ఎంతగానో నిరంతరం సేవలందిస్తున్నసాయి ట్రస్ట్ అద్యక్షుడు విజయసాయి కుమార్ కు, వివిధ వృద్ధాశ్రమాల నిర్వాహకులను ఎం.పి సత్కరించారు.

అనంతరం వృద్ధాశ్రమ వృద్దులకు చీరలు, దుప్పట్లను, నిత్యావసర వస్తువులను ఎం.పి చేస్తుల మీద అందచేసారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న వారికి సాయి ట్రస్ట్ తరుపున నారాయణసేవ (అన్నదానం) ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం అద్యక్షులు కె. శ్రీనివాస రెడ్డి వారి తల్లి తండ్రుల పేరున వృద్ధాశ్రమం లోని మహిళలకు చీరలు అందించారు.

ఈ కార్యక్రమంలో ఆర్య వైశ్య సంఘం అద్యక్షులు కొత్తూరు మచ్చ నరసింహులు, అపద్భంవుల సహాయ సేవ సంఘం ఉపాధ్యక్షులు పెనుజురు శంకరప్ప, ఆర్.రామ్ కుమార్,నాగ భుషణం, వేణు గోపాల్, వంకదరు కృష్ణ మూర్తి, సాయి ట్రస్ట్ సిబ్బంది నారాయణ నాయక్, రాఘవ, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి బ్యాట్మింటన్ పోటీలకు ఎంపికైన కృష్ణవేణికి అభినందనలు

**- గౌడనహళ్ళి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నరేంద్ర..**



మడకశిర,మేజర్ న్యూస్ :రాష్ట్ర స్థాయి బ్యాట్ మిటన్ పోటీలకు ఎంపికైన కృష్ణవేణి , పీడి అరుణను ప్రధానోపాధ్యాయుడు నరేంద్ర, పాఠశాల సిబ్బంది వారిని అభినం దించారు. మంగళవారం అనంతపురంలో జరిగిన జిల్లా స్థాయి బ్యాడ్మింటన్ పోటీలలో గెలిచి రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం చాలా గర్వించదగ్గ విషయం అని నరేంద్ర తెలిపారు. గౌడనహళ్లి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్న పేదింటి గ్రామీణ విద్యార్థిని కృష్ణవేణి రాష్ట్ర స్థాయి పోటీలకు సెలెక్ట్ అయినందుకు పీడీ అరుణ కు వారు శుభాకాంక్షలు తెలిపారు,రాష్ట్ర స్థాయి బ్యాడ్మింటన్ లో గెలిచి తల్లితండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తేవాలని ప్రధానోపాధ్యాయుడు నరేంద్ర ఆకాంక్షించారు.

## ఉరేసుకుని వివాహిత మృతి



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగర శివారులోని ఎస్కే యూనివర్సిటీలో జయలక్ష్మి (29) అనే వివాహిత ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మంగళ వారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. గమనించిన కుటుంబ సభ్యుల హుటాహుటిన అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆస్పత్రికి తరలించగా, పరీక్షించిన వైద్యుల మృతి చెందినట్లు నిర్ధారించారు. ఏం తమ్ముడుతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని మార్చురీకి తరలించారు. సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## 24 వ వార్డులో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ



కదిరి టౌన్ ,మేజర్ న్యూస్ : పట్టణంలోని 24 వ వార్డులో వార్డు కౌన్సిలర్ ఆల్ఫా ముస్తఫా ఆధ్వర్యంలో మంగళవారం ఎన్టీఆర్ భరోసా పింఛన్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. సందర్భంగా కౌన్సిలర్ ఆల్ఫా ముస్తఫా మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ మేరకు పింఛన్ల పెంపుతో పాటు ఒకటవ తేదీని ఉదయం 6 గంటలకు పింఛన్ల పంపిణీ కార్యక్రమం చేపట్టిన ఘనత మా ప్రభుత్వానికి దక్కిందని కొనియాడారు. ఇందులో భాగంగానే వార్డు పరిధిలో డయాలసిస్తో బాధపడుతున్న ఇద్దరి పదివేలు చొప్పున వారి ఇళ్ల వద్దకు వెళ్లి పింఛన్లు పంపిణీ చేయడం జరిగిందని వివరించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు రద్దం బషీర్ భాస్కర,27వ వార్డు ఇంచార్జ్ అతహార్, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.